సమాలోచన / గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318 పేజీలు : 8+16 వెల : 6.50



సిఎం ఇస్తానంటే ఉద్యోగం వద్దన్న మాజీ డిఎస్పీ నళిని 3లో

తమిళనాడు ప్రమాదంలో ముగ్గురు మంగపేట వాసుల మృతి 7లో




ఆదివారం హైదరాబాద్‌లో ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రాఘురాంరాజన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు

# కొత్త ఆర్థిక వ్యూహం!

## ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాంరాజన్‌తో సిఎం రేవంత్ రెడ్డి భేటీ.. రాష్ట్ర తాజా పరిస్థితిపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్17:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రాష్ట్ర అభివృద్ధిపై కసరత్తు చేస్తున్నారు. అదే విధంగా ఇందుకు అవసరమైన నిధుల సమీకరణపై ఫోకస్ పెట్టారు. ఈనేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఇరువురు సమావేశమై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితులు ≫2

# మేడిగడ్డ వివరాలివ్వండి

## యాసంగి పంటకు నీళ్లిచ్చే చర్యలు చేపట్టండి

## నీటిపారుదల శాఖ అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్17:** కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం తన నివాసంలో నీటిపారుదల శాఖ అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నీటిపారుదల రంగం పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల ఖర్చులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలన్నారు. ఇతర రాష్ట్రాలతో జల వివాదాలకు సంబంధించి కృష్ణా ట్రిబ్యునల్ వద్ద వినిపించాల్సిన వాదనలు,ముందు ≫2

# అప్పుల కుప్పలా రాష్ట్రం

## రూ. 5 లక్షల కోట్లు దాటినట్లు అంచనా

## యేటా 2 వేల కోట్ల అదనపు వ్యయం

## కెసిఆర్ హయాంలో చేసిన అప్పులు, వాటి వినియోగంపై లెక్కలు తీస్తున్న ప్రభుత్వం

## నిండుకున్న ఖజానాపై అధికారుల కసరత్తు

## ఈ అసెంబ్లీలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు రేవంతరెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. రాష్ట్రం ఏర్పడిన 2014 నుండి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం వరకూ ఆ సమయంలో ప్రధానంగా తెచ్చిన అప్పులు, వాటి వినియోగం అయిన తీరు తెన్నులు, రాష్ట్ర ఆదాయం, వ్యయానికి సంబంధించి లెక్కలపైనే దృష్టిసారించింది. ఈ నెల 20 నుండి తిరిగి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కసరత్తు చేస్తున్నారు. ఆర్థిక శాఖ అధికారవర్గా సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అప్పు ప్రస్తుతం రూ.5 లక్షల కోట్ల మార్క్ దాటింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ.75,577 కోట్లగా ఉంది. 2022 మార్చి నాటికి రాష్ట్ర రుణ భారం రూ.4.56 లక్షల కోట్లుకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నాటికి అది రూ.5 లక్షల కోట్ల మార్కును దాటింది. గత ఏడాది మార్చి నాటికి ప్రభుత్వం తీసుకున్న బడ్జెట్ అప్పులు 3,21,611 కోట్ల వరకూ ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ఇచ్చిన గ్యారంటీల అప్పు మరో రూ.1,35,283 కోట్లు. వెరసి రూ.4,56,894 కోట్లకు పెరిగింది. ఇక 2022-23 ఆర్థిక సంవ్సరంలో ప్రభుత్వం మరో రూ.32,119 కోట్ల అప్పు తెచ్చింది. ఆ ఏడాది కార్పొరేషన్ల కోసం ఎటువంటి గ్యారంటీలూ ఇవ్వ లేదు. కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల నేపథ్యంలో రాష్ట్ర సర్కార్ బడ్జెట్ అప్పులకే పరిమితం అయింది. దీంతో ఈ ఏడాది మార్చి నాటికి అప్పు రూ.4,79,013 కోట్లకు ≫2

# రాష్ట్రపతి ముర్ము నేడు హైదరాబాద్ రాక

## ఐదు రోజుల శీతాకాల విడిది పర్యటన



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్17:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో 5 రోజులపాటు పర్యటించనున్నారు. శీతాకాల విడిది కోసం(సోమవారం సాయంత్రం) హైదరాబాద్‌కు రానున్నారు. ఒక బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. అనంతరం తిరిగి 23న ఢిల్లీకి వెళ్లనున్నారు. డిసెంబర్ 18న సికింద్రాబాద్‌లోని ≫2

# మరో 11 మంది ఐఎఎస్‌ల బదిలీ



అర్వింద్‌కుమార్



బుర్రా వెంకటేశం



రంగనాథ్



చందనా దీప్తి

## 9 మంది ఐపిఎస్‌లకూ స్థానచలనం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఐఎఎస్‌ల బదిలీలు కొనసాగుతున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి దఫదఫాలుగా బదిలీలు చేస్తోంది. చాలా రోజుల నుండి ఒకే చోట పనిచేస్తున్న సీనియర్ ఐఎఎస్‌లను సైతం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తోంది. తాజాగ మరో 11 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో కొంద మందికి అదనపు బాధ్యతలు అప్పగించింది. బదిలీ చేసిన ఐఎఎస్‌ల్లో వాణిజ్యపన్నులు, అటవీ, విద్య, మున్సిపల్, పట్టణాభివృద్ధి, రోడ్లు, రహదార్లు, వైద్య, ఆరోగ్యం తదితర శాఖలకు చెందిన అధికార్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అర్వింద్‌కుమార్‌ను విపత్తు నిర్వహణ శాఖకు బదిలీ చేశారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిగా బి దానకిషోర్ నియమితులయ్యారు. హైదరాబాద్ అర్బన్ దవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ), సిడీఎంఏ కమిషనర్‌గా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేశంను నియమించారు. ఆయనకు అదనంగా కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ అదనపు బాధ్యతలు కట్టబెట్టారు. అలాగే అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్‌ను బదిలీ చేయగా, ఈపీటీఆర్ఐ డైకర్టర్ జనరల్‌గా కూడా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా రోడ్లు, భవనాల ≫2






హైదరాబాద్‌లో ఆదివారం జనసేన అధినేత పవన్‌తో భేటీ అయిన టిడిపి అధినేత చంద్రబాబు

# చంద్రబాబు, పవన్ భేటీ

## సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్17:** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివారం రాత్రి మాదాపూర్‌లోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నివాసానకి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు,మేనిఫెస్టో రూపకల్పన తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించిన్నట్లు సమాచారం. తాజా రాజకీయ పరిస్థితులు,వైకాపా విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా చర్చలు జరిగిందని జనసేన పార్టీ ట్విట్టర్(ఎక్స్)లో తెలిపింది. ఏపీలో టిడిపి,జనసేన వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. 2014 ఎన్నికలకు ముందు పవన్ ఇంటికి చంద్రబాబు వెళ్లారు. దాదాపు పదేళ్ల తర్వాత మరోసారి ఆయన నివాసానికి వెళ్లి భేటీ అయ్యారు. టిడిపి మహానాడులో సూపర్‌సిక్స్ పేరుతో ప్రకటించిన మినీ మేనిఫెస్టోకి జనసేన పార్టీ మరి కొన్ని అంశాలు జోడించాలని ఇప్పటికే సూచించింది. మొత్తం 10 అంశాలతో రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లనున్నాయి. యువత,మహిళలు,రైతులు,ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన అంశాల్ని జనసేన సూచించినట్లు సమాచారం. రెండు పార్టీల పొత్తు నేపథ్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో ఇప్పటికే టిడిపి చేపట్టిన కార్యక్రమం పేరులోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం. టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ల ఫోటోలు ముద్రించిన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో సీట్ల సర్దుబాటుపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇదిలా ఉండగా వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలిసి వెళ్లాలా? వద్దా? అనే అంశంపై ప్రత్యేకంగా చర్చించినట్లు సమాచారం. టిడిపితో బిజెపి కలిసి వచ్చేందుకు సిద్దమేనా? బిజెపి పెద్దలు ఏం యోచిస్తున్నారనే అంశంపై పవన్ కళ్యాణ్ వద్ద చంద్రబాబు ఆరా తీసినట్లు సమాచారం.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో అయ్యప్ప స్వాముల అగచాట్లు

### భక్తుల సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చిన బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్17:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అయ్యప్పస్వాములు ఆదివారం అగచాట్లు పడ్డారు. మధ్యాహ్నం 2.45 గంటలకు ఎక్కాల్సిన హైదరాబాద్ నుంచి బెంగుళూరు మీదుగా కొచ్చిన్ విమానం సాంకేతిక కారణాల పేరుతో నిలిపివేశారు. 7 గంటలుగా ఎయిర్‌పోర్టులో 63 మంది అయ్యప్ప స్వాములు పడిగాపులు పడ్డారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం శబరిమల దర్శనం చేసుకోవాల్సి ఉంది. ఢిల్లీ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన బండి సంజయ్‌ను కలిసి స్వాములు గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు బండి సంజయ్ ఫోన్ చేశారు. స్వాముల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి వెంటినే ఎయిర్ ఇండియా అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయించారు.

# మేడిగడ్డ వివరాలివ్వండి

≫ ముందు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. యాసంగి పంటలకు నీళ్లిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నీటి లభ్యత,ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు. అంతరాష్ట్ర జల వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా పూర్తి వివరాలను అందించాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఈఎన్సీ మురళీధర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

శాసనసభ సమావేశాలు ముగిసాక ఎమ్మెల్యేలందరిని మేడిగడ్డకు తీసుకెళ్లేందుకు రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోంది.ఇదిలా ఉండగా, మేడిగడ్డ బ్యారేజిలో కుంగిన ప్రాంతాన్ని దెబ్బతిన్న పియర్స్‌ను పునరుద్ధరించే పని తమది కాదని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్ టి తాజాగా స్పష్టం చేసింది. దానికి అయ్యే ఖర్చు మొత్తాని చెల్లించాల్సి వుంటుందని, అందుకోసం అనుబంధ ఒప్పందం చేసుకొంటేనే తాము ముందుకు వెళ్లగలమని పేర్కొంది. కాగా, బ్యారేజి కుంగినప్పుడు నిర్వహణ గడువు ఇంకా ఉందని పునరుద్ధరణకు అయ్యే ఖర్చులు మొత్తం నిర్మాణ సంస్థే భరిస్తుందని ప్రాజెక్టు ఇంజనీర్లు అధికారికంగా ప్రకటించారు. నిర్మాణ సంస్థ కూడా గతంలో అదే ప్రకటన చేసింది. తాజాగా ఎల్ అండ్ టీ భిన్నంగా నీటిపారుదల శాఖ ఈఎన్‌సికి లేఖ రాసింది. బ్యారేజి కుంగిన చోట పియర్స్ పునాదికి ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఆ ప్రాంతానికి నీరు రాకుండా కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టాల్సి వుంది. దీని కోసం 55.75కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని ఎల్ అండ్ టీ అంచనా వేసింది. దీనిపై కొత్తగా ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంటోంది. దెబ్బతిన్న బ్లాక్ పియర్స్ పూర్తిగా పునరుద్ధరణకు సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 500 కోట్లు ఖర్చు కావచ్చని నీటి పారుదల శాఖ అంచనా వేసింది. మేడిగడ్డ బ్యారేజి పనులు మేము చేయబోమని ఎల్ అండ్ టి తప్పుకోవడం బాధ్యతా రాహిత్యమని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. మేడిగడ్డ కూలిన తర్వాత మొదట్లో నిర్మాణ సంస్థ కూలిన పిల్లర్లను తిరిగి నిర్మిస్తాం అన్నారు. ఇప్పుడు మేం ఆపనులు చేయలేమని చెప్పడమేంటి రేవంత్ సర్కార్ సీరియస్‌గా ఉంది.

# మరో 11 మంది ఐఎఎస్‌ల బదలీ

≫ శాఖ ముఖ్య కార్యదర్శిగా కెఎస్ శ్రీనివాసరాజును నియమించారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శిగా రాహుల్ బొజ్జాను నియమించారు. ఆయనకు అదనంగా సాంఘిక సంక్షే శాఖ కార్యదర్శిగా కూడా అప్పగించారు. జల మండలి మేనేజింగ్ డైరక్టరుగా సుదర్శన్‌రెడ్డి నియమించారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా టికె శ్రీదేవిని నియమించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ నియమితులయ్యారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ బదిలీ అయ్యారు. ఆయనను వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరక్టర్‌గా నియమించారు.

**తొమ్మిది మంది ఐపిఎస్ అధికారుల బదిలీ**

రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదివారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. నగర స్పెషల్ బ్రాంచి అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న విశ్వప్రసాద్‌ను ట్రాఫిక్ విభాగం చీఫ్‌గా నియమించగా వెయిటింగ్‌లో వున్న ఎ.వి రంగనాథ్‌ను సిసిఎస్ జాయింట్ పోలీసు క మిషనర్‌గా బదిలీ చేయగా అక్కడ వున్న గజారావు భూపాల్‌ను డిజిపి కార్యాలయంలో బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్‌లో వున్న విజయ్‌కుమార్‌ను పశ్చిమ మండల డిసిపి గా నియమించగా అక్కడ వున్న జోయల్ డేవిస్‌ను స్పెషల్ బ్రాంచి డిసిపిగా నియమించారు. మెదక్ ఎస్‌పిగా వున్న రోహిణి ప్రియదర్శినిని ఉత్తర మండల డిసిపిగా ని యమించగా అక్కడ వున్న చందనా దీప్తిని డిజిపి కార్యాలయంలో బదిలీ చేశారు. సిద్ధిపేట్ సిపిగా వున్న శ్వేతను సిసిఎస్ డిసిపిగా నియమించగా అక్కడ వున్న శిల్పవల్లి ని బదిలీ చేశారు. వెయిటింగ్‌లో వున్న సుబ్బరాయుడును సిటీ ట్రాఫిక్‌లో నియమించారు. సిటీ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా ఇటీవల నియమితులైన నికితా పంత్‌ను డిజిపి కా ర్యాలయానికి బదిలీ చేయగా ఆమె స్థానంలో బాలదేవిని నియమించారు.

# అప్పుల కుప్పలా రాష్ట్రం

≫ చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.38,234 కోట్ల అప్పు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో రూ.2,000 కోట్లు, మేలో రూ.4,000 కోట్లు, జూన్‌లో రూ.6,000 కోట్లు, జూలైలో రూ.5.000 కోట్లు, అగస్టులో రూ.5,000 కోట్లు, సెప్టెంబరు మొదటి వారంలో రూ.2,500 కోట్లు కలిపి అప్పటి వరకూ రూ.24,500 కోట్లు అప్పు తెచ్చింది. దీంతో 2014 నుండి గత ప్రభుత్వం చేసిన అప్పు రూ.5,03,513 కోట్లుకు భారీగా పెరిగింది. ఈ అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు చెల్లిస్తోంది. ప్రతీ నెలా ఈ లెక్కన అసలు కింద సుమారు 213 కోట్ల రూపాయలు, వడ్డీ కింద దాదాపు 1,750 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. కాగా రాష్ట్ర ఆదాయం బాగానే ఉన్నప్పటికీ ఇందులో ఎక్కువ మొత్తం అప్పులు, కిస్తీలు, వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, రెగ్యులర్‌గా ప్రతీ నెలా ఇవ్వాల్సిన ఆసరా పెన్షన్‌లకే సరిపోతోంది. రాష్టానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. ఇక అప్పులు కూడా ఇప్పటి వరకూ గత ప్రభుత్వం సగటున రూ.3 వేల కోట్ల నుండి రూ.4 వేల కోట్ల తీసుకొచ్చింది. మొత్తంగా నెల ఆదాయం దాదాపు రూ.15 వేల కోట్లు అయితే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు, అప్పుల కిస్తీలకు రూ.4 వేల కోట్లు, వాటి వడ్డీలకు రూ.1,800 కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో ఆదాయ, వ్యయాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఏర్పడుతోంది. ఒక్క అక్టోబరు నెల ఆదాయ, వ్యయాలను పరిశీలిస్తే మద్యం అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు, జీఎస్టీ, వాహనాలు తదితర రాష్ట్ర స్వంత పన్నుల ద్వారా రూ.10,691.20 కోట్లతో పాటు, గ్రాంట్లు, రుణాల రికవరీ, భూముల అమ్మకం ద్వారా వచ్చిన పన్నేతర ఆదాయం కలిపితే నెలకు రూ.12,570.71 కోట్లు వచ్చాయి. ఇదే సమయంలో వ్యయాన్ని పరిగణలోకి తీసుకుంటే దాదాపు రూ.14,613.29 కోట్లగా ఉంది. ఈ లెక్కన నెలకు సుమారు రూ.2 వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. నెలలో 15 రోజుల పాటు వస్తున్న రెవెన్యూను వేతనాలకు సర్దుబాటు చేస్తున్నారు. తెచ్చిన అప్పుల చెల్లింపు కోసం ప్రతీ నెల 2 వేల కోట్ల రూపాయలకు తగ్గకుండా తిరిగి కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఖజానా లోటులోకి వచ్చినట్లు ఆర్థిక శాఖ అధికారులు లెక్కలు కడుతున్నారు.



వారణాసిలో ఆదివారం భారత్ సంకల్ప్ యాత్ర ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి స్టాళ్లను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# మంత్రివర్గంలోకి షబ్బీర్ అలీ?


## ఫిరోజ్ ఖాన్‌కు కీలక బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబర్ 17 , ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రివర్గంలోని సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌ను తీసుకునేందుకు రంగం సిద్ధమైంది. వీలైనంత త్వరగా ఆయనను మంత్రిగా బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ముందుగా మంత్రిగా బాధ్యతలు అప్పగించి ఆ తర్వాత ఎమ్మెల్సీగా పంపనున్నారు. ఇటివల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నుంచి ఆయన ఓడిపోయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కావడంతో పాటు ముస్లిం మైనారిటి వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఆయనకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత అయన మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన షబ్బీర్ అలీ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం పని చేశారన్న గుర్తింపు ఉంది. అంతేగాక అధిష్టానానికి నమ్మిన బంటు. సిఎం ఎ రేవంత్ రెడ్డికి గట్టి మద్దతుదారుగా ఉన్నారు. రేవంత్ రెడ్డి పార్టీలో చేరిన తర్వాత సీనియర్ నేతల నుంచి నిరసనలు ఎదురయ్యాయి. బహాటంగానే ఆయన చేరికతో పాటు టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా కూడా వ్యతిరేకత ఎదురైంది. అలాంటి పరిస్థితుల్లో పార్టీ నిర్ణయానికి అనుగుణంగా రేవంత్‌కు అండగా నిలబడ్డారన్న పేరుంది. ముఖ్యంగా ముస్లిం సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న పార్టీ అధిష్టానం నిర్ణయంలో భాగంగా కూడా ఆయన అన్ని విధాలా అర్హుడని రేవంత్ రెడ్డి భావించారు. అన్ని అంశాలను బేరీజు వేసిన తర్వాత షబ్బీర్ అలీని మంత్రివర్గంలోని తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. షబ్బీర్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటా హైదరాబాద్ పార్టీ నేత మహ్మద్ ఫిరోజ్ ఖాన్‌కు పార్టీ లేదా ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారని సమాచారం.

# అంబులెన్స్‌కు దారిచ్చిన మోడీ కాన్వాయ్

## మరోసారి గొప్పమనసు చాటుకున్న ప్రధాని

**వారణాసి, డిసెంబరు 17:** ప్రధానిమోడీ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. తన కాన్వాయ్‌ను రోడ్డుపక్కకి మళ్లించి అంబులెన్స్‌కు దారి ఇచ్చారు. దీనిపై సోషల్‌మీడాఇయాలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. తన సొంత నియోజకవర్గం వారణాసిలో రెండురోజులపర్యటనకువెళ్లిన ప్రధాని ఆదివారం అక్కడ ఏర్పాటుచేసిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఓవైపు రోడ్‌షో కొనసాగుతుండగా అటువైపుగా అంబులెన్స్ రావడం గుర్తించిన మోడీ భద్రతా అధికారులకు కాన్వాయ్‌ను రోడ్డపక్కకి మళ్లించాలని సూచించారు. అప్రమత్తం అయిన సిబ్బంది అంబులెన్స్‌కు మార్గం ఇచ్చారు. ప్రధానిమోడీ అంబులెన్స్‌కు దారివ్వడం ఇదేమీ తొలిసారి కాదు. గత ఏడాది అహ్మదాబాద్, హిమాచల్‌ప్రదేశ్‌పర్యటనలో కూడా మోడీ తన కాన్వాయ్‌ని ఆపి మరీ అంబులెన్స్‌కు దారి ఇచ్చారు. 2019లో ఓ బహిరంగసభలోప్రధాని మాట్లాడుతుండగా కవరేజికి వచ్చిన ఓ ఫోటోగ్రాఫర్ కుప్పకూలిపోవడంతో తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి అంబులెన్స్ ఏర్పాటుచేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. వారణాసి పరనయటనలో ఉన్న మోడీ దాదాపు రూ.19వేల కోట్ల విలువైన 37 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఆదివారంఉదయం ఏర్పాటుచేసిన ప్రత్యేకకార్యనరకమంలో వారణాసిలో ఆదివారంనుంచి 30వ తేదీవరకూ నిర్వహించే కాశీతమిళ్ సంగమం-2 కార్యక్రమాన్ని కన్యాకుమారినుంచి వారణాసివరకూ ఏర్పాటుచేసిన ప్రత్యేకరైలును ప్రధానిమోడీప్రారంభించారు.



ఆదివారం వారణాసిలో అంబులెన్స్‌కు దారి ఇచ్చిన ప్రధాని కాన్వాయ్

## వారం - వర్జ్యం

తేది : 18-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.3.14, ధనిష్ఠ ఉ.7.43,
శతభిష ఉ.5.57, వ.ఉ.9.38-11.08,
దు.మ.12.26-1.10, 2) మ.2.39-3.23
శుభసమయం ఉ.6.00-6.30,మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బాధ్యతలకు ప్రాధాన్యతనిచ్చి కుటుంబ అవరసరాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం :** వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యావేక్షణ అవసరమవుతుంది. ఆదాయ వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం :** శత్రువర్గం నుండి పరోక్షంగా చికాకులను ఎదుర్కొంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** దిశా,దశా లేకుండా ఆలోచనలు సాగిస్తారు. వ్యాపారం చేసేవారికి అనుకూలంగా ఉంది.

**సింహం :** సౌందర్య సాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కన్య :** భూ,గృహ సంబంధితమైన విషయాలకు సంబంధించిన లావాదేవీలు సానకూల పడతాయి.

**తుల :** ఓర్పు సహనాలను కనబరచి పనులను చక్కదిద్దుకుంటారు. ఋణ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం :** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న విధంగా వ్యవహరిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు :** అసూయా ద్వేషాలు కలిగిన వారితో వాదించకుండా దూరంగా ఉండండి. దైవదర్శనం.

**మకరం :** వృత్తి,రీత్యా కొన్ని రహస్యాలను తెలుసుకుంటారు. వేచి చూసే ధోరణిని కనబరుస్తారు.

**కుంభం :** మీలోని శాంత,గాంభీర్య గుణాలు ఉపకరిస్తాయి. రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి.

**మీనం :** ఓదార్పు కలిగే సంఘటనలు చోటు చేసుకుంటాయి. వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముర్ము నేడు హైదరాబాద్ రాక

≫ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. డిసెంబర్ 19న హైదరాబాద్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సొసైటీ శతాబ్ది ఉత్సవాల్లో రాష్ట్రపతి పాల్గొననున్నారు. డిసెంబర్ 20న యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత, స్పిన్నింగ్ యూనిట్‌తో పాటు థీమ్ పెవిలియన్‌ను రాష్ట్రపతి సందర్శిస్తారు. ఈ సందర్భంగా ఆమె చేనేత కార్మికులతో కూడా సంభాషించనున్నారు. అదే రోజు సాయంత్రం సికింద్రాబాద్‌లో రాష్ట్రపతి ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. డిసెంబర్ 21న రాష్ట్రపతి నిలయంలో వివిధ ప్రాజెక్టులను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. డిసెంబర్ 22న రాష్ట్రంలోని ప్రముఖులు,ప్రముఖ పౌరులు, విద్యావేత్తలు మొదలైన వారికి రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తారు. డిసెంబర్ 23న రాష్ట్రపతి తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు

రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నేరుగా హకీంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హకీంపేట్ వై జంక్షన్, బొల్లారం చెక్‌పోస్టు, నేవి జంక్షన్, యాప్రాల్ రోడ్, హెలిపాడ్ వై జంక్షన్, బైసన్ గేట్, లోతుకుంట టి.జంక్షన్ ప్రాంతాలలో సాయంత్రం ఐదున్నర గంటల నుంచి ఆరు గంటల 45 నిమిషాల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సమయంలో ఈ మార్గాలలో ప్రయాణించే వారు వేరే మార్గాలలో వెళ్లాలని ట్రాఫిక్ డిసిపి కోరారు.

# కొత్త ఆర్థిక వ్యూహం!

≫ మెరుగు పరుచుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మాజీ ముఖ్య సలహాదారుగా కూడా పనిచేసిన రఘురాంరాజన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తన అనుభవాలను పంచుకున్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఆయన పలు సూచనలు చేశారు.

కేంద్ర,ఆర్బీఐ, బ్యాంకుల తో ప్రభుత్వ ఆర్థిక సంబంధాలు,అప్పుల విషయంలో అనుసరించాల్సిన ప్రణాళికలపై చర్చించారు. ఆరు గ్యారెంటీలు,ఇతర హామీలతో పాటు అభివృద్ధి పనులకు,అవసరమైన నిధుల సమీకరణపై కూడా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సిఎస్ శాంతికుమారి,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శి శేషాద్రి పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:17/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 254688
2nd Prize Rs.7000/- 92005
3rd Prize Rs.3500/-
06087 14577 21006 28135 41840
57597 72843 78093 78619 90902
4th Prize Rs.200/-
1732 2277 2597 2686 4061 4764 5565
6538 6651 8296
5th Prize Rs.100/-
0308 1076 1679 2249 5279 7306 7368
7749 7762 9747
6th Prize Rs.50/-
0089 1785 3195 4800 5816 7541 9047
0234 1827 3278 4812 5909 7643 9154
0402 1859 3294 4814 5927 7957 9336
0612 1933 3463 4964 5928 7987 9399
0838 1953 3571 4988 5977 8086 9685
0864 2394 3626 5212 6068 8174 9715
0980 2397 3640 5224 6133 8175 9889
0981 2593 3759 5232 6447 8216 9897
0990 2598 3806 5423 6631 8239 9900
1033 2692 3871 5445 6681 8332 9938
1180 2810 4139 5469 6816 8384
1209 3012 4140 5585 7055 8482
1241 3077 4337 5611 7302 8528
1417 3140 4512 5649 7394 8559
1630 3190 4611 5672 7473 8783

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 395229
2nd Prize Rs.7000/- 29508
3rd Prize Rs.3500/-
02624 10897 24762 67564 69480
71836 72283 75240 84106 93866
4th Prize Rs.200/-
0930 2242 3354 5332 6930 7231 7615
7818 8658 8757
5th Prize Rs.100/-
1187 2416 3426 3626 4141 6910 6996
7959 9270 9542
6th Prize Rs.50/-
0063 2398 3409 4947 6267 7517 8948
0303 2452 3623 5020 6578 7656 9048
0346 2559 3696 5057 6583 7707 9274
0502 2587 3900 5065 6667 7805 9486
0648 2683 3960 5158 6723 7874 9523
0841 2684 4014 5353 6939 8149 9529
0981 2873 4018 5489 7039 8223 9662
0999 2946 4045 5654 7067 8271 9745
1040 3071 4269 5684 7077 8367 9893
1157 3100 4444 5836 7178 8440 9963
1313 3115 4623 5855 7364 8534
1792 3143 4634 5868 7372 8580
1795 3207 4760 5922 7375 8762
1834 3264 4816 6048 7436 8763
2311 3352 4849 6260 7505 8935

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:17/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 858430
2nd Prize Rs.7000/- 56876
3rd Prize Rs.3500/-
00448 29921 38282 48546 67389
78722 83995 86223 93817 97386
4th Prize Rs.200/-
3980 4594 5826 5925 6028 7517 7998
8636 9576 9761
5th Prize Rs.100/-
0613 0985 2081 2181 2589 3097 5691
6045 8385 9701
6th Prize Rs.50/-
0021 1081 2641 3748 5520 7162 9126
0069 1131 2700 4106 5650 7501 9154
0094 1132 2719 4172 5719 7618 9283
0311 1197 2730 4286 5795 7650 9322
0376 1215 2744 4480 5805 7652 9453
0464 1484 3009 4500 5854 7689 9523
0491 1651 3025 4845 5869 8006 9553
0621 2170 3052 4980 6061 8155 9658
0642 2207 3198 5032 6203 8306 9763
0649 2280 3252 5112 6252 8524 9956
0655 2309 3321 5151 6270 8605
0661 2380 3338 5287 6529 8669
0837 2429 3403 5311 6986 8812
0966 2474 3418 5375 7100 8880
1049 2519 3655 5459 7148 9095

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 155305
2nd Prize Rs.7000/- 87304
3rd Prize Rs.3500/-
03494 05202 23262 38204 43176
47945 59805 66835 88456 97268
4th Prize Rs.200/-
0495 0673 1134 3047 3978 4312 4801
7212 8719 9599
5th Prize Rs.100/-
0211 1173 3443 3574 6486 6505 7544
9222 9316 9774
6th Prize Rs.50/-
0027 1551 2856 4247 5858 7054 8711
0056 1652 2922 4300 5886 7091 8878
0169 1686 2948 4389 6238 7119 8925
0185 1722 3065 4783 6468 7151 9041
0307 1797 3073 4896 6527 7162 9092
0351 2066 3115 4997 6609 7245 9179
0556 2190 3260 5009 6669 7809 9188
0608 2323 3324 5124 6716 7886 9214
0836 2327 3391 5142 6735 7903 9717
0906 2352 3495 5518 6775 7958 9982
1048 2547 3534 5562 6780 7997
1196 2577 3925 5619 6784 8104
1364 2663 4065 5687 6818 8173
1507 2734 4072 5717 6998 8273
1510 2813 4107 5764 7027 8313

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:17/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 517128
2nd Prize Rs.7000/- 03303
3rd Prize Rs.3500/-
09373 20745 30891 48125 56954
66660 66780 70920 89272 95331
4th Prize Rs.200/-
1193 2035 3290 3844 4998 6528 7781
8064 8928 9393
5th Prize Rs.100/-
0772 2202 2727 2739 4051 4805 5118
5687 7513 9720
6th Prize Rs.50/-
0024 1297 2813 4175 5291 6679 8323
0034 1307 2883 4241 5317 6742 8456
0075 1351 2898 4307 5321 6936 8560
0200 1416 2946 4371 5446 7106 8724
0278 1774 3024 4374 5538 7363 8748
0543 1895 3084 4491 5698 7532 8940
0597 2083 3088 4795 5772 7693 9273
0688 2227 3103 4887 5932 7748 9477
0699 2294 3262 5026 6026 7755 9482
0910 2488 3339 5111 6073 7875 9880
0932 2491 3354 5183 6216 7910
0952 2518 3688 5191 6225 8012
1016 2639 3893 5213 6490 8043
1026 2700 3927 5227 6587 8047
1121 2767 4047 5283 6648 8172

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 982830
2nd Prize Rs.7000/- 50073
3rd Prize Rs.3500/-
00377 01770 09845 14299 19455
55176 55462 62752 79029 86569
4th Prize Rs.200/-
0769 1173 1460 1499 1541 1558 1939
5338 5955 6886
5th Prize Rs.100/-
0129 1932 2006 2403 2967 5637 6614
7180 8722 9929
6th Prize Rs.50/-
0109 1555 2733 4632 5577 6935 8537
0252 1572 3137 4738 5593 6945 8974
0721 2003 3241 4770 5598 7170 9286
0728 2020 3379 4782 5658 7219 9359
0841 2024 3414 4882 5702 7288 9425
0988 2151 3512 5000 5874 7505 9443
1064 2210 3657 5011 5950 7544 9621
1196 2237 3694 5041 6180 7683 9675
1270 2315 4003 5095 6411 7791 9850
1274 2397 4122 5173 6472 7884 9978
1346 2554 4328 5369 6571 8133
1374 2645 4454 5386 6632 8145
1489 2675 4479 5400 6647 8265
1492 2697 4526 5414 6694 8316
1551 2718 4603 5420 6887 8357

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:17/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 441245
2nd Prize Rs.7000/- 57756
3rd Prize Rs.3500/-
10562 10729 12922 40334 57073
62743 63893 65163 79380 94044
4th Prize Rs.200/-
0001 1613 2273 6059 6484 6571 7614
7919 8079 8878
5th Prize Rs.100/-
0415 2195 4505 5981 6680 6745 7648
9227 9647 9792
6th Prize Rs.50/-
0107 1375 3000 4792 5959 7611 9150
0214 1506 3174 4836 6007 7728 9161
0251 1563 3361 4919 6091 7799 9442
0253 1594 3377 5096 6284 7982 9453
0303 1731 3423 5120 6304 8099 9479
0422 1843 3545 5214 6322 8329 9783
0423 1966 3723 5258 6495 8356 9784
0615 1983 3977 5276 6808 8439 9821
0876 2253 3984 5327 6969 8487 9837
0886 2323 4021 5410 6986 8492 9901
1025 2384 4046 5573 7116 8638
1042 2490 4370 5743 7301 8828
1055 2764 4562 5834 7384 8900
1334 2792 4675 5842 7574 8934
1371 2996 4678 5923 7598 8999

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 625841
2nd Prize Rs.7000/- 12701
3rd Prize Rs.3500/-
12082 26035 27085 30078 42457
44130 62229 67515 69425 71032
4th Prize Rs.200/-
0040 3795 4514 5697 7283 8012 8460
8594 9089 9311
5th Prize Rs.100/-
0057 0204 0345 0637 3292 3575 5808
6737 7464 9023
6th Prize Rs.50/-
0148 1298 2523 4146 5577 7098 8332
0151 1325 2853 4235 5658 7153 9236
0178 1335 2933 4247 5667 7168 9314
0231 1450 2956 4321 5904 7322 9332
0270 1455 3099 4483 6088 7508 9529
0451 1482 3366 4486 6172 7629 9637
0576 1513 3395 4625 6264 7655 9702
0680 1763 3539 4628 6545 7682 9714
0685 1782 3566 4661 6558 7722 9750
0772 1844 3828 4774 6582 7803 9785
0797 1912 3855 4830 6809 7848
0813 1937 4030 4868 6906 7857
0901 2046 4050 5218 6919 8022
1038 2391 4078 5293 6970 8271
1296 2505 4084 5463 7080 8280

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:17/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 454900
2nd Prize Rs.7000/- 37904
3rd Prize Rs.3500/-
02279 09242 15377 25479 37034
59119 74951 80427 86535 95230
4th Prize Rs.200/-
0062 3731 4587 7029 8995 9001 9347
9372 9510 9963
5th Prize Rs.100/-
0241 0829 0966 1117 3010 3175 5800
7126 7421 7552
6th Prize Rs.50/-
0067 1424 2827 4221 6194 7844 9180
0106 1446 2924 4594 6242 7847 9250
0188 1515 3047 4644 6256 7941 9348
0424 1729 3132 5083 6401 7955 9413
0621 1771 3244 5174 6764 8104 9414
0711 1876 3255 5371 6766 8150 9458
0847 1881 3300 5459 6833 8319 9535
0955 1973 3398 5549 6924 8378 9765
1030 2228 3405 5561 6933 8389 9797
1080 2392 3440 5633 7256 8433 9930
1160 2442 3523 5929 7367 8454
1186 2518 3750 5981 7388 8627
1216 2708 4044 6052 7584 8784
1259 2741 4110 6104 7635 8922
1421 2753 4214 6124 7749 9171

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 664101
2nd Prize Rs.7000/- 46421
3rd Prize Rs.3500/-
08183 11164 30355 46022 63502
76887 79330 88041 97905 99203
4th Prize Rs.200/-
0688 0951 1575 2114 4089 4843 7785
8524 8676 9332
5th Prize Rs.100/-
1243 2378 2636 3192 4143 4403 8429
8705 8853 9174
6th Prize Rs.50/-
0408 2120 3538 5131 7048 8045 9392
0578 2177 3660 5158 7365 8073 9406
0780 2454 3762 5175 7409 8080 9507
0884 2459 3809 5378 7439 8184 9533
0943 2593 3892 5495 7463 8197 9598
1179 2647 4049 5636 7482 8347 9663
1273 2791 4210 5753 7520 8464 9801
1309 2811 4364 6020 7612 8722 9867
1470 2871 4432 6039 7635 8753 9936
1644 2917 4476 6073 7685 8800 9957
1676 3058 4525 6169 7688 8848
1720 3107 4565 6272 7697 8874
1886 3179 4855 6521 7724 8896
1905 3225 4965 6585 7744 9069
2100 3415 5093 6759 7766 9255

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:17/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 948967
2nd Prize Rs.7000/- 61739
3rd Prize Rs.3500/-
15317 15925 26699 59696 61524
72479 72882 83580 94308 94889
4th Prize Rs.200/-
3784 4036 5454 6675 6687 8297 8534
9311 9507 9909
5th Prize Rs.100/-
1305 1442 2792 6603 6607 7173 7358
7926 9417 9547
6th Prize Rs.50/-
0048 1506 3649 4863 6129 7492 9040
0122 1936 3787 4970 6375 7542 9110
0158 1941 3815 4982 6471 7590 9175
0241 1974 3836 4988 6480 7597 9364
0383 2220 3959 5088 6499 7623 9406
0402 2498 3966 5390 6690 7709 9595
0490 2538 4039 5401 6886 7774 9619
0613 2739 4156 5405 6921 7847 9728
0721 2802 4214 5414 6932 8021 9796
0756 2905 4490 5475 6940 8094 9823
0828 2934 4536 5650 6974 8170
0855 3126 4603 5755 7157 8305
1115 3200 4637 5960 7176 8375
1224 3371 4706 6021 7285 8487
1237 3444 4738 6088 7368 8521

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 836602
2nd Prize Rs.7000/- 93516
3rd Prize Rs.3500/-
14211 25340 36745 47307 47544
58423 69618 69890 71768 82477
4th Prize Rs.200/-
0167 0433 2606 2814 6075 6665 6749
7304 8300 8412
5th Prize Rs.100/-
1216 4035 4486 4757 5587 7682 8843
9108 9305 9727
6th Prize Rs.50/-
0025 1442 3416 5492 6786 7989 9099
0170 1550 3498 5519 6838 7995 9113
0209 1564 3596 5573 6846 8027 9228
0268 1636 3601 5739 6849 8049 9266
0361 1835 3680 5964 7018 8102 9432
0557 1872 3719 5977 7101 8354 9503
0660 1973 3729 6080 7264 8362 9633
0834 2206 3818 6108 7286 8521 9635
0865 2391 4652 6166 7308 8548 9780
1038 2400 4674 6167 7352 8551 9966
1080 2555 5031 6240 7438 8808
1135 2897 5119 6337 7499 8820
1272 3000 5153 6346 7687 9052
1311 3207 5206 6587 7883 9075
1397 3264 5314 6734 7913 9092

# నేడు పిఎసి కీలక సమావేశం

## కాంగ్రెస్ సంస్థాగత బలోపేతంపై సమాలోచనలు

## నామినేటెడ్ పోస్టులు, ఎమ్మెల్సీ ఖాళీల భర్తీపై చర్చ

## హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఠాక్రే

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం సోమవారం తొలిసారి జరగబోతుండటంతో నామినేటెడ్ పోస్టులు, ఎమ్మెల్సీల భర్తీ, డిసిసిల నియామకాలు లక్ష్యంగానే చర్చ కొనసాగుతుందని పార్టీవర్గాలు ఆశలు పెంచుకుంటున్నాయి.

హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో జరుగబోతున్న అత్యున్నత నిర్ణయక మండలి సమావేశంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ పార్టీ ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, తెలంగాణ మంత్రులు హాజరు కాబోతుండటంతో రాజకీయంగా పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతంగా ఏలాంటి నిర్ణయాలు తీసుకొంటారనేది సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్నది.

రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతానికి తగిన చర్యలు చేపట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల ప్రజలకు లాభం జరుగుతుందో లేదో తెలుసుకునేందుకు, ప్రతి ఒక్కరికి వాటి గురించి తెలిసేలా జిల్లా స్థాయిలో నాయకులను ఏర్పాటు చేసేందుకు చర్చించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల ముందు ఏ విధంగా పార్టీ పనిచేసిందో, అలానే మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేసేలా నాయకుల మధ్య చర్చ జరగనుందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో సరిగాఅమలు అవుతున్నాయో లేవో పర్యవేక్షించేలా కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండేలా ప్రతి కార్యకర్తను తయారించాలే లక్ష్యంగా పిఎసి సమావేశాల్లో కార్యచరణ రూపొందిస్తారని పార్టీవర్గాలు భావిస్తున్నాయి. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హాజరుకావడంతో గాంధీభవన్‌కు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది.

# మాదక ద్రవ్యాలపై కొరడా

## హైదరాబాద్‌ను డ్రగ్స్‌రహిత సిటీగా మార్చాలి

## సిటీ పోలీసు అధికారులతో కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఇటీవలే బాధ్యతలు చేబట్టిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నాడు క్షేత్రస్థాయి పోలీసు అధికారులతో భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు అనేక అంశాలపై ఆయన పోలీ సు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మాదకద్రవ్యాల కట్టడి విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. హైదరాబాద్ మహా నగరాన్ని డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చాలన్న సర్కారు సంకల్పానికన నిజం చేయాలని, ఇందుకు క్షేత్రస్థాయిలోని అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. మాదకద్రవ్యాల విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఆయన ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీస్ కేవలం చట్టాలను గౌరవించే వారికి మాత్రమేనని, ఉల్లంఘనుల విషయంలో కఠినంగా వుండాలని ఆయన కోరారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే పోలీసుల పట్ల కఠినంగా వుంటానని ఆయన హెచ్చరించారు. పోలీసు కమిషనర్‌గా వున్న తన పేరును వాడుకుని ఎవరైనా పైరవీలు చేస్తే వారిపైనా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నివారణ, ట్రాఫిక్ విభాగం పటిష్టతకు పగడ్బందీగా వ్యవహరించాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికను తయారు చేయాలని ఆయన సూచించారు. పోలీసు స్టేషన్లకు ఫిర్యాదుల నిమిత్తం వచ్చే వారితో గౌరవంగా మెలగాలని సిపి ఆదేశించారు. ఫిర్యాదులపై పారదక్షకంగా విచారణ చేయాలని కోరారు. సైబర్ నేరాల విచారణలో నేర గాళ్ల అరెస్టులో హైదరాబాద్ దేశంలోనే నంబర్ వన్‌గా వుం దని, దీనిని ఇలాగే కొనసాగేలా చూడాలని ఆయన కోరారు.

నేరాలకు సంబంధిం చి శిక్షల శాతం పెరగా లని కమిషనర్ తెలిపారు. ఒక నేరగాడికి శిక్ష పడితే దాని ప్రభావం వంద మంది నేరగాళ్లలో భయం వుండేలా చేస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్‌తో పాటు జాయింట్ పోలీసు కమిషనర్లు గజారావు భూపాల్ (సిసిఎస్), పరిమళ హన్నా నూతన్ (పరిపాలన), శ్రీనివాసరావు (సాయుధ బలగం)తో పాటు అన్ని విభాగాల డిసిపిలు, ఆయా జోన్ల ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



సిటీ పోలీసు అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్న కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో స్పెషల్ బ్రాంచి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్‌తోపాటు జాయింట్ పోలీసు కమిషనర్లు గజారావు భూపాల్, పరిమళ హన్నానూతన్, శ్రీనివాసరావు తదితరులు

# మితిమీరిన టెక్నాలజీతో అనర్థాలే

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 17, ప్రభాతవార్త:** నేటితరం యువత అతిగా గ్యాడ్జెట్ల మీద ఆధారపడుతున్న కారణంగా సహజసిద్ధమైన సృజనాత్మకతను, ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రెసొనెన్స్ విద్యా సంస్థల వార్షిక ఉత్సవం రెసోఫెస్ట్2023ని ఆదివారం గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు చదువు ల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టెక్నాలజీ మానవ జీవితానికి ఎంతో అవసరమైనా, మితిమీరిన వినియోగం అనర్థాలకు దారితీస్తుందన్నారు. విద్యార్థులు తమ చదువులపై ప్రభావం చూసే సెల్‌ఫోన్లు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పినట్లు రీఫార్మ్, ఫర్‌పార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. మన మనుగడ విద్యతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు గుర్తించాలని, చదువును ఇష్టపడి, కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. కష్టపడేతత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన నేర్చుకుంటే జీవితంలో రాణించవచ్చని తెలిపారు. జీవనోపాధి కోసం ఇంగ్లీషు నేర్చుకోవడంతో పాటు కన్నతల్లి వంటి మాతృభాషను సైతం మర్చిపోవద్దని సూచించారు. సంస్కృతి, సాంప్రదాయాలకు వేదిక భారతదేశమని, మన వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి యువతరం మీద ఉందన్నారు. సినీనటుడు, పద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ సాధించాలనే తపనతో పాటు అలుపెరుగని ఆత్మస్థైర్యంతో ప్రయత్నిస్తే విజయాలు చేరువవుతాయని అన్నారు. పేదరికాన్ని ప్రేమించినప్పుడే అది జీవితంలో ఏ విదంగా పైకి వెళ్లాలో నేర్పిస్తుందన్నారు. యువత తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో రెసోరెన్స్ గ్రూప్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్‌కె.వర్మలతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నా దృష్టిలో గెలుపు, ఓటమి రెండు సమానమే!

## ఐదుసార్లు పోటీ చేస్తే నన్ను మూడుసార్లు గెలిపించారు

## కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిర్వేదం



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** 'ఒక బలవంతుడు భూమి మీద ఎప్పటికీ బలవంతుడిగా ఉండలేడు. కొంతకాలం మాత్రమే బలవంతుడిగా ఉంటాడు. ఏదో ఒక రోజున బలహీనుడు కాక తప్పదు. అది ఏ వ్యవస్థలోనైనా, అది వ్యాపారం కావొచ్చు, అది రాజకీయం కావొచ్చు, ఏరంగమైన జరిగేది అంతే. అలాగే బలహీనుడు ఎప్పటికి బలహీనులుగా ఉండరు.' ఒక కథానిక రూపంలో పత్రికా ప్రకటనను తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి(జగ్గారెడ్డి) విడుదల చేశారు. బలవంతుడి సమయం గడిచే వరకు బలహీనడు మౌనంగా ఉంటాడు అంటూ జగ్గారెడ్డి రాష్ట్రప్రభుత్వానికి,కాంగ్రెస్‌పార్టీకీ, ప్రజలకు వినూత్నశైలిలో ఒక సందేశాన్ని పంపించారు. మౌనం బలహీనుడి బలహీనత కాదు,బలహీనుడు సమయం కోసం ఎదరుచూస్తూ ఉంటాడు. కాలం చేసే నిర్ణయంలో బలహీనుడు ఒక రోజు బలవంతుడు అవుతాడు. మనిషి జీవితం యవ్వనం నుంచి ముసలితనం వరకుఎలాగైతే సాగుతుందో అలాగే ఈ బలవంతుడు బలహీనుడి కథ కూడా అంతే. ఒక నాయకుడి గెలుపు, ప్రజలను పరిపాలించే సమయం. ఒక నాయకుడి ఓటమి గత పరిపాలనలో ఉన్న లోపాలు,ఆలోపాలను సమీక్షించుకొని భవిష్యత్తులో విజయాలు సాధించడానికి ముందడుగ వేసే సమయం అని జగ్గారెడ్డి భాష్యం చెప్పారు.ఐదుసార్లు పోటీ చేస్తే నన్ను మూడు సార్లు ప్రజలు గెలిపించుకున్నారని జగ్గారెడ్డి పత్రికా ప్రకటనలో వివరించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఒక పర్యాయం నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేయడంతో పాటు మంచి పాలన వారికి అందేలా కృషిచేశాను. మొదటిసారి 2014లో ఓటమిపాలైనాను. ఆ ఓటమి నాకు చాలా అనుభవాలు నేర్పింది.ఇప్పుడు2023లో ఓడిపోయాను ఈ పదిరోజుల్లో చాలా అనుభావాలు నేర్చుకున్నాను. సంగారెడ్డి ప్రజలు ఐదేళ్ల సేదతీర్చుకోవడానికి విరామం ఇచ్చారంటూ జగ్గారెడ్డి పత్రకా ప్రకటనలో పేర్కొన్నారు. అందుకే ఈ సమయం పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పనిచేసేందుకు ఉపయోగించాలని నిర్ణయించుకుంటున్నానని ఆయన వివరించారు. ఏఐసిసిఅధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో హామి ఇచ్చినట్లుగా 6 గ్యారెంటీలను తెలంగాణలో అమలు చేస్తున్నారు. అలాగే తాను ఎమ్మెల్యేగా లేకపోయినా సంగారెడ్డి ప్రజలకు కూడా పథకాలను అందేలా కృషిచేస్తానని జగ్గారెడ్డి తెలిపారు. ప్రస్తుతం తాను తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పూర్తి సమయం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంను బలోపేతం చేసేందుకు పనిచేస్తాను. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమతితో వర్కింగ్ ప్రసిడెంట్‌గా పూర్తికాలం సమయం ఇవ్వాలని అనుకుంటున్నాను. అందుకే నా ఆలోచనను కాంగ్రెస్ నాయకత్వానికి, ప్రభుత్వం లోని ఉన్న నాయకత్వానికి నాయకులకు కార్యకర్తలకుకాంగ్రెస్ పార్టీ అభిమానులకు తెలిజేస్తున్నాను" అని పేర్కొంటూ తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# విద్యా శాఖ ముఖ్యకార్యదర్శిగా బుర్రా వెంకటేశం

## కళాశాల, సాంకేతిక విద్య శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదలీలు జరిగాయి. పలువురి ఐఏఎస్‌ల బదలీల్లో భాగంగా విద్యా శాఖ ముఖ్యకార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1995 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన బుర్రా వెంకటేశం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆదివారం జరిగిన ఐఏఎస్‌ల బదలీల్లో ఆయన్ను బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా తొలగించి.. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిగా బదలీ చేసింది. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శితోపాటు కళాశాల విద్య, సాంకేతిక విద్య కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు విద్యా శాఖ కార్యదర్శిగా కొనసాగిన వాకాటి కరుణను మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌గా బదలీ చేశారు. ఇప్పటి వరకు ఈ శాఖకు అదనపు బాధ్యతల్లో ఉన్న శృతి ఓజా ఆ బాధ్యతల నుంచి తప్పించారు.

# 5,089 ఉపాధ్యాయుల డిఎస్సీకి వచ్చే నెల అనుబంధ నోటిఫికేషన్!

## 9,800 వరకు పోస్టులుండే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 5089 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన డీఎస్‌సీ నోటిఫికేషన్‌కు అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యం లో.. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్‌సీ వేస్తామని ప్రకటించిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ మెగా డీఎస్‌సీ నిర్వహణ కోసం కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే విద్యశాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అదనంగా మరికొన్ని ఉపాధ్యాయ పోస్టులను జతచేసి మెగా డీఎస్‌సీని నిర్వహించడానికి సర్కార్ కసరత్తు చేస్తోంది. గతంలో ప్రకటించిన 5,089 ఉపాధ్యాయుల పోస్టులతోపాటు అదనంగా మరికొన్ని పోస్టులను కలిపి 9,800 పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరిలో జారీ చేసే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించిన డీఎస్‌సీ పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించి.. వచ్చే ఏడాది 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే జూన్ నెలాఖరు నాటికి మొత్తం ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఏడాది 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన డీఎస్‌సీ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తే మరిన్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని విద్యా శాఖ అధికారులు చెప్పిన నేపథ్యంలో.. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన నోటిఫికేషన్‌కు అదనపు పోస్టులను జత చేస్తూ అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసి.. మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కూడా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

# నాకు ఉద్యోగం వద్దు..

## నా ధర్మ ప్రచారానికి సాయం చేయండి

## సిఎం రేవంత్‌రెడ్డికి విన్నవించిన మాజీ డిఎస్‌పి నళిని



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వీలుంటే నళినికి తిరిగి ఉద్యోగం ఇవ్వాలన్న సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను మాజీ డిఎస్‌పి నళిని తిరస్కరించారు. ఈ మేరకు ఆమె ఆదివారం నాడు సోషల్ మీడియా వేదికగా ఒక పోస్టు వుంచారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు తన ఉద్యోగాన్ని వదులుకున్న మాజీ డిఎస్‌పి నళినికి అవకాశం వుంటే తిరిగి ఉద్యోగం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి నాలుగు రోజుల క్రితం చీఫ్ సెక్రటరీతోపాటు డిజిపికి ఆదేశించడం చేయడం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై వున్న కేసులను ఎత్తి వేసేందుకు నిర్ణయించిన సర్కారు ఇదే సమయంలో అప్పట్లో ఉద్యోగాలు పోగొట్టుకున్న వారికి తిరిగి ఉద్యోగాలు కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తుండడం విదితమే. ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో డిఎస్‌పిగా పోలీసు శాఖలో వున్న వరంగల్‌కు చెందిన నళిని రెండుసార్లు తన ఉద్యోగానికి రాజీనామా చేయడం సంచలనం రేపింది. మొదటిసారి ఆమె ఉద్యోగానికి రాజీనామా చేస్తే సర్కారు కరు ణించి తిరిగి ఉద్యోగం ఇచ్చింది. అయితే ఆమె రెండవసారి కూడా రాజీనామా చేశాక సర్కారు ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే దానిని ఆమోదించింది. కాగా నళిని విషయమై సిఎం రేవంత్ రెడ్డి తాజాగా స్పందించారు. ఆమె ఒకవేళ ఉద్యోగంలో చేరేందుకు ఇష్టంగా వుంటే అదే పోస్టులో నియమించాలని చీఫ్ సెక్రటరీతో పాటు డిజిపిని ఆదేశించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఫిట్‌గా లేకుంటే మరేదైనా శాఖలో ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించారు. కాగా సిఎం ప్రతిపా దనపై నళిని స్పందిస్తూ తనపట్ల సర్కారు చూపిన ఔదార్యానికి కృతజ్ఞురాలినని, ఈ విషయంలో తన కళ్లు చెమ్మగిల్లుతున్నాయని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆత్మీయతకు తన హృదయానికి గొప్ప సాంత్వన కలిగించిందని ఆమె చెప్పారు.

తనను ఆనాటి ప్రభుత్వం మూడేళ్లు చాలా ఇబ్బందులకు గురిచేసిందని, సస్పెండెడ్ ఆఫీసర్‌గా అందరు పిలిచారని నళిని ఆవేదనగా తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2009 డిసెంబర్ తొమ్మిదవ తేదీన తాను ఉద్యోగానికి రాజీనామా చేయగా, అదేరోజురాత్రి అప్పటి కేంద్రమంత్రి చిదంబరం చేసిన ప్రకటన ఉద్యమాన్ని చల్లార్చిందని నళిని తెలిపారు. నాటి సిఎం రోశయ్య పెద్ద మనస్సుతో మహిళా దినోత్సవం రోజున నాకు ఉద్యోగం తిరిగి ఇచ్చారని, అయితే తాను తిరిగి విధుల్లో చేరడం పెద్దతప్పుగా ఆ తరువాత తెలుసుకుని, తిరిగి ఉద్యోగాన్ని వదులుకున్నానని నళిని తెలిపారు. ప్రస్తుతం తాను జన్మరాహిత్యం కోసం అష్టాంగ యోగ మార్గంలో నడుస్తున్నానని. వేద ప్రచారకురాలిగా సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తున్నానని ఆమె తెలిపారు. దీనివల్ల ఆత్మ ఉన్నతితో పా టు సమాజ ఉన్నతికి కూడా పాటుపడవచ్చని, ఈ మార్గం తనకు బాగా నచ్చిందని, తాను ఒక బ్రాహ్మణ స్త్రీనని ఆమె వెల్లడించారు. తనకు ఉద్యో గం ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచించడం మంచి పరిణామంగా ఆమె అభివర్ణించారు. తాను ఇప్పుడున్న పరిస్థితుల్లో తిరిగి ఉద్యోగంలో చేరలేనని, అయితే సిఎం రేవంత్‌రెడ్డి తనకు సహాయం చేయాలనుకుంటే ధర్మ ప్రచా రానికి ఉపయోగపడేలా ఏదైనా సహాయపడితే తప్పకుండా స్వీకరిస్తానని నళిని తెలిపారు. సర్కారు చేసే సహాయంతో ధార్మిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని, త్వరలోనే తాను సిఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని ఆమె పేర్కొన్నారు.

# నాగ్‌పూర్ రసాయన ఫ్యాక్టరీలో భారీపేలుడు

## 9 మంది మృత్యువాత

**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఆదివారం తెల్లవారుఝామున ఘోర ప్రమాదం సంభవించింది. సోలార్ కంపెనీ భారీ పేలుడు సంభవించి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో ముగ్గురు గాయపడ్డారు. బజార్‌గావ్ గ్రామంలో సోలార్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ఉదయం షిఫ్టు కోసం 12 మంది మంది కార్మికులు విధులకు హాజరయ్యారు.

ఈ నేపథ్యంలో కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లోప్యాకింగ్ చేస్తుండగా రసాయన ద్రావణంలో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పేలుడు సంభవించి చుట్టుపక్కల ఉన్న కార్మికులు చెల్లాచెదురయ్యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నాగ్‌పూర్ ఎస్పీ హర్ష్‌పోడార్మా మాట్లాడుతూ ప్రమాద సమయా నికి అక్కడ 12 మంది కార్మికులు ఉన్నారని చెప్పారు. కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో ప్యాకింగ్ చేస్తున్న సమయంలో ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు జరుగుతోందని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయా యని పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలకు మరో తుపాను రాబోతోంది. దీనికి సంబంధించి తాజాగా నైరుతి బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని వల్ల సముద్రం నుండి తమిళనాడుతో పాటు, పరిసర ప్రాంతాల పైకి తూర్పు గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. కాగా మొన్నటి వరకూ మిచౌంగ్ తుపాన్‌తో తెలుగు రాష్ట్రాలు ఆగమాగం అయ్యాయి. ఇక తుపాన్ అనంతరం ఉష్ణోగ్రతలు కూడా బాగా తగ్గి చలి ప్రభావం మరింత పెరిగింది. వర్షాల ప్రభావంతో ఏజెన్సీ ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు ఒకటి నుండి రెండు డిగ్రీల తక్కువగా నమోదు కావడంతో ప్రజలు చలి తీవ్రతకు వణుకుతున్నారు.

# గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో టి.నాబ్ నిర్మాణం



## డ్రగ్స్ వాడకందారులు, సరఫరాదారులపై ఉక్కుపాదం

## మాదకద్రవ్యాల నిర్మూలనకు టి.నాబ్ ప్రత్యేక వ్యూహం

## వివరాలు తెలిస్తే 87126671111 సమాచారం ఇవ్వండి

## టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ విభాగం (టి.నాబ్) గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల తరహాలో పటిష్టంగా నిర్మాణం కావాల్సిన అవసరం వుందని టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న సర్కారు సంకల్పాన్ని నెరవేర్చేందుకు టి.నాబ్ మరింత పరిపుష్టి సాధించాలని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అనేక రకాలుగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ జరుగుతుందని, వీటిని కట్టడి చేసేందుకు టి.నాబ్ పటిష్ట వ్యూహంతో ముందుకు సాగనుందని ఆయన తెలిపారు. టి.నాబ్ డైరెక్టర్‌గా తాను బాధ్యతలు చేబట్టాక సిఎం రేవంత్‌రెడ్డితో పాటు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డిజిపి రవిగుప్తా సహా ఇతర ఉన్నతాధికారులతో భేటీఅయి లక్ష్యాలను వివరించానని, ఆమోదం లభించిందన్నారు. మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలంటే టి.నాబ్.. గ్రేహౌండ్స్, ఉగ్రవాదుల కట్టడికి వున్న ఆక్టోపస్ తరహాలో బలీయంగా రూపాంతరం చెందాల్సిన అవసరముందన్నారు. డ్రగ్స్‌కట్టడి మొదట పాఠశాలలు, కాలేజీల స్థాయిలోనే జరగాలని, ఇందుకోసం యాంటి డ్రగ్స్ కమిటీలను నియమించడంతో పాటు ఇవి సవ్యంగా పనిచేసేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ బాధ్యతను పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలు తీసుకోవాలని సూచించారు. కమిటీలలో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు కీలక భూమిక వహించాలని టి. నాబ్ డైరెక్టర్ తెలిపారు.

డ్రగ్స్ సరఫరా, వినియోగం ఎక్కువగా వుండే పబ్‌లు, బార్లపై నిరంతరం నిఘా వుంచబోతున్నామని, రేవ్ పార్టీలను పూర్తిగా నివారించాల్సిన అవసరం వుందని తెలిపారు. సినీ రంగంలో డ్రగ్స్ వాడకం వుందనేది అనేకసార్లు వెలుగు చూ సిందని, దీనిపైనా కఠిన నిఘా వుంచు తామని, ఎవరైనా మాదకద్రవ్యాలు వాడినట్లు తేలితే చట్ట ప్రకారం శిక్షిస్తామని, ఇందులో ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డ్రగ్స్ సంబంధించి ఎవరికైనా ఎలాంటి సమాచారం తెలిస్తే 8712671111కు సమాచారం అందించాలని ఆయన కోరారు. నగరంలో జరిగే క్రీడల్లో పాల్గొ నేందుకు వచ్చే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల కు డోప్ పరీక్షలు నిర్వహిం చేందుకు తగిన ఉపకరణాలు టి.నాబ్ సమకూర్చు కుంటుం దని ఆయన తెలిపారు. డ్రగ్స్ కట్టడికి కొరియర్ సంస్థలతోపాటు మరికొన్ని విభాగాలపై నిరంతరం నిఘా వుంచుతామని ఆయన తెలిపారు. ఈ విషయంలో అబ్కారీ విభాగంతో పాటు మాదకద్రవ్యాల కట్టడికి కేంద్ర స్థాయిలో వున్న విభాగాల సహకారం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడికి టి.నాబ్ తీసుకుంటున్న చర్యల గురించి ఆ యన వెల్లడిస్తూ మాదకద్రవ్యాల కేసులో అరెస్ట యిన నేరగాడిని రెండేళ్ల పాటు నిర్బంధించే వీలుందని. దీనిని అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మా దకద్ర వ్యాల కేసుల్లో దోషులుగా తేలిన వారి ఆస్తులను జప్తు చేయడం ఇప్పటికే మొదలయ్యిందని సందీప్ శాండిల్య తెలిపారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ మోస్ట్‌వాంటెడ్ లిస్టులో జగిత్యాల యువకుడు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆన్ఐఏ లిస్టులో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ సలీం అనే యువకుడు ఉండడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలో యాక్టివ్‌గా పనిచేస్తున్న జగిత్యాల జిల్లా ఇస్లాంపురకు చెందిన అబ్దుల్ సలీంని మోస్ట్ వాంటెడ్‌గా ప్రకటించిన ఎన్ఐఎ.జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో పనిచేసిన సలీం ఆ హోటల్ యజమాని ఇంటి నంబర్‌పై ఆధార్‌కార్డు కలిగి ఉన్నాడు.

హోటల్‌లో పనిచేసిన సలీం తర్వాత ఓ ఫర్నిచర్ దుకాణం పెట్టిన కొద్ది రోజులకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఇతన్ని ఎన్ఐఎ మోస్ట్ వాంటెడ్‌గా ప్రకటించడంతో జగిత్యాల జిల్లా ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

# పత్తి ధరలు ఢమాల్

## గత యేడాదికంటే సగానికి తగ్గిన రేటు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** పత్తి ధరలు పాతాళానికి పడి పోయాయి. గత సీజనులో పలికిన రేటు చూసి ఈ సారి గట్టెక్కుదామనుకుని పత్తి సాగు చేసిన రైతులకు ప్రస్తుతం కష్ట, నష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో గణనీయంగా దిగుబడులు తగ్గిపోయింది. సాధారణంగా వాతావరణం అనుకూలిస్తే ఎర్ర నేలల్లో 10 నుండి 12 క్వింటాళ్లు, నల్లరేగడి భూముల్లో 15 నుండి 20 క్వింటాళ్ల వరకూ పత్తి దిగుబడి వచ్చేది. అయితే ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఎర్రనేలల్లో 5 క్వింటాళ్లు, నల్లరేగడి భూముల్లో 7 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి రావడం లేదు. దీంతో మిగిలిన పత్తికి కూడా ధరలు రాకపోవడంతో రైతాంగం కన్నీటి పర్యాంతమవుతోంది. గత ఏడాది 10 నుండి 12 వేల రూపాయలు పలికిన ధర ఈ సారి 6,500 రూపాయలు దాటడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వార్త

మనుషుల్ని యధాతథంగా అంగీకరించాలి. పలానా రకంగా ఉంటేనే అంగీకరిద్దాం అనికాదు.

-ఫ్రాంజ్ స్క్యూబర్ట్

# సంకీర్ణ కూటమికి ఎన్నికల పరీక్ష!

ఆర్థిక సంక్షోభంతో అంతర్జాతీయ సంస్థల ఆర్థిక తోడ్పాటు కోసం నిన్నమొన్నటి వరకూ దేశ విదేశాలు తిరిగిన దాయాది దేశం ఇప్పుడు ఎన్నికల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ దేశంలో ఎన్నికలు సకాలంలో నిర్వహించేటట్లు చూడాలని దాఖలుచేసిన పిటిషన్‌పై లాహోర్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎన్నికలు నిర్వహించాలని ఇచ్చిన తీర్పుపై కోర్టుధిక్కార పిటిషన్‌ను పిటిఐ నేతలు దాఖలు చేయడంతో ఇతర ప్రత్యేక అధికారులను ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణాధికారులుగా నియమించాలంటూ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కొట్టివేసింది. తాము ఏ సమయంలో అయినా సరే ఎన్నికల నిర్వహణకు సిద్ధమేనని పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ లాహోర్ హైకోర్టు ఉత్తర్వులను రద్దుచేయాలని ప్రత్యేక పిటిషన్ దాఖలు చేయడంతో పాక్ సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేసి ఎన్నికలకు సిద్ధం చేయాలని ఎన్నికల సంఘానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పదవీచ్యుతి ద్వారా గద్దెదిగిన ఇమ్రాన్ తనను గద్దెదించడంలో అమెరికా కీలకపాత్ర పోషించిందని, విదేశీ శక్తులు పనిచేసాయని కూడా అప్పట్లో ఆరోపించారు. అంతేకాకుండా ఇమ్రాన్ అరెస్టు తర్వాత పిటిఐ కార్యకర్తలు ఉద్రేకంతో మిలిటరీ స్థావరాలు కేంద్రకార్యాలయాలపైనా దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనలు పక్కనపెడితే ప్రస్తుతం పాకిస్థాన్‌లో 13 రాజకీయ పార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వం నడుస్తోంది వీటిలోప్రధానంగా పాక్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లిం లీగ్ నవాజ్ ఒక పార్టీ అయితే బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మరోటి. ఈరెండు పార్టీలతోనే ప్రధానంగా ఇమ్రాన్ స్థాపించిన పిటిఐ గట్టిపోటీ ఎదుర్కొంటున్నది. ఇమ్రాన్ హయాంలో చెలరేగిన ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, నగదు కొరత వంటి వాటిని విస్తృత ప్రచారం చేయడం, తోషాఖానా ఇతర అవినీతి కేసులను ప్రజల్లో విరివిగా ప్రచారం చేయడం ద్వారా పిటిఐ పార్టీని ప్రజల్లో చులకన చేయాలని ఇప్పుడున్న సంకీర్ణ కూటమి చూస్తోంది. అంతేకాకుండా గడచిన ఆరేళ్లలో పాక్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషించిందన్న అభియోగాలు కూడా పెరిగాయి. వీటన్నింటినీ తమకు అనువుగా మలుచుకోవడం ద్వారా తిరిగి ఎన్నికల్లో పోటీచేసి గెలిచేందుకు ప్రస్తుత సంకీర్ణ కూటమి గట్టి పట్టుదలతో ఉంది. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని, ఈనెల 20వ తేదీ నుంచే నామినేషన్లు స్వీకరిస్తారని 30వ తేదీవరకూ పరిశీలన జరిపి తర్వాత అనుమతించడం జరుగుతుందని పాక్ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 13నుంచి బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలోకి వెళతారు. ఫిబ్రవరి 8వ తేదీ ఎన్నికలు జరుగుతాయి.

భారత్ తరహాలోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగి ప్రస్తుతం ఉన్న 342 స్థానాలనుంచి ఆరు సీట్లుతగ్గి336 స్థానాలకు ఖరారయ్యాయి. 266 సాధారణ స్థానాలు, 60 స్థానాలు మహిళలు, పది సీట్లు ముస్లిమే తరులకు కేటాయించారు. అంతేకాకుండా సంకీర్ణ కూటమిలోని ప్రధానపార్టీ పిఎంఎల్ నవాజ్‌పార్టీ తన అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌ను ప్రకటిస్తే సంకీర్ణ ఒప్పందం ప్రకారం అధ్యక్ష పదవికి స్వర్గీయ ప్రధాని బేనజీర్ భుట్టో భర్త ఆసిఫ్ ఆలిజర్దారీని నిలిపేందుకు ఒప్పందాలుకూడా చకచకా జరిగిపోయాయి. పాక్‌లో ఇమ్రాన్‌కు ఎదురుగాలి ప్రారంభం అయినప్పటినుంచి సంకీర్ణకూటమి దూకుడుతో ఉంది. మొత్తం 172కేసుల వరకూ ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదయ్యాయి.కొన్నిసార్లు అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. వీటన్నింటినీ న్యాయస్థానాల్లో ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌కు పార్టీపరంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ నేత తప్పనిసరి అని చెప్పాలి. ఎన్నికల కమిషన్ ప్రకటనతో దేశంలోని పార్టీల్లో రాజకీయాలు జోరందుకున్నాయి. ఓ వైపు ఉగ్రవాదం ప్రోత్సహిస్తోందంటూ విదేశీ అగ్రరాజ్యాల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లకు తోడు దేశంలో కూడా ఉగ్రస్థావరాలు లెక్కకుమించి కొనసాగుతుండటం,ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే ఆర్థిక ఆంక్షల టాస్క్‌ఫోర్స్‌గ్రే జాబితాలో పాకిస్థాన్‌ను ప్రకటించడం వంటిచర్యలతో దాయాదికి ఆర్థిక సంక్షోభం పెరిగింది. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల సౌలభ్యం మందగించింది. తరచూ ఇతోధికంగా సాయంచేసే సౌదీ అరేబియా,చైనా వంటి దేశాలు ముక్కుపిండి వసూలుచేసే దశకు రావడంతో పాక్‌కుఆర్థిక సంక్షోభం పెరిగింది. అందువల్లనే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటిసంస్థల ఉదారసాయంపైఎక్కువ ఆశలు పెట్టుకుని కొంతవరకూ సాధించుకోగలిగింది. అయినా కూడా పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి నిత్యావసరాలు పాక్‌లో చుక్కలనంటాయి. ప్రజల మన్ననలు పొందాలంటే ఇపుడు దాయాది పాలకులకు ద్రవ్యోల్బణం కట్టడిచేయడం, ధరలను అదుపుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యాలు. దేశంలో ప్రజల నుంచి ఎక్కువగా నిరసన వ్యక్తం అవుతున్నది కూడా వీటిపైనే. వీటిని ఎంత సాధ్యమైనంతగా కట్టడిచేసి ధరలను అదుపులోకి తీసుకురాగలిగితే ఆ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కడతారు. అలాగే పాకిస్థాన్ ప్రభుత్వ ఏర్పాటులో సైనిక ప్రమేయం కూడా ఎక్కువగానే ఉంటుంది. గతంలో జరిగిన పరిణామాలే ఇందుకు ఉదాహరణ.తిరుగుబాటులతో సైనిక ప్రభుత్వాలు నడిపిన రోజులను ఆ దేశ ప్రజలుఇప్పటికీ మరిచిపోరు. ప్రజాస్వామ్యయుతంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి ప్రజలకు మేలుచేసే ప్రజోపయోగ పథకాలు అమలుచేస్తేనే పాక్‌లో ఎన్నికైన ప్రభుత్వాలు మనగలుగుతాయి. ఆదిశగా పాలకులు ప్రతిపక్షాలు ఆలోచిస్తేనే దేశంలో బతికి బట్టకడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

రాజనీతిజ్ఞుడు అవకాశాన్ని సృష్టిస్తే, ఆ అవకాశం రాజకీయ నాయకులను తయారు చేస్తుంది.



జ.ఎస్.హిల్లర్డ్

ఇద్దరితోగాని, ముగ్గురితోకాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

# ప్రజావాక్కు



## చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ సహా పలునగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనావాసాలు, పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడం వల్ల అక్కడ గొడవలు,రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడి, మద్యం ద్వారానే కొన్నివేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చేఆదాయం మరింత పెరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు జనావాసాలు ఉన్న చోట మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావునా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలి. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్కువగా ఉంటున్నాయి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం కొత్తనిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-జి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ,అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు,లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.

-జి.రాములు, కృష్ణాజిల్లా

## సమన్వయ లోపం

గత దశాబ్దకాలంగా దేశంలో సాగిన బిజెపి పాలనకు ప్రత్యామ్నాయ ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎదగకపోగా అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లోకూడా అధికారం కోల్పోతుంది. దానికి సరైన పోల్‌మేనేజ్మెంట్ లేకపోవడంతోపాటుఅంతర్గత కుమ్ములాటలతో పాటు సమన్వయం లోపం కూడా ఉన్నది. ముఖ్యమైన ఇంకో కారణం కొత్తతరం నాయకులను ప్రోత్సహించకపోవడం కూడా ఒక కారణంగా ఉన్నది. దానికి ఉదాహరణగా రాజస్థాన్ ఉదంతాన్ని పేర్కొనవచ్చు. సచిన్ పైలెట్, జ్యోతిరాధిత్యసిందియా లాంటి యువ నాయకులకు బదులు కమల్‌నాథ్ లాంటి వృద్ధ నేతలను ముందుకు తేవడం కూడా ఒక బలమైన కారణంగా ఉంది. అంతేకాదు సెంట్రలిస్టిక్ పాలిటిక్స్ కూడా బలమైన కారణం. మరోవైపు నిక్కచ్చిగా ముఖ్యమంత్రి అభ్యర్థులను మారుస్తూ స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకుంటూ గెలిచిన అభ్యర్థి భజన్ లాల్ లాంటి మొదటిసారి శాసనసభ్యునిగా చేసి దూకుడు ప్రదర్శిస్తుంది అదే బిజెపి, కాంగ్రెస్ మధ్య ప్రధాన తేడా.

-భారత అవినాష్, జనగామ

## నిబంధనలు వర్తింపచేయాలి

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది.ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

## ప్రజా సమస్యలపై స్పందించాలి

ఒకనాటి ఒక పాతిక సంవత్సరాల క్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్ని రంగాలతో పాటు సోషల్ మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది.ఏదిఏమైనా గ్రామాల్లోను, చిన్నపట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు,రైతులు,మహిళలు, విద్యార్థులు,పిల్లలు, ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని, సామాన్య ప్రజానీకం క్షేత్రస్థాయిలో పడుతున్న అనేక ఇబ్బందులను పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతుబంధులో ఆశిస్తున్న మార్పు ఏమిటి?

**రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేది కలో వెల్లడి చేసింది.కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ, మూడవ శాసన సభ ఎన్నికలు రైతు బంధు పథకం చుట్టూ తిరిగాయనే చెప్పాలి. రైతుబంధు ఎన్నికల ప్రధాన అస్త్రంగా మారింది కాబట్టే కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు రైతుబంధు పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని పోటీపడి పెంచేశాయి. రైతులకు పెట్టుబడి సహాయం అందించడానికి ఈ రైతుబంధు పథకాన్ని అప్పటి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు 2018లో ప్రారంభించారు.ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకి పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 69 లక్షల మంది రైతులు ప్రతిసంవత్సరం రెండు విడతలుగా పెట్టుబడి సహాయాన్ని పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి తరువాత కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుభరోసాలాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకి ప్రతి సంవత్సరం పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నాయి. రైతుబంధు పథకానికి ప్రారంభంలో దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. అయితే రైతుబంధు పథకం ఎందుకు వివాదస్పదమైంది? ఈ పథకంలో మార్పులు చేయాలనే డిమాండ్స్ వస్తున్నాయి. రైతుబంధు పథకం ఎందుకు విడతలుగా సంవత్సరానికి పదివేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. ఈపథకం అమలులో ఒక ఎకరం ఉన్న రైతుకంటే 10 లేదా అంతకంటే ఎక్కువ ఎకరాల భూమి ఉన్న రైతులకే పెద్దమొత్తంలో పెట్టుబడి సహాయం అందుతుందని ఆరోపణలు వస్తున్నాయి. కానీ వాస్తవంగా సన్నా చిన్నకారు రైతులకే పెట్టుబడి సహాయం ఎక్కువ మొత్తంలో అందాలి కానీ ఈ పథకం ద్వారా ఎక్కువ పెట్టుబడి సహాయం కావలసిన చిన్న రైతులకు తక్కువ సహాయం అందుతుంది. 2021-22లో వ్యవసాయశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారంగా 59.48 లక్షలమంది రైతులు తెలంగాణలో వ్యవసాయం చేస్తున్నారు. వీరిలో ఎకరం నుండి 5 ఎకరాల వరకు భూమి ఉన్నవారు 52.49 లక్షల మందిఅంటే 88.25 శాతం వీరికే రైతుబంధు పరిమితం చేయాలని అనేకమంది నిపుణులు సూచిస్తున్నారు కానీ ప్రభుత్వం ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి కలిగిన 6.99 లక్షల మంది రైతులకు కూడా రైతుబంధు వర్తింపచేయడం ఎందుకు అనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుబంధు ఇవ్వకుండా ఆరు లక్షలకు పైగా కౌలు రైతులకు రైతుబంధు వర్తింప చేస్తే బాగుంటుందనే సలహాలను కూడా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. రైతుబంధు పథకాన్ని పెద్ద రైతులకు భూస్వాములకి, అనుపస్థిత భూస్వాములకి పంటలు పండని వెంచర్స్‌కి, గుట్టలు కొండలు,





బీడు భూములకు, సాగుచేయని భూములకు కూడా పెట్టుబడి సాయం ఇవ్వటం వివాదస్పదమవుతుంది. రైతుబంధులో ఎలాంటి నిబంధనలు లేకపోవడం వలన అనర్హులు పెద్ద మొత్తంలో లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. వందల ఎకరాల భూమి ఉన్న ఎమ్మెల్యేలు ఎంపిలు మంత్రులు, కారు రైతులకి కౌలుదారులకు రైతుబంధు పథకం ద్వారా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి.రైతుబంధు పథకం ప్రారంభమైన తర్వాత 11 పర్యాయాలు దరిదాపు 70 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసింది. ఈ పథకం ద్వారా పెట్టుబడి సహాయం పొందే రైతులు ఎవరైన ఉండాలి అనేది ప్రధానమైన అంశం.వ్యవసాయ సాగు వ్యయం పెరుగుతున్న ఈ సమయంలో పెద్ద రైతులు భూస్వాములను ఇలాంటి పథకంలో లబ్ధిదారులుగా మినహాయించి 5ఎకరాల వరకు భూమి ఉన్న రైతులను ఈ పథకం కింద లబ్ధిదారులుగా చేర్చివారికి ప్రస్తుతం ఇచ్చే పెట్టుబడి సహాయం పెంచడం వలన సన్న చిన్నకారు రైతులను మరింత బలోపేతం చేయవచ్చనే అభిప్రాయాలను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యక్షంగా సేద్యం చేస్తున్న రైతులకు సంస్థాగత రుణాలతో పాటు ప్రభుత్వాలు రైతుబంధు లాంటి ప్రత్యేక పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందించడం అనర్హులను తొలగించి రైతుబంధులాంటి పథకాన్ని సన్నాచిన్నకారు రైతులకే పరిమితం చేయాలనే వాదన బలంగా వినపడుతుంది. రైతుబంధు ద్వారా భూస్వాములకు వ్యవసాయం చేయని భూయజమానులు కూడా పెట్టుబడి సహాయం అందిస్తున్న ప్రభుత్వం వాస్తవంగా సేద్యం చేస్తున్న రైతులను ఎందుకు విస్మరిస్తుందనే విమర్శలు వచ్చినా కౌలు రైతులను రైతుబంధు పరిధిలోకి తీసుకురావాలనే సూచనలు వచ్చినా గతప్రభుత్వం పట్టించుకోలేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో దరిదాపుల 6 నుండి 8 లక్షల మంది కౌలు రైతులను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకొస్తామనే హామీని కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీ ఇచ్చినది. కాబట్టి రైతుబంధు పథకంలోకి కౌలు రైతులను కూడా తీసుకురావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పినా తెలంగాణ రాష్ట్రం రైతుఆత్మహత్యలలో దేశంలో నాలుగోస్థానంలో (మహారాష్ట్ర, కర్ణాటక,ఆంధ్రప్రదేశ్) నిలబడిందంటే రైతులకోసం ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు లక్ష్యమార్గంలో లేనట్లుగానే భావించాలి.గత ప్రభుత్వం చర్యల వలన తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిన మాట వాస్తవం. కానీ పంట కొనుగోలులో జాప్యం, పంటకు గిట్టుబాటు ధరలు లభ్యం కాకపోవటం, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు పెరగటంవలన వ్యవసాయం లాభసాటిగా మారలేదు. రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేదికలో వెల్లడి చేసింది.కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం. ●

# పర్యావరణ పరిరక్షణ ప్రకటనలకే పరిమితమా?

రుద్రరాజు

పర్యావరణ పరిరక్షణే మా ధ్యేయం, మన సుఖమయ జీవితానికి అన్ని సమకూర్చిన పర్యావరణాన్ని కాపాడుకుందాం. సుస్థిర అభివృద్ధి సాధిద్దాం. భూతాపం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం. కర్బన తటస్థీకరణ సాధిద్దాం అంటూ ప్రతీ పర్యావరణ సదస్సులోను గొప్పగొప్ప శపదాలు చేస్తూ ప్రపంచదేశాలు సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయి.సదస్సు పూర్తికాగానే ఆ సంగతి పక్కన పెట్టేస్తున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు. గత అయిదు దశాబ్దాలుగా గ్రీన్‌హౌస్ వాయువుల కట్టడికి ప్రపంచదేశాలు సమావేశం కావడం తీర్మానాలు,ప్రతిజ్ఞలు చేయడం పరిపాటిగా మారింది. అయితే వాస్తవంలో లక్ష్యాలు మాత్రం అలాగే నిలచి ఉంటున్నాయి. ఈ సందర్భంలో కాప్ 28వ సదస్సుకు దుబాయ్ వేదిక కావడంతో పారిస్ సదస్సు లక్ష్యాల సాధన ఈ వేదికపై సాధ్యంకాదనే నిట్టూర్పు అన్ని దేశాల్లో ఏర్పడింది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి చేయగల దేశంలో ఈ కాప్ సదస్సు ఏర్పాటు చేయడం అందునా ప్రపంచంలోనే అతిపెద్దచమురు కంపెనీ సీఈవో అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించడంపై ఎవ్వరికీ శిలాజ ఇంధనాల కట్టడిపై స్పష్టత వస్తుందని నమ్మకం ఏర్పడలేదు. ఇటువంటి సమయంలో 200 దేశాలకు పైబడి పాల్గొన్న ఈ 28వ కాప్ సదస్సులో శిలాజ ఇంధనాలకు స్వస్తి పలుకుదాం అనే సంయుక్త ప్రకటన చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. 2050 నాటికి దశలవారీగా శిలాజ ఇంధనాల వినియోగం పూర్తిగా వదలుకుని నెట్ జీరో స్థితికి చేరుకోవాలని ఈప్రకటన లక్ష్యం.అయితే శిలాజ ఇంధనాలు అనే వాటిలో బొగ్గుతోపాటు చమురు సహజ వాయువులు ఉన్నప్పటికీ ఈ సదస్సులో చేసిన ప్రకటనలో బొగ్గును మాత్రమే బూచిగా చూపించే ప్రయత్నం చేయడం పట్ల భారత్, చైనా వంటి దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఎందుకంటే 60 శాతం పైబడిన కర్బన ఉద్గారాలను విడుదలకు కారణమైన చమురు సహజ వాయువులను నామమాత్రంగా చూపిస్తూ 40 శాతం కారణమైన బొగ్గును ప్రధానంగా చూపడం అనేది కేవలం ధనిక దేశాల కుట్ర ఫలితమే అనే విమర్శ అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రావడం జరిగింది.పైగా ఈలక్ష్యం నెరవేరాలి అంటే బొగ్గు విషయాన్ని వేగంగా నియంత్రించాలి అని సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పడమే కాదు.నూతనంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల నిర్మాణం మీదప్రత్యేక ఆంక్షలు కూడా కొనసాగించాలని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొనాలని ప్రయత్నించినా చివరకు అభివృద్ధి చెందిన దేశాల నుండి వచ్చిన తీవ్ర అభ్యంతరాలు కారణంగా ఆ ప్రతిపాదనను పక్కనపెట్టారు. వేగంగా శిలాజ ఇంధనాల కట్టడి ప్రకటన చేసి చేతులుదులుపుకుంటే సరిపోదు. అంతే వేగంగా పునరుత్పాదక వనరులు వైపు అడుగులు వేయాలి. దీని కోసం పునరుత్పాదక ఇంధనవనరుల సామర్థ్యాన్ని 2030 నాటికి మూడురెట్లు పెంచాల్సిన అవసరాన్ని కూడా సదస్సులో నొక్కి చెప్పినప్పుడు ఆచరణలో దానికి అనుగుణంగా సాయం చేయవలసిన బాధ్యత మాదేఅనే విషయాన్ని మాత్రం ధనిక దేశాలు చెప్పలేదు. ధనిక దేశాల చర్యలు కారణంగా పేద దేశాలు నష్టపోతున్నాయి. ఈ నష్టాలను పూడ్చడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు విషయంలో గతంలోనే వచ్చిన ప్రతిపాదన మాత్రం ఈ సదస్సులో మొదటి రోజే చర్చకు రావడం కొంతలో కొంత సంతోషించదగ్గ విషయం. అయితే ఈ నిధికి ఇప్పటివరకూ ధనిక దేశాలు హామీపడిన మొత్తం కేవలం 700మిలియన్ డాలర్లు. నష్టాన్ని భర్తీ చేసేందుకు యేటా 100 బిలియన్ డాలర్లు అవసరపడుతున్న స్థితిలో,అందులో 0.2 శాతం మాత్రమే. సమకూరిన నిధినే అద్భుతంగా చూపడం వలన ఎటువంటి ప్రయోజనం దక్కదు. అరకొర సహాయాన్ని అందించడం వలన నిధులు వృధా అవుతాయి తప్ప ఆశయం ఎప్పటికీ నెరవేరదు. 2030కల్లా యేటా వంద బిలియన్ డాలర్లు సమకూర్చాలన్న కొత్త లక్ష్యం నెరవేరితేనే పేద దేశాలకు ఈనిధి ఎంతోకొంత మేలుచేస్తుంది. మానవ మను గడను ప్రమాదంలో పడవేస్తున్న వాతావరణ మార్పు, వివిధ రంగాలపై అది చూపుతున్న దుష్ప్రభావాన్ని లోతుగా చర్చించి, ఈ సదస్సు తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణలో చూసినప్పుడే నిర్దేశిత కాలంలో కర్బనతటస్థత సాధ్యంఅవుతుంది.ఈ సందర్భంలో ఆర్థికసాయం కోసం ధనికదేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం కాకుండా స్పష్టమైన విధానాన్ని రూపొందించాలన్న ఆఫ్రికన్‌దేశాల విజ్ఞప్తినీ ఈ సదస్సులో పరిగణనలోకి తీసుకోలేదు.ఎన్ని ఉపద్రవాలు సంభవించినా తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప వాతావరణ సమతూక స్థితిని కాపాడేందుకు సంపన్న దేశాలు ముందుకు రావడంలో నేటికీ సందేహిస్తూనే ఉన్నాయి.పెద్దదేశాల పరిస్థితే ఇలా ఉంటే చిన్న, సామాన్య దేశాలు ఉద్గారాల తగ్గింపుకోసం కోట్లాది డాలర్లను ఎలా కేటాయించ గలవు? సమావేశాల ముగింపు కార్యక్రమంలో విడుదల చేసిన ప్రపంచ లక్ష్యాలపై సంపన్న దేశాల పట్టే కనిపించింది. కొన్ని దశాబ్దాలుగా చర్చనీయాంశంగా ఉన్న సాధారణం కానీ విభిన్న బాధ్యతలు సంబంధితసామర్థ్యాల సూత్రం ఈసారి కూడా జిజిఎ లో చోటుచేసుకోలేదు.వాతావరణ ప్రమాద అంచనాలు రూపొందించడం,నివారణకు ప్రణాళికలు తయారు చేయ డం, అమలు చేయడం వంటి అంశాలు ఇప్పటికీ అస్పష్టంగానే ఉన్నాయి. నెట్ జీరో లక్ష్యసాధనకు అభివృద్ధి చెందిన దేశాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించిన 100 బిలియన్ డాలర్ల నిధిని ప్రకటనలతో సరి పెట్టకుండా ఆచరణలో చూపాలి. వాతావరణ మార్పులపై గత 27 సదస్సుల్లో కేవలం చర్చలు, తీర్మానాలు చేస్తూ కార్యాచరణలో మాత్రం పూర్తిగా వెనుకబడి ఉన్నాం. ఈ విషయంలో సంపన్న దేశాలే ప్రధానపాత్ర వహించాలి. అమలులో చిత్తశుద్ధి చూపించాలి. ●

# కొత్త పాలనలో విద్యారంగం మెరుగుపడేనా?

అశోక్ ధనావత్

తెలంగాణ స్వరాష్ట్రం అనేక ప్రజా ఉద్యమాల తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అయితే సుమారు పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన కనీస ఎమ్మెల్యేల సంఖ్యను 64 సీట్లతో అత్యధికంగా సీట్లు సాధించిన ఒకే ఒక పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించింది. అయితే అందరికీ కాకపోయినా రాష్ట్రంలో ఉన్న కొంతమందికి ఉన్న సందేహం ఏమిటంటే గత యేడాది బై ఎలక్షన్లలో కనీసం డిపాజిట్ దక్కని పార్టీ, క్షేత్ర స్థాయిలో చెప్పుకోదగ్గ కేడర్ కూడా లేని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో ఏవిధంగా ఒకే ఒకపార్టీ అత్యధిక మెజార్జీ ఎమ్మెల్యే సీట్లను గెలుచుకున్నదనేది.అయితే ఈవిజయానికి కారణం కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకత్వమేకాదు, తెలంగాణ విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్నవారు, పౌర హక్కుల నాయకులు, సంఘాలు,ఇంకా అనేక మంది మేధావులు. అయితే ఎన్నికలలో విజయానికి కారణం ఏమైనప్పటికీ ఎన్నికల హామీల లేక మేనిఫెస్టోలో ఇచ్చిన అనేక హామీలలో ఒకప్రధాన హామీ తెలంగాణలోని మండల పరిధిలో ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పిన హామీ. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం తెలంగాణలోని అన్ని మండలాల్లో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ అనేపేరుతో అత్యంత ఆధునిక ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాయి ప్రమాణాలతో,విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణ రాష్ట్రానికి విద్యారంగంలో కేవలం ఈ తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ మాత్రమేకాకుండా వాళ్లహామీ ప్రకారం చెప్పిన మూతపడ్డ ఆరువేల స్కూళ్లు, రాష్ట్రంలో ఎక్కడైతే ప్రైమరీ పాఠశాలలు లేవో ఆ గ్రామాలలో కనీస ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఇలా చెప్పుకుంటూపోతే వాళ్ల మేనిఫెస్టోలో చెప్పిన హామీలతోపాటు విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొనిరావాలి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇప్పుడే చెప్పడం కష్టం కానీ, వారి ఎన్నికల మేనిఫెస్టోని చదివితే పూర్తిగా కాకున్నా చెప్పుకోదగ్గ అవగాహన, ఆలోచన ఉంది అని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి కనీస సంక్షేమ దృష్టి ఉందని కూడా గ్రహించవచ్చు. అయితే మిగతా విషయాల మాట తర్వాత గాని ముందుగా చర్చించిన తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి ఇప్పుడే ఎందుకు మాట్లాడాలంటే కాంగ్రెస్‌పార్టీ దీన్ని ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన అంశంగా అనేక చర్చల్లో వాళ్ల తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర ప్రధాన నాయకులు అంతేకాకుండా వారి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ కూడా తెలంగాణలో ప్రచారంలో పాల్గొంటున్నప్పుడు పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీన్నిబట్టి కాంగ్రెస్ నాయకత్వం ప్రధానంగా చెప్పిన ఆరు గ్యారంటీలతోపాటు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కట్ట



దం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయాన్ని గ్రహించవచ్చు. తెలంగాణ రాష్ట్ర సమితి 2014 ఎన్నికల హామీలలో భాగంగా కేజీ టు పిజి ఉచిత విద్య, ప్రతిమండల పరిధిలో అందిస్తామని చెప్పారు. అయితే ఆ మాదిరిగానే ఈ మండలస్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం అందులో భాగంగానే కనిపిస్తుంది. ఏదిఏమైనా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలనుకునే ఆలోచన మంచిది. అయితే దానిని ఆచరణలో సాధ్యం చేయడానికి ఎటువంటి మార్గదర్శకాలు ఇప్పటికైతే అందుబాటులో లేవు. అయితే నిజంగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఈ పనిని చేయాలనుకుంటే దీని గురించి ఇప్పటి నుంచే పైలెట్ ప్రాజెక్టు కనీసం మొదలుపెట్టాలి.అంటే మొదటిగా ప్రతిజిల్లాలో ఎక్కడెక్కడ ఈ స్కూల్స్‌ని ప్రయోగాత్మకంగా తీసుకొని రావాలనుకుంటున్నారో ఆ మండలాలను యుద్ధప్రాతిపదికన మొదలు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే నిజానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హామీని అమలు చేయాలంటే వచ్చే విద్యాసంవత్సరం నుంచి మొదలు పెట్టాల్సివస్తుంది. అనగా జూన్ లేదా జులై నెలలో విద్యాసంవత్సరం మొదలవుతుంది. అందుకుగాను కనీసం ఇప్పటినుంచిమొదలు పెడితే యేయే ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ఈ పాఠశాలలను మొదలు పెట్టవచ్చు అనేది ప్రభుత్వం వద్ద ఓ ప్రణాళికఉంటుంది. వచ్చే 2024-25 విద్యాసంవత్సరం అంటే జూన్ లేదా జులై అనుకున్న ప్రభుత్వానికి కనీసం ఆరు నెలలు మాత్రమే సమయం ఉంది. ఈసమయంలో ఏయే మండలాలలో ఈ పాఠశాలలను మొదటి విడతగా నిర్మించాలోఅనేది గుర్తించాలి. అంతేకాకుండా పాఠశాల కట్టడానికి ప్రదేశాన్నికూడా నిర్ణయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలను నిర్మిస్తామంటున్నారు. కాబట్టి ఎటువంటి సౌకర్యాలుంటాయి అనేవి ఈ ప్రభుత్వ మార్గదర్శకాలలో విద్యాశాఖ పూర్తిగా పొందుపరచాలి. ఇంకా మండల పరిధిలో కేవలం ఒకటే పాఠశాల కాబట్టి ఈపాఠశాలలో ప్రవేశం పొందాలంటే ఎటువంటి అర్హతలు ఉండాలనేది విద్యార్థి,వారి తల్లిదండ్రులకు తెలియచేయాలి. ప్రధానోపాధ్యాయులను, టీచర్స్ ఇంకా ఇతర సిబ్బందిని కూడా భర్తీ చేయవలసి ఉంటుంది. దీనితోపాటు అనేక పాలనాపరమైన సమస్యలను కూడా అధిగమించాల్సి ఉంటుంది.ఇది ఇప్పటి నుంచి మొదలుపెట్టకపోతే సమస్య ఎక్కడ వస్తుందంటే 2024-25 విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలలను అందుబాటులోకి తీసుకొనిరాలేరు. దానిని మరింత నిర్లక్ష్యం చేయడం. ఈ ప్రతిష్టాత్మకమైన కాంగ్రెస్‌పార్టీ హామీ కేవలం 2024-25లో ప్రాథమిక పాలనాపరమైన పనులు మొదలు పెడితే అది 2025-26 విద్యాసంవత్సరానికి అక్కడక్కడైనా కొన్ని మండలాలలో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీకి ఈ సమస్య పెద్దగా అనిపించకపోవచ్చు. కానీ ప్రస్తుతానికి తెలంగాణలోఉన్న నిరుద్యోగ సమస్య ప్రత్యేకంగా డిఎస్సీ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలతోపాటు, కొత్తగా ఈ పాఠశాలల్లో కూడా కొంతమేరకు ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించవచ్చు. అంతేకాకుండా కేజి టు పిజి విద్య అని చెప్పి అమలు చేయలేక పోయినా టిఆర్ఎస్‌పార్టీ, ఇప్పుడే అదే మాదిరిగా తీసుకువచ్చిన మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అని ప్రకటించిన కాంగ్రెస్ ఈప్రాజెక్టును వెంటనే మొదలు పెడితే కాస్తో కూస్తో కొంత మెరకైనా విద్యారంగం బాగుపడుతుంది. ●

# ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్చేంజి ప్రారంభం

## సూరత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ




**సూరత్, డిసెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల వ్యాపార కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంప్రారంభించారు. సూరత్ డైమండ్ ఎక్చేంజిగా పేరున్న ఈ కాంప్లెక్స్ ప్రపంచంలోనే అతిపెద్దదయిన అత్యాధునికఅంతర్జాతీయ వజ్రాలు, ఆభరణాల వ్యాపార కేంద్రంగా నిలుస్తోంది. 67 లక్షల చదరపు మీటర్ల వైశాల్యంలో ఈభవనాన్ని నిర్మించారు. సూరత్ నగరానికి సమీపంలోనే ఉన్న ఖాజోడ్‌గ్రామంలో ఈ కాంప్లెక్స్‌ను 35 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో నిర్మించిన ఈభవనం అమెరికా రక్షణరంగ కేంద్రం పెంటగాన్‌కంటే పెద్దది అని అంచనా. డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ నగరంలో ఈభవనం ఉంది. ఈ ప్రాంతం అతిపెద్ద వ్యాపార జిల్లాగా కూడా మారుతోంది. ఎందుకంటే ఇక్కడే గుజరాత్ ఇంటర్నేషనల్‌ఫైనాన్స్ టెక్‌సిటీ లేదా గిఫ్ట్‌సిటీని నిర్మించారు. ప్రధానిమోడీకి అత్యంతప్రతిష్టాత్మకంగా మారిన ఈ కేంద్రం నిర్మాణానికి ప్రధాని ఎంతో చొరవచూపించారు. అంతర్జాతీయ డిజైన్ పోటీల్లో మోర్ఫోజెనిసిస్ సంస్థ ఈ డిజైన్‌ను దక్కించుకుంది. పంచతత్వ ఆలోచనల ఆధారంగా ఐదు మూలాలను ఎంపికచేసుకుని ఈ కేంద్రం నిర్మాణంచేసారు. జాతీయ అంతర్జాతీయ వ్యాపారులకోసం సూరత్ డైమండ్ ఎక్చేంజిలో 4500 వరకూ కార్యాలయాలు ఉంటాయి. ప్రాజెక్టు సిఇఒ మహేష్ గధావి మాట్లాడుతూ కొత్త భవన కాంప్లెక్స్ వేలాది మందికి ఆశ్రయం కల్పిస్తుందని, ప్రయాణాలుచేసేవారికి, కొన్నిసార్లు రోజువారి ముంబయికి వెళ్లివచ్చేవారికి కూడా అనువుగా ఉంటుందని చెప్పారు. రిక్రియేషనల్ జోన్; 20 లక్షలచదరపు అడుగుల పార్కింగ్‌ప్రాంతంతో ఉంది. సూరత్ వజ్రాల వ్యాపారం భారత్; బ్రిటన్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో వాణిజ్యసంబంధాలను కొనసాగిస్తోంది. అరేబియా కోస్తాతీరంలో అతిముఖ్యకేంద్రంగా విరాజిల్లుతోందని మహేష్ చెప్పారు. కంపెనీలచట్టం సెక్షన్ 8 ప్రకారం రిజిష్టరుచేసారు. డైమండ్ ఎక్చేంజిని మరింతగా ప్రోత్సహించేందుకు వీలుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది.



# యుద్ధంతోనే బందీల విడుదల సాధ్యం: నెతన్యాహు

**జెరూసలెం, డిసెంబర్ 17:** హమాస్‌తో యుద్ధ విరమణ గురించి ఇజ్రాయెల్ ఏ మాత్రం ఆలోచించడం లేదు. సంపూర్ణ విజయం సాధించే వరకు యుద్ధాన్ని కొనసాగిస్తామని ఆ దేశ ప్రధాని నెతన్యాహు తెగేసి చెప్పారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బందీలను సురక్షితంగా ఇళ్లకు చేర్చేందుకు తీసుకొంటున్న దౌత్య సైనిక చర్యల తీవ్రతను ఇజ్రాయెల్ ఏ మాత్రం తగ్గించబోదన్నారు. విజయం సాధించడానికి సైనిక పరమైన ఒత్తిడి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. తమ వ్యూహంతో 100 మంది బందీలను సురక్షితంగా వారి వారి నివాసాలకు చేరుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికే బందీల విడుదలపై చర్చలకు పిలుపులు వచ్చాయని నెతన్యాహు తెలిపారు. ఈ చర్చల్లో సైనిక చర్య ఒత్తిడే కీలక పాత్ర పోషిస్తుంది. అదే లేకపోతే చర్చలపై మా పట్టు ఉండదు అని పేర్కొన్నారు. గాజాలో హమాస్‌కు చెందిన 200 స్థావరాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. ఈ క్రమంలో తమ పారాట్రూప్ దళాలు గాజాలోని షిజైయ పట్టణంలో హమాస్ వినియోగిస్తున్న పలు అపార్ట్‌మెంట్లపై దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది.

ఈ సందర్భంగా పలు ఆయుధాలు, సైనిక పరికరాలను స్వాధీనం చేసుకొన్నారు. దక్షిణ గాజాలో హమాస్ కీలకమైన ఆయుధ డంప్‌గా వాడుతున్న ఇంటిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి నిర్వహించింది. ఇజ్రాయెల్‌కు చెందిన 646 బ్రిగేడ్ యూఎన్‌రా సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో ఓ ఆయుధ తయారీ పరికరాలను గుర్తించింది. వీటిని రాకెట్ల తయారీకి వాడుతున్నట్లు గుర్తించారు. ఇదే పాఠశాలలో ఓసొరంగ ద్వారంకూడా ఉండటం గమనార్హం.

# లిబియాలో పడవ మునిగి 60 మందికి పైగా మృతి!



**ట్రిపోలి, డిసెంబర్ 17:** డజన్ల కొద్దీ వలసదారులతో ఐరోపాకు బయలుదేరిన ఓ పడవ లిబియా తీరం వద్ద సముద్రంలో బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 60 మందికిపైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జవారా పట్నం తీరంలో వచ్చిన బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు తెలిపారు. తాజా ఘటన జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితాన్ని ఆశిస్తూ చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి ఐరోపా దేశాలకు వలస వెళుతుంటారు. అలాంటి వారంతా ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల నుంచి యేటా వేలాది మంది ఐరోపాకు వలసపోతున్నారు. వారికి లిబియా ప్రధాన రవాణా కేంద్రంగా మారింది. దశాబ్దాల పాటు పాలించిన నియంత గడాఫీ మరణం తర్వాత ఈ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇక్కడి భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో ఐరోపాకు చేరుకోవాలనుకుంటున్న వారంతా ఈ దేశ తీరం నుంచే బయల్దేరుతున్నారు. ఐఒఎం అధికార ప్రతినిధి చెప్పిన వివరాల ప్రకారం ఈ యేడాదిలోనే ఇప్పటి వరకు దాదాపు 2,250 మంది మరణించినట్లు తెలుస్తోంది.

మరోవైపు మానవ అక్రమ రవాణాదారులకు లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రియా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే వారిని ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వీరిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. అలాగే వీరిపై అత్యాచారం వంటి ఘోరాలు జరుగుతున్నాయి. పైగా దేశాన్ని విడిచి వెళ్లేటప్పుడు వారి వద్ద ఉన్న డబ్బు లాక్కుంటున్నట్లు ఐక్యరాజ్యసమితి నియమించిన అధికారుల బృందం గుర్తించింది.



# అయోధ్యలో ప్రతిష్ట వేళ రద్దీ నివారణపై ట్రస్టు ఫోకస్!

**లక్నో, డిసెంబర్ 17:** రామమందిర ప్రతిష్ట నేపథ్యంలో అయోధ్యలో ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి. 2024 జనవరి 22న జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యికి పైగా రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావద్దని రామ మందిర ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ విజ్ఞప్తి చేశారు. జనవరి 22న అయోధ్యకు వచ్చే బదులు భక్తులు తమ సమీపంలోని మందిరాల్లోనే ప్రత్యేక పూజలు చేయాలని రాయ్ సూచించారు. నగరంలో రద్దీని నివారంచడం కోసమే తాము ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు వచ్చే భక్తుల కోసం సాధారణ భోజనం, నిద్రించడానికి స్థలం, విడిది కేంద్రాల వంటి కనీస వసతులను అందుబాటులో ఉంచేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మందిర నిర్మాణం పూర్తికావడానికి మరో రెండేళ్లు పట్టవచ్చని వివరించారు. పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అయోధ్య ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతోంది.

## పార్లమెంట్‌లో చొరబాటు ఘటన..
# కాల్చేసిన ఫోన్లను గుర్తించిన పోలీసులు



**న్యూఢిల్లీ / జైపూర్, డిసెంబరు 17:** పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన ఘటనలో ఆరుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న లలిత్‌ఝా, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ధ్వంసంచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం ఉదయం కాలిపోయిన ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనానంతరం లలిత్ ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు పారిపోయి ఆ తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం విదితమే.

పార్లమెంట్‌లో అలజడి తర్వాత లలిత్ ఝా రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా త్రిశాంగ్య అనే గ్రామానికి వెళ్లాడు. అక్కడే ఓ చిన్న హోటల్‌లో బస చేసిన తన స్నేహితుడు మహేశ్ కుమావత్‌ను కలిశాడు. తర్వాత ఇద్దరుకలిసి పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనలకు పాల్పడిన నలుగురి ఫోన్లతో పాటు మరికొన్ని ఆధారాలను కాల్చేశారు. ఘటనకు ముందు నలుగురినుంచి ఫోన్లు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో లలిత్‌తెలిపాడు. మహేశ్ కుమావత్ బస చేసిన హోటల్‌కు దగ్గర్లో కాలిపోయిన ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

గత బుధవారం మనోరంజన్, సాగర్‌శర్మ అనే ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభ చాంబర్‌లోకి దూకగా.. నీలమ్, అమోల్ షిండే అనే మరో ఇద్దరు పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ ఘటన మొత్తాన్ని లలిత్ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో వాటిని వైరల్ చేయాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన తన మిత్రుడు సౌరవ్ చక్రవర్తికి పాంపాడు. అనంతరం రాజస్థాన్ వెళ్లి ఆధారాలను ధ్వంసం చేసి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

# లోక్‌సభ సంఘటన మూలాలను రాబట్టాల్సిందే

## భద్రతా వైఫల్యం సంఘటనపై స్పందించిన ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై ప్రధానిమోడీ స్పందించారు. ఈ సంఘటన అత్యంత తీవ్రమైనదని, లోతుల్లోకి వెళ్లి విచారణ చేయాల్సిన అవసరం ఉందని, ఎవరి ప్రమేయం ఉందన్నది బయటికి రావాలని ఈ సంఘటనపై చర్చఅనవసరమని పేర్కొన్నారు. భద్రతా వైఫల్యం సంఘటనలో పోలీసులు ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు విచారణచేస్తున్నాయని, లోక్‌సభ స్పీకర్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని, తెరవెనుక ఏ శక్తులు ఉన్నాయన్నది బయటికి రావాలని, వారి లక్ష్యాలు ఏమిటన్నది కూడా తెలియాలని మోడీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై చర్చలు కొనసాగించడం అనవసరమని సమగ్ర విచారణ అవసరమని అన్నారు. బుధవారం లోక్‌సభ సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూసుకురావడం వెనువెంటనే గ్యాస్ గొట్టాలను విడుదలచేసి పసుపురంగు గ్యాస్‌ను విడుదలచేసిన సంఘటన తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. వెనువెంటనే ఎంపిలు ఆగంతకుడిని పట్టుకుని భద్రతా సిబ్బందికిఅప్పగించారు. అలాగే పార్లమెంటు బయట మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గురుగ్రామ్‌లో ఒకరిని, హార్యానాలో ఒకరిని అరెస్టులుచేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై విపక్షాలు పట్టుబట్టాయి. అయితే పట్టుబడిన ఆగంతకులు మాత్రంమణిపూర్‌లో హింస,నిరుద్యోగం, రైతుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలనిరోధక చట్టం, ఉగ్రవాద వ్యతిరేక చట్టం, ఐపిసిలోని వివిధ సెక్షన్లకింద వారిపై కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ప్రధానమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ సంఘటనపై నోరువిప్పాలని పట్టుబట్టిన విపక్షాలకు ప్రధానిమోడీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చర్చ అనవసరమని, సంఘటనకు తెరవెనుక మూలాలు రాబట్టాలని అందరూ సహకరించాలనికోరారు.

## సార్వత్రిక ఎన్నికల కార్యాచరణకోసం
# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ


**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** సార్వత్రిక ఎన్నికలకు వ్యూహరచన, కార్యాచరణనురూపొందించేందుకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఈనెల 21వ తేదీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నది. బిజెపిని గద్దెదించేవిధంగా క్షేత్ర స్థాయినుంచి ప్రచారానికి కార్యాచరణను రూపొందించేందుకు వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చలు జరపుతారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈసమావేశానికిముందు 19వ తేదీ ఇండియా కూటమి పార్టీల సమావేశం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. ఈసమావేశం కేవలం సీట్ల పంపకాలు, ప్రచారంపైనే ఉంటుంది. అలాగే రెండో విడత భారత్‌జోడో యాత్రను 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే నిర్వహిస్తారని కూడా వినవస్తోంది. నిరుద్యోగం పెరుగుదల, ధరల పెరుగుదలపైనే ఎక్కువగా కాంగ్రెస్ యాత్ర కొనసాగుతుంది. తూర్పునుంచి పశ్చిమ రాష్ట్రాలమీదుగా జరిగే యాత్ర హైబ్రిడ్ మోడ్‌లో ఉంటుంది. యాత్రకు సంబంధించి ఈ సమావేశంలో కూడా తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికిముందుగానే ఇండియా కూటమి పార్టీలు 19వ తేదీ మధ్యాహ్నంమూడు గంటలకు సమావేశం అవుతాయి. కీలక అజెండా ఈ సమావేశంలో కేవలం పార్టీలమధ్య సీట్ల పంపకం మాత్రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పార్టీలన్నీ ఉమ్మడిగానే ప్రచార ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించాయి.

# పూజారిని చంపి కళ్లు పెకలించిన దుండగులు

**గోపాల్‌గంజ్, డిసెంబరు 17:** బీహార్‌లోని గోపాల్ గంజ్ జిల్లాలో ఒక పూజారిని కాల్చి చంపడంతో పాటు ఆతని కళ్లనుసైతం పెకలించిన సంఘటన గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. ముందురోజు రాత్రి సమీపంలోని ముళ్లపొదలనుంచి ఆతని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆతని ప్రైవేటు భాగాలపైనా తీవ్ర స్థాయి గాయాలయినట్లు తెలిపారు. 32 ఏళ్ల మనోజ్‌కుమార్ పూజారిగా కొనసాగుతున్నాడు. సోమవారం రాత్రినుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు తెలిపారు. పూజారి శరీరం బయట పడగానే గ్రామంలో ఘర్షణలు లేచాయి. పోలీసులు నిర్లక్ష్యం వల్లనే ఈసంఘటన జరిగిందని స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.

# కేరళలో కొవిడ్ కొత్త వేరియంట్ ఉధృతి


## దక్షిణాది రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆందోళన



**తిరువనంతపురం, డిసెంబరు 17:** కరోనా మహమ్మారి దాదాపుగా అంతరించిపోయిందనుకుంటున్న తరుణంలో ఇపుడిపుడే కొత్తకొత్త వేరియంట్లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో మరోసారి కొవిడ్‌కేసుల్లో పెరుగుదల కనిపిస్తోంది. కేరళలో కొత్త వేరియంట్‌కూడా నమోదయింది. కేరళలో వెలుగుచూసిన ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ తొలిసారి అమెరికాలో గుర్తించగాప్రస్తుతం చైనాలో భారీగా కరోనా కేసులు నమోదుకావడానికి కారణం అయింది. అయితే మనదేశంలో మాత్రం తొలిసారి ఈ జెన్‌వన్ వేరియంట్‌ను గుర్తించారు. జెన్‌వన్ సబ్ వేరియంట్‌ను బిఎ2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ మొదటిసారిగా సెప్టెంబరులో అమెరికాలో గుర్తించారు. ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ కేరళలో వెలుగులోకి రావడంతో దక్షిణాదిరాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనగా ఉంది. కొవిడ్‌సబ్ వేరియంట్ జెఎన్‌వన్‌ను ఈనెల 8వ తేదీ కేరళలో గుర్తించారు. 79 ఏళ్ల మహిళలో లక్షణాలు కనిపించడంతో ఆమె శాంపిళ్లతీసి ల్యాబ్‌కు పంపించి పరీక్షించగా కొత్తవేరియంట్ బయటపడింది. ఈవేరియంట్ వేగంగా వ్యాప్తిచెందడంతో పాటు మనుషుల రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నదని వైద్యులు తెలిపారు. గతంలో సింగపూర్‌లో కూడా జెఎన్‌వన్ వేరియంట్ కేసును గుర్తించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తిలో కూడా ఈవేరియంట్ బయటపడింది. తర్వాత దేశంలో ఎక్కడా వెలుగులోకి రాలేదు. తాజాగా కేరళలో వెలుగుచూడటంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వెంటనే అప్రమత్తం అయింది. కొవిడ్ వేరియంట్ బిఎ.2.86కు ఉపవేరియంట్‌గా జెఎన్‌వన్‌ను చెపుతున్నారు. ఇప్పటివరకూ ఆసుపత్రిలో చేరడంకానీ, తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం కానీ కేసులురాలేదని ఇన్సాకాగ్‌ఛీఫ్ ఎన్‌కె అరోరా తెలిపారు. ఇదిలా ఉంటే ఏడునెలల తర్వాత భారత్‌లో కొవిడ్‌కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఈ జెఎన్‌వన్ కూడా విస్తృతం అవుతోంది.

# పార్టీ ఓటమిని ఊహించలేదు

## కాంగ్రెస్ నేత చిదంబరం



**కోల్‌కతా, డిసెంబర్ 17:** చత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ఊహించలేదని ఆ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది పార్టీకి ఆందోళనకర అంశమన్నారు. ప్రతి ఎన్నికకు తుది సమరంవలె భావిస్తూ బిజెపి పోరాడుతోందని, ఈ విషయాన్ని విపక్షాలు గ్రహించాలని సూచించారు. ఒక ఇంటర్వ్యూలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విజయం సాధించడంబిజెపిలో ఉత్సాహం నింపింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరాజయం మాత్రం ఊహించలేదు. ఇది పార్టీకి ఆందోళన కలిగించే అంశం. ఈ బలహీనతను అగ్రనాయకత్వం పరిష్క రిస్తుందని విశ్వసిస్తున్నాను అని చిదంబరం పేర్కొ న్నారు. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ లోనూ పార్టీ ఓటు బ్యాంకు మాత్రం చెక్కుచెదరలేద న్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఇది 45 శాతానికి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఎదు ర్కొనే వ్యూహరచనకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా డిసెంబర్ 21న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానున్నట్లు ఆపార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరగనుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలతో పాటు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు సీట్ల పంపకమే ప్రధాన అజెండాగా విపక్షాల కూటమి ఇండియా నాలుగోసారి సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది.

## వచ్చే మేనెల నుంచే అయోధ్యలో
# కొత్త మసీదు నిర్మాణం

**లక్నో, డిసెంబరు 17:** అయోధ్యలో నిర్మించ తలపెట్టిన కొత్త మసీదు వచ్చే ఏడాది మేనెల నుంచి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తుందని తెలుస్తోంది. అయోధ్యలోని రామమందిర ట్రస్టు మసీదు స్థానంలో కొత్త మందిరం నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇండో ఇస్లామిక్ కల్చురల్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కొతనత మసీదును అయోధ్యలోని ధన్నిపూర్‌లో నిర్మించనున్నారు. అంతేకాకుండా విభిన్న రాష్ట్రాలు, దేశాల్లో ఇన్‌ఛార్జిలను నియమించి ఫిబ్రవరినుంచి నిధుల సమీకరణకు ఉపక్రమించనున్నారు. శతాబ్దకాలం క్రితంనాటి మసీదు స్థానంలోనే సుప్రీంకోర్టు తీర్పుతో అక్కడ రామమందిరం నిర్మాణం జరుగుతోంది. అంతేకాకుండా అయోధ్యలోనే మరొక ప్రాంతంలో ప్రత్యామ్నా యంగా మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించా లని కూడా ఆదేశించింది. ఇండో ఇస్లామిక్ ఫౌండేషన్ చీఫ్‌ట్రస్టీ జుఫార్ ఫరూఖీ మాట్లాడుతూ మసీదు తుదివిడత డిజైన్ ఫిబ్రవరి మధ్యస్తం నాటికిసిద్ధం అవుతుందని, పాలనాపరమైన ఆమో దానికి పంపిస్తామని, ఫిబ్రవరిలోనే సైట్ ఆఫీసును కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేస్తామని చెప్పారు. అన్నీ పూర్తిచేసి వచ్చే మేనెలనుంచి మసీదునిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహ్మద్ బిన్ అబ్దుల్లా అయోధ్య మసీదు నిర్మాణంలో జాప్యానికి కారణం డిజైన్‌లో పలు మార్పులు సవరణలు తీసుకురావడమేనని చెప్పారు. ముందుగా అనుకున్నట్లు 15 వేల చదరపు అడుగులు కాకుండా 40 వేల చదరపు అడుగుల్లో ఈ మసీదును నిర్మించాలని నిర్ణయించామన్నారు.

ఐఐసిఎఫ్ అంతకుముందు డిజైన్‌కాకుండా మరింత గొప్ప డిజైన్‌ను ప్రతిపాదించిందని చెప్పారు. అవసరమైతే క్రౌడ్ ఫండింగ్‌కు కూడా వెళవచ్చని ఫరూఖీ చెప్పారు. ఇప్పటికే మసీదుకు సంబంధించిన మాప్ మొత్తం భవనాలు, మసీదుతో కూడిన మ్యాప్‌లను అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీకి 2021లోనే పంపించామని, ఈ ఏడాది మార్చిలో ఆమోదం తెలిపిందన్నారు.

# ప్రచారంలో వివేక్ దూకుడు

## ఆరు రోజుల్లో 42 ఈవెంట్లు



**వాషింగ్టన్, డిసెంబర్ 17:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఆరు రోజుల్లో ఏకంగా 42 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు యూఎస్ఎ టుడే సంస్థ వెల్లడించింది. వచ్చే వారం కూడా 38 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఆయన మిగిలిన వారి కంటే చాలా ముందున్నట్లు పేర్కొంది. ప్రచారంలో అంత ఉత్సాహంగా ఎలా పాల్గొంటున్నారన్న ప్రశ్నకు స్పందించిన వివేక్ తన సభలకు వస్తున్న ప్రజల నుంచే ప్రేరణ పొందుతున్నట్లు తెలిపారు. నా ప్రచార కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రజలను చూస్తుంటే ఎంతో శక్తి లభిస్తోంది. దేశం పట్ల వారికున్న శ్రద్ధే నన్ను ప్రోత్సహిస్తోంది. సామాజిక మాధ్యమాలు, టెలివిజన్ ప్రసారాలతో కూడా ఈ స్థాయి ప్రచారం అసాధ్యం. విరాళాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం కంటే పిజ్జా అవుట్‌లెట్లలో ప్రజలతో సంభాషించడం మేలని భావిస్తున్నా. మనం ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రజలతో మమేకం కావడానికి ఇదే సరైన మార్గం. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నా ఎన్నికపై పూర్తి విశ్వాసం ఉంది అని వివేక్ తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అయిదుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వారిలో భారతీయ అమెరికన్లు వివేక్ రామస్వామి, నిక్కీహేలీతోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డీశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ కూడా పోటీలో ఉన్నారు.

# సైనికీకరణ అంశాల్లో విప్లవాత్మక మార్పులు

## ఆకాశమే హద్దుగా యువఅధికారులు ఎదగాలి

## గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు



రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నుంచి స్వోర్డ్ ఆఫ్ ఆనర్‌ను అందుకుంటున్న ఫ్లయింగ్ ఆఫీసర్ అతుల్‌ప్రకాశ్

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 17, ప్రభాత వార్త:** వినూత్న ఆవిష్కరణలు సాంప్రదా యాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటూనే దేశరక్షణ వ్యవస్థ బలోపేతానికి యువ అధికారులు కృతనిశ్చయంతో విధులు నిర్వహించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. 213 మంది ఫ్లైట్ క్యాడెట్‌లు ఆరు నెలలు శిక్షణను పూర్తి చేసుకోగా వారిలో 25 మంది మహిళలు, భారతీయ నౌకా దళానికి చెందిన 8 మంది, కోస్ట్‌గార్డ్ నుంచి 9 మంది స్నేహపూర్వక దేశాలకు చెందిన ఇద్దరు ఉన్నారు. గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో పాల్గొన్న యువ అధికారులకు ముఖ్యఅతిధి వింగ్స్, స్ట్రైప్‌ను ప్రదానం చేశారు. అంతకుముందు పెరేడ్‌ను రాజ్‌నాథ్‌సింగ్ పర్యవేక్షించారు. రక్షణ దళాల సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని యువ అధికారులను రాజ్‌నాథ్‌సింగ్ ప్రధాన ఉపన్యాసంలో కోరారు. సైనికీకరణకు సంబంధించి అంశాలులో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని తెలిపారు. నూతన ఆవిష్కరణలు ద్వారా సైనిక పరమైన సవాళ్లను అధికమించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. సాంప్రదాయం, ఆవిష్కరణలు మధ్య సమతుల్యత అవసరమని పేర్కొన్నారు. వినూత్నమైన ఆలోచనలు ఆదర్శవాదాన్ని ఎన్నటికి కోల్పోవద్దని తెలిపారు. నిరంతరం శ్రమిస్తూనే నీలా కాశం అంతఎత్తుకు యువఅధికారులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. త్రివిధ దళాలు దేశ రక్షణ వ్యవస్థను పటిష్ట పరచడం కోసం చేసిన త్యాగాలు నేటి తరం యువతకు ఆదర్శంగా ఉన్నాయన్నారు.

అంతకు ముందు రక్షణ మంత్రిని ఎయిర్ స్టాఫ్ ఆఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పెరేడ్ ప్రాంగణం వద్ద స్వాగతం పలికారు. శిక్షణా కాలంలో విశేష ప్రతిభ కనపరిచిన గ్రాడ్యుయేట్‌లకు రక్షణ మంత్రి ట్రోఫీలు బహుమతులు అందించారు. ఫ్లయింగ్ బ్రాంచ్ నందు ఉత్తముడిగా నిలిచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ అతుల్ ప్రకాశ్ రాష్ట్రపతి ఫలకం, స్వోర్డ్ ఆఫ్ హానర్, గ్రౌండ్ డ్యూటీ బ్రాంచ్‌కు అమరీందర్ జీత్ సింగ్ రాష్ట్రపతి పతకాన్ని అందుకున్నారు.

**అలరించిన ఆకాశ విన్యాసాలు**

గ్రాడ్యుయేషన్ పెరేడ్ సందర్భంగా నిర్వహించిన ఆకాశ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భారతీయ వాయుసేనలో ప్రధాన యుద్ధ విమానంగా ఉన్న సుఖోయ్30 ఎంకెఐ, సూర్యకిరణ్ ఎయిరోబెటిక్ టీమ్, ఆకాంశ గంగ పారాట్రూపర్లు, ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేతక్, పిలాటిస్, హాక్, కిరణ్ హెలికాప్టర్, ట్రైనింగ్ విమానాలు వాయు విన్యాసాలులో పాలు పంచుకున్నాయి. పెరేడ్ ప్రారంభంలో ఆకాశ గంగ పారాట్రూపర్లు రెండు వేలు అడుగులు ఎత్తు నుంచి నిర్దేశిత ప్రదేశంలో కచ్చితత్వంతో ల్యాండ్ అవడం ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది. ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ఆకట్టుకున్నాయి. ఇరవై మంది బృంద సభ్యులు నిర్వహించిన ప్రదర్శన వారి అకుంఠిత దీక్షా నైపుణ్యాలకు వేదికగా ఆకాడమి నిలించింది. సారంగ్ హెలికాప్టర్ బృందం నీలాకాశంలో చేసిన అద్భుతమైన విన్యాసాలు అబ్బుర పరిచాయి. ప్రపంచ ప్రఖ్యాత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఎయిరోబెట్ టీమ్ పరేడ్‌కు ప్రత్యేకతను తెచ్చింది. ఆకాశంలో వివిధ ఆకృతులను ఆవిష్కరించడం ప్రమాద అంచులు వరకు వచ్చి రెప్పపాటులో తప్పించుకోవడం పైలట్‌ల శిక్షణకు మచ్చుతునకగా నిలుస్తుంది.

# ప్రజలకు రోజూ అందుబాటులో ఉంటా

## అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ బాధ్యతల స్వీకారం



ఆదివారం సచివాలయంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** ప్రజలకు ప్రతినిత్యం అందు బాటులో ఉంటాననీ, సిబ్బంది, అధికారులు నిజాయితీగా పని చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపునకు అందరూ కార్యసాధకులుగా పని చేయాలని సూచించారు. ఆదివారం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. వన్య ప్రాణుల దాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచే ఫైల్‌పై తొలి సంతకం చేశారు. వివిధ కార్యక్రమాలు, ఉత్సవాలకు ఏనుగులను ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకునేందుకు అనుమతి ఇస్తూ మరో ఫైల్‌పై సంతకం చేశారు. అనంతరం అటవీ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం ద్వారా ఇప్పటి వరకు పచ్చదనం పెంపు, వచ్చే ఏడాది లక్ష్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ, దేవాదాయ శాఖల్లో ప్రస్తుత సిబ్బంది, కొత్తగా నియామకాలకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. జట్టుగా పనిచేసి లక్ష్యాలను సాదిద్దామనీ, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు కోసం అందరం కార్యసాధకులుగా పనిచేయాలని సూచించారు. త్వరలోనే శాఖల వారీగా పూర్తి స్థాయి సమీక్షలు చేపడతామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# సింగరేణి ఎన్నికలపై నేడు హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయాలని దాఖలైన పిటిషన్ పై సోమవారం హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ నెల 27 న ఎన్నికలు జరపాలని నోటిఫికేషన్ జారీ అయిన విషయం తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పడినందున పోలింగ్ సిబ్బంది, కేంద్రాల ఏర్పాటుకు కొంత సమయం అవసరమని, అందుకే ఎన్నికలు వాయిదా వేయాలని తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వమే పిటిషనర్ కావడంతో కోర్టు ఉత్తర్వులు ఎలా ఉంటాయన్న విషయం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో కార్మిక సంఘాలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నాయి. విచారణ సందర్భంగా ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైనందున జోక్యం చేసుకోలేమని కోర్టు చెబుతుందా ? ఎన్నికలు వాయిదా వేస్తుందా? అనే విషయం సోమవారం జరిగే విచారణలో తేలనుంది. వాస్తవంగా 2017లోనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాల్సి ఉంది. పలు కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. అక్టోబర్‌లోనే ఎన్నికలు జరగాల్సి ఉండగా శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఈ నెల 27 కి వాయిదా పడ్డాయి. ఈ సారి ఎన్నికలు వాయిదా కోరుతూ సర్కారే కోర్టును ఆశ్రయించింది.

# 21న కలెక్టర్లతో సిఎం రేవంత్ కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** ఈ నెల 21న కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత జరుగుతున్న తొలి కాన్ఫరెన్స్ ఇదే. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్లంతా సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. భూ రికార్డుల్లో ముడిపడిన సమస్యలతోపాటు... కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అంతే కాకుండా కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి వంటి పథకాల అమలుపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# 30న జాతీయ లోక్‌అదాలత్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** వాయిదా పడిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 30న శనివారం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 9న నిర్వహించాల్సి ఉండగా వాయిదా పడింది. పెండింగ్ కేసులు పరిష్కరించుకోదల్చిన వారు హైకోర్టు న్యాయసేవల సంస్థ కార్యాయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. తిరిగి 30న జరగనున్న లోక్ అదాలత్‌కు కార్మిక వివాదాలు, జరిమానా విధించదగ్గ క్రిమినల్ కేసులు, వివాహవివాదాలు (విడాకులు తప్ప), భూసేకరణ కేసులు, సర్వీస్‌కు సంబంధించిన కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని హైకోర్టు లీగల్ సర్విసెస్ అథారిటీ కార్యదర్శి సర్క్యులర్ జారీ చేశారు.

# యాసంగి పంటకు సాగునీరందేలా చర్యలు తీసుకోండి

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా రైతంగానికి యాసంగి పంటకు నీళ్ల అందించాలని అందుకు అవసరమైన నీటిని మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్‌కి నీటిని పంపుచేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజ నాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెలుతున్నట్లు చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు భూములకు రంగనాయకసాగర్ ద్వారా సాగునీరు అందజేశామన్నారు. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్ లో లేక రైతాంగం ఆందోళనకు గురవుతన్నట్లు లేఖలో పేర్కొన్నారు.

రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని వెంటనే మిడ్ మానేరు నుంచి 1.50 టిఎంసి నీటిని రంగనాయక సాగర్‌కు వచ్చేవిధంగా పంపింగ్ చేయాలని లేఖ ద్వారా మనవి చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతున్నాం

## ఆటోడ్రైవర్ల రాష్ట్రవ్యాప్త ఆందోళన

## జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్ల పాలిట శాపంగా మారింది. ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కారణంగా మహిళలు ఎవరూ గతంలో మాదిరిగా ఆటోలను ఆశ్రయించడం లేదు. దీంతో ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు.

ఎన్నో ఏళ్లుగా ఆటోలనే నమ్ముకుని జీవిస్తున్న తాము జీవనోపాధి కోల్పోయామనీ, ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఎక్కువగా ఆటో ఎక్కుతారనీ, ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంతో రోజుకు రూ.200 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకానికి తాము ఎలాంటి వ్యతిరేకం కాదనీ, ఈ స్కీంతో నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రతీ ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.15 వేలు జీవన భృతి కల్పించాలన్నారు. అలాగే, ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలులోకి తీసుకు రావాలని కోరారు. ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలం నిర్మాణం కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి రుణాలు తీసుకుని ఆటోలు కొనుగోలు చేశామనీ, ఇప్పుడు ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యంతో నెలవారీ లోన్లు ఎలా చెల్లించాలని ప్రశ్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకానికి తాము వ్యతిరేకం కాదనీ, ఆ పథకం కారణంగా నష్టపోతున్న తమను ఆదుకోవాలని మాత్రమే తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆటో డ్రైవర్లు స్పష్టం చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసి సమస్యలు పరిష్కారం

## టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని టీఎస్‌ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వికారాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలకులు ఆర్టీసీని భ్రష్టు పట్టించి కార్మికులకు అన్నిరకాలుగా అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ మేరకు ఆయని క్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అసెంబ్లీలో ఆర్టీసీ ఉద్యోగుల కలలు సాకారం చేయడానికి పరిగి ఎమ్మెల్యే డా.టి.మోహన్ రెడ్డి చర్చకు తీసుకుని మాట్లాడటం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆర్టీసీ ఉద్యోగులు ఎంతో కృషి చేశారనీ, సీఎం రేవంత్ రెడ్డి తమకు మేలు చేస్తారన్న విశ్వాసంతో వారంతా ఉన్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని సీఎం ప్రకటించడం హర్షణీయమన్నారు. అదే విధంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ చార్జి తీసుకున్న వెంటనే సమస్యలు పరిష్కరి స్తామని చెప్పడాన్ని ప్రతీ ఆర్టీసీ ఉద్యోగి స్వాగతిం చాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఆర్టీసీ ఉద్యోగులకు మంచి రోజులు రానున్నాయని ఈ సందర్భంగా హన్మంతు ముదిరాజ్ పేర్కొన్నారు.



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఎంపిటిసిల సంఘం ప్రతినిధులు

# నిధులు, విధులు అధికారం లేక ఇక్కట్లు

## మా సమస్యలు చెప్పుకునేందుకు సమయం ఇవ్వండి

## మంత్రి సీతక్కకు రాష్ట్ర ఎంపిటిసి సంఘం వినతి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** అనేక సంవత్సరాలుగా నిధులు, విధులు, అధికారాలు లేక గ్రామాల్లో సమస్యలను ఎదుర్కొంటున్నామని, తమ సమస్యలను చెప్పుకునేందుకు సమయమివ్వాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం కోరింది. ఆదివారం రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ నేతృత్వంలో ప్రతినిధి బృందం మంత్రిని కలిసి అభినందించింది. కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు లేక గ్రామాల్లో తెలెత్తుకోలేని పరిస్థితి నెలకొంద న్నారు. అలాగే గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీటు కేటాయింపు, స్కూళ్లలో జెండా ఎగురవేసి అవకాశం ఎంపీటీసీలు కేటాయిం చాలన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తప్పకుండా సభ్యులతో చర్చిస్తానని, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, ఉపాధ్యక్షుడు మాణిక్యరెడ్డి, కార్యవర్గసభ్యులు గడ్డ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రజలకు రుణపడి ఉంటా

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి న్యాయం

## మంత్రి శ్రీధర్‌బాబుకు మంథనిలో ఘనస్వాగతం

**మంథని - ప్రభాతవార్త:** తనపైన తన కుటుంబంపైన నమ్మకంతో తనను 5వసారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గం ప్రజలను తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలన్నింటిని నెరవవేర్చే విధంగా పనిచేస్తానని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా మంథని కి వచ్చిన సందర్భంగా ఆయనకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంథని నియోజకవవర్గం ప్రారంభం గొల్లపల్లి నుండి మంథని వరకు కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మంథని మండలంలోని అక్కెపల్లి నుండి కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబును భారీ కాన్వాయి ద్వారా మోటర్‌సైకిళ్లతో ర్యాలీగా మంథనికి తీసుకువచ్చారు. మంథపట్టణంలోని పెట్రోల్‌బంక్ నుండి పట్టణంలోని గాంధీచౌక్ వరకు వేలాది మంది కార్యకర్తలు ఆయనకు భారీ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన అంబేడ్కర్ చౌరస్తాలో కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు.

మంథని నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని వారు తనపైన తన కుటుంబం పైన చూపిన అభిమానాన్ని మరువలేమన్నారు. తనకు మంథని నియోజకవర్గం ప్రజలకు సేవ చేసుకునే అవకాశం 5వ సారి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అధికార పార్టీవారు చేసిన విధంగా కాం గ్రెస్ నాయకులు కార్యకర ్తలు వ్యవహారించరని ప్రజల అభిమానాన్ని చూరగోనే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఉంటాడన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు పూర్తిగా సహాకరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాం గ్రెస్‌పార్టీ చెప్పిన ఆరుగ్యారెంటీ పథకాల్లో కా ం గ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు పథకాలను



మోటర్‌సైకిళ్లతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

అమలు చేసిందన్నారు. అదేవిధంగా కాం గ్రెస్ పార్టీ చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో గతంలోలాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మపాలన ఉంటుందన్నారు. ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామిలను అన్నింటిని నెరవేరుస్తామన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గమునకు మంచి రోజులు వస్తాయని అయన అన్నారు. తన ఎన్నికకు సహాకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల అద్యక్షుడు అయిలి ప్రసాద్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఎఐఎస్ఎఫ్ ఇన్‌ఛార్జిగా అశోక్ స్టాలిన్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌చార్జిగా తెలంగాణకు చెందిన నద్దునూరి అశోక్ స్టాలిన్‌ను నియమిస్తూ ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అశోక్‌స్టాలిన్ ప్రస్తుతం ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ఈ నెల 16, 17 తేదిల్లో ముంబైలోని భూపేష్‌గుప్తా భవన్‌లో జరిగిన సంఘం జాతీయ సమితి సమావేశాల్లో రెండు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు స్టాలిన్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా నియమించిన జాతీయ కౌన్సిల్‌కు సహకరించిన తెలంగాణ రాష్ట్ర సమితికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా మరిన్ని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించే విధంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సమితులను పటిష్టంగా తయారు చేయడంతోపాటు దేశంలో ఏఐఎస్ఎఫ్‌ను బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అశోక్ స్టాలిన్ నియామకం పట్ల ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు.

# సిఎంతో చర్చించి న్యాయం జరిగేలా చూడండి

## టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్‌కు రివర్షన్ ఇంజినీర్లు వినతి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** టిఎస్ ట్రాన్స్‌కో, జెన్‌కోలో వెనక్కి తీసుకున్న ఇంజనీర్ల ప్రమోషన్లను పునరుద్ధరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర విద్యుత్ శాఖ రివర్షన్ ఇంజనీర్ల జేఏసీ టిజెఎస్ అధ్యక్షులు కోదండరాంను కోరింది. ఈ మేరకు ఆదివారం కోదండరాం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అంద జేసింది. ఈ సందర్బంగా ఇంజనీర్లు తమ గోడును వినిపిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, కొన్నాళ్లుకు సంస్థలోని 166 మంది ఇంజనీర్లకు సిఇ, ఎస్ఈ, డిఈ, ఎడిఈలుగా పదోన్నతి కల్పించారన్నారు. 6 నుంచి 8 నెలలు పాటు ఆ పదవుల్లో పని చేశాక ఇచ్చిన పదోన్నతులను వెనక్కి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరగటంతో అవమానంతో సామాజికంగా మానసికంగా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో తమ ఆంధోళనను గుర్తించిన గత సిఎండి ప్రభాకర్‌రావు గత సెప్టెంబరు నెల 30వ తేదీన తిరిగి ప్రమోషన్ ఇస్తామని టిఎస్ ట్రాన్స్‌కో, జెన్‌క్‌లోని అసోసియేషన్లు (టిఈఈఏ, టిఎస్పీఈఏ) సమక్షంలో అక్టోబరు 6వ తేదీ వరకు అమలు చేస్తామని ఒప్పుకోవటం జరిగిందన్నారు. అయితే ఇదే సమయంలో ఎలక్షన్ కోడ్ రావటం, సిఎండి రాజీనామా చేయటంతో తమ పరిస్థితి మొదటికి వచ్చిందన్నారు. కావున తమ ఆవేదనను గుర్తించి తమకు తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రివర్షన్ ఇంజనీర్లు బాలాజీ, రాథోడ్, సేరేష్ బాబు, ప్రవీణ్‌కుమార్, కిరణ్, గిరిబాబు, శ్రీఇనివాసులు, నరోత్తమ్‌లు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పివిపై హరీశ్‌రావు ప్రేమ ఆశ్చర్యకరం

## కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్ చేసింది బిఆర్ఎస్సే

## కెఎల్‌ఐపి అక్రమాలపై విచారణకు సిఎం రేవంత్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహారావు కాంగ్రెస్ వాది అని అలాంటి వ్యక్తిపై మాజీమంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రేమ వలకపోసి మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి అన్నారు.

ఆదివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ పివి సిఎంగా, పిఎంగా పనిచేశారని ఆయన ఏ పదవి చేపట్టిన ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. పివి అంతమయాత్ర హైదరాబాద్‌లో చేపట్టాలని కుటుంబ సభ్యులే కోరారని, అన్ని లాంఛనాలతో గౌరవ వందనాలతో చేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతల విమర్శలు చేయడం బాధకరమని అన్నారు. ఉద్యమ పార్టీ అని చెప్పుకేన బిఆర్ఎస్ నేతలు ఏపి అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా మౌనంగా వున్నారని జీవన్‌రెడ్డి విమర్శించారు. భద్రచలానికి చెందిన ఏడు మండలాలు కోల్పోయామని, స్వార్థ పూరిత రాజకీయాల కోసం ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఈ విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. సీలేరు పవర్ ప్రాజెక్టు కోల్పోవడానికి కెసిఆర్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్టీపిసి ద్వారా నాలుగువేల మెగావాట్లా విద్యుత్ పొందే హక్కు వుందని అన్నారు. 2600 మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆరోపించారు. ఐటిఐఆర్ తేవడంలో విఫలమయ్యారు. విభజన చట్టం హక్కు లను సాధించడంలో ఫెయిలయ్యారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్‌గా చేసిందే బిఆర్ఎస్ అని, కాళేశ్వరం అవినీతి బయట పెడుతున్నామన్నారు. కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్ అక్రమాలపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఒక శుభ పరిణామం అని జీవన్‌రెడ్డి అన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



## సిఎం రేవంత్‌కు అలంపూర్ ఆలయ అర్చక బృందం అమ్మవారి ఆశీర్వచనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** అలంపూర్ జోగులాంబ సమేత బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు,అర్చక బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అమ్మవారి ఆశీర్వచనం అందించారు. హైదరాబాద్‌లోని సిఎం నివాసంలో ఆదివారం అలంపూర్ అర్చక బృందం కలుసుకుంది. ముందుగా వేద పండితులు సిఎంకు ఆశీర్వదించి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం వారు సిఎంతో మాట్లాడుతూ... అలంపూర్ ఆలయ అభివృద్ధికి చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన రేవంత్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ‘మహా జాతర’ పనుల్లో అలసత్వం వద్దు

### పనులు ప్రారంభిస్తే నిధులు అవే వస్తాయి

### గతంలోలా నిర్లక్ష్యంచేస్తే ఉపేక్షించేది ఉండదు

### ములుగు నుండి ఇద్దరు కలెక్టర్లు, ఐటిడిఎ పిఒ పరిశీలన

### శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర ఇంకా నెలనే ఉంది .. పనులుఇంకా ప్రారంభించకపోతే ఏమిటని ఆయా శాఖల అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రోజులు దగ్గర పడుతున్నాయి. ఇంకా పనుల వైపు చూడకపోతే ఎలా ఉంటుంది. నిధులు అవే వస్తాయి. నిధులను తేవడం నా బాధ్యత ఉంటుంది. టెండర్‌లు పిలిచి పనులు ప్రారంభించమని తెలియదా మీకు అని అన్నారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో ఉన్నారు కదా .. ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. ప్రతి డిపార్టుమెంట్‌లో సీనియర్ అధికారులు ప్రతి సారీ జాతరలో పనులు చేస్తున్నారు. ఇంకా మీకు చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా .. ఇకనైనా టెండర్‌లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గతంలో వలెనే పనులు ఆలస్యం చేస్తే బాగుండదు. జిల్లా ఉన్నతాధికారులు గమనించాల్సి ఉంది. మంత్రులు, ఎంపీ, కలెక్టర్‌లు పనులపై సమీక్షలు నిర్వహిస్తుంటారు. శ్రద్ధ పెట్టి చేస్తే బాగానే ఉంటుంది అని మంత్రి సీతక్క అన్నారు. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన జరిగిన జాతరపై సమీక్షా సమావేశం హడావుడిగా జరిగింది.

**జాతర వైభవంగా జరగాలని దిశానిర్దేశం**

ఈ సారి వచ్చే ఏడాది నిర్వహించే మహాజాతర అంగరంగవైభవంగా జరగాలని మంత్రి సీతక్క అన్నారు. శిశుసంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖల బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా మేడారాన్ని సందర్శించారు. ఆయా శాఖలతో మాట్లాడుతూ .. ఫిబ్రవరిలో జరిగే మహాజాతర అత్యంత వైభవంగా నాలుగు రోజుల పాటు నిర్వహించాలని, పనులు కూడా అదేవిధంగా ఉండాలన్నారు. పనులపై ఎక్కడ రాజీపడేదే లేదన్నారు. అధికారుల్లో కొత్తవారు లేనందున సీనియర్ అధికారులే అయినందున పనులు పటిష్టంగా చేయాలన్నారు.

**జిల్లా ప్రగతి సీతక్కదే**

**బాధ్యత: మహబూబాబాద్ ఎంపి కవిత**



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న ఎంపి కవిత

మహబూబాబాద్, ములుగు జిల్లాల ప్రగతి శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్కదేనని ఎంపీ కవిత అన్నారు. ఆదివారం మేడారాన్ని సందర్శించి సీతక్కతో పాటు ఆయా శాఖల అధికారులతో జాతరపై నిర్వహించిన సమీక్షకు హాజరయ్యారు. మంత్రి సీతక్కకు శాలువాతో సన్మానించారు. అనంతరం కవిత మాట్లాడుతూ .. జిల్లాకు మంత్రి అయినందున అభివృద్ధి చేసే బాధ్యత మీదేనన్నారు. గతంలో ఏదో జరిగిందని, అందుకే జిల్లాలు వెనుకబడి పోయాయన్నారు. సీతక్క చురుకైన ఎమ్మెల్యే అయినందున ప్రభుత్వం మంత్రి పదవి బాధ్యతలు చేపట్టాలని, ఇక అభివృద్ధి పనులు చేయడం తన వంతు బాధ్యతగా మిగిలిందన్నారు.

## ఐడీ కార్డుంటేనే ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

### లేదంటే రూ.500 జరిమానా

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పథకం ప్రవేశపెట్టిన వారం రోజులు మహిళలకు ఎలాంటి షరతులు లేకుండానే ఉచిత ప్రయాణానికి అనుమతించారు.

తాజాగా, గత కొద్ది రోజులుగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్‌ను జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐడీ కార్డును టీఎస్‌ఆర్టీసీ తప్పనిసరి చేసింది.

స్థానికత ధృవీకరణ కోసం ఆధార్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు వంటి గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ప్రయాణ సమయంలో మహిళలు వెంట తీసుకు రావాలని స్పష్టం చేసింది. బస్సు కండక్టర్ అడిగిన వెంటనే ఏదో ఒక కార్డు చూపించాలనీ, అప్పుడే జీరో టికెట్ జారీ చేస్తారని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. లేదంటే డబ్బులు పెట్టి టికెట్ తీసుకోవాల్సిందేననీ స్పష్టం చేశారు.

ఎలాంటి ఐడీ కార్డులు లేకుండా ఉచితంగా ప్రయాణించే మహిళలకు రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన రోజే మహిళలు స్థానికతను ధృవీకరించే ఏదో ఒక కార్డును వెంట తీసుకుని రావాలని సూచించింది. ఇపుడు ఆ నిబంధనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్ ప్రకటించారు.

## మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై పారదర్శక విచారణ

### త్వరలో కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు

### ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌తో మంత్రి ఉత్తమ్ సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటు, అన్నారం బ్యారేజికి బుంగపడిన అంశాలపై పారదర్శకంగా విచారణ జరపడానికి త్వరలోనే కమిటీని వేస్తామని తెలంగాణ నీటి పారుదల, ఆహార, పౌరసరఫరాల మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదివారం తెలంగాణ ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి మురళీధర్‌తో మంత్రి ఉత్తమ్ సమావేశమయ్యారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో ప్రతి వర్షకాలం జలమయం అవుతున్న మంచిర్యాల పట్టణంతోపాటు ఇరత ప్రాంతాలను కూడా పరిహారం, పునరావాసం పథకంలోకి తీసుకొచ్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంకు హాజరైన చెన్నూరు ఎమ్మెల్యే జి .వివేకానంద్ మాట్లాడుతూ కాళేశ్వరం బ్యాక్‌వాటర్ కారణంగా ముంపుకు గురవుతున్న మంచిర్యాల పట్టణంతో పాటు అనేక ప్రాంతాలను గతంలో ప్రభుత్వం గుర్తించలేదని అక్కడి ప్రజలకు పునరావాసం పరిహారం అందిచలేదని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

మేడిగడ్డ బ్యారేజి మరమ్మతులు చేయడంలో ఎల్ అండ్ టి సంస్థ వెనుకడువేయడంపై కూడా సమీక్షను నిర్వహిం చారు. గత ప్రభుత్వం వలే ప్రాజెక్టులపై వివక్ష ఉండదని ప్రాధాన్యత క్రమంలో అన్ని ప్రాజెక్టు లను పూర్తిచేస్తామని దానికి అనుగుణంగా నిర్మా ణంలో వున్న ప్రాజెక్టుల దశలు వాటికి కావాల్సిన నిధులు అంచనాలు వేయాలని ఆయన మురళీ ధర్‌ను ఆదేశించారు. ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు పూర్తి అయితే గ్రావిటిద్వారా నీటిని తరలిం చేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

## సిపిఎస్ రద్దు చేయనున్న కాంగ్రెస్ సర్కార్‌కు ధన్యవాదాలు

### ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే సీపీఎస్ రద్దుపై నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించినందుకు రేవంత్ రెడ్డి సర్కార్‌కు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగి నరేష్ గౌడ్‌లు దన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల భావి జీవితంకు భరోసానిస్తూ వారి సామాజిక భద్రతను కల్గించుట తమ బాధ్యతగా బావించిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పాత పెన్షన్ విధానంను పునరుద్దరణకి కట్టుబడి ఉన్నట్టు అసెంబ్లీలో ప్రకటించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో 2 లక్షల సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలుపు తున్నట్టు ప్రకటించారు. సీపీఎస్ త్వరలోనే జరుగుతుందన్న ఆశాబావాన్ని స్థితప్రజ్ఞ వ్యక్తం చేశారు.

## గిరిజన ’వర్సిటీకి స్థలపరిశీలన

### ములుగులో పర్యటించిన హైదరాబాద్ సెంట్రల్ ’వర్సిటీ బృందం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన సమ్మక్క, సారక్క గిరిజన విశ్వవిద్యాలయాని ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదిక అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారుల బృందం రాష్ట్రంలోని ములుగులో గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాలు, తాత్కాలిక తరగతుల నిర్వహణకు కావాల్సిన భవనాలను పరిశీంచారు. ములుగు గట్టమ్మ వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 350 ఎకరాల స్థలాన్ని సందర్శించారు. అనంతరం గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి తాత్కాలికంగా తరగతుల నిర్వహణ నిమిత్తం సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని జాకారం వైటీసీని కూడా పరిశీలించారు. ఈ బృందంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ దేవేశ్ నిగమ్, వైస్ ఛాన్సలర్ బీజేరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ అభివషేక్ కుమార్ ఉన్నారు.

## బిగ్‌బాస్ సీజన్-7 విన్నర్ ‘రైతుబిడ్డ’ పల్లవి ప్రశాంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** మూడు నెలలకు పైగా తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉర్రూతలూగించిన బిగ్ బాస్ సీజన్-7 టైటిల్‌ను ‘రైతుబిడ్డ’ పల్లవి ప్రశాంత్ కైవసం చేసుకున్నాడు. ఆదివారంనాడు ఎంతో ఉత్సాహభరితంగా సాగిన గ్రాండ్ ఫినాలే చివర్లో బిగ్ బాస్ ఇంట్లో మిగిలిన ఇద్దరు కంటెస్టెంట్లు పల్లవి ప్రశాంత్,అమర్ దీప్ చౌదరిలను హోస్ట్ నాగార్జున స్టేజిపైకి తీసుకువచ్చారు.

అనంతరం పల్లవి ప్రశాంత్ విజేత అంటూ అనౌన్స్ చేశారు. అమర్‌దీప్ చౌదరిని రన్నరప్‌గా ప్రకటించారు. బిగ్ బాస్ సీజన్-7 విన్నర హోదాలో పల్లవి ప్రశాంత్ రూ.35లక్షల ప్రైజ్ మనీ అందించారు. దీంతో పాటే మారుతి సుజికి బ్రెజా కారు, జోయాలుక్కాస్ నుంచి రూ.15లక్షల గిఫ్ట్ వోచర్ కూడా లభించాయి. టైటిల్ గెలిచిన అనంతరం పల్లవి ప్రశాంత్ మాట్లాడుతూ తాను ముందు చెప్పినట్లుగా తాను గెలిచిన ప్రైజ్ మనీలో ప్రతి పైసా కష్టాల్లో ఉన్న రైతులకు ఇస్తానని వేదిక పైనుంచి ప్రకటించాడు. ఇక కారును తన తండ్రికి ఇస్తానని,తల్లికి నెక్లెస్ ఇస్తానని తెలిపాడు.

## సమాచార శాఖ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

### నేషనల్ పెన్షనర్స్ డే వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ నేషనల్ పెన్షనర్స్ డే సందర్భంగా ఆదివారం సమాచార, పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం తెలంగాణ టూరిజం ప్లాజాలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కమిషనర్ బీపీ ఆచార్య, మాజీ డైరక్టర్ కిస్మత్ కుమార్, ప్రమోద రావు, సత్యారావు, మాజీ సీఐఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. 75 సంవత్సరాలు పూర్తి చేసిన విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సీఐఈ రమేష్ కుమార్ యూఎస్‌ఏ మాట్లాడుతూ పూర్తిగా ఆర్థిక సహాయ, సహకారాలు అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా లాల్కోట వీరప్ప రాసిన అమృతవాక్కులు- నిత్య సత్యాలు కవితా సంపుటిని ఆవిష్కరించడం జరిగింది. కిస్మత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఐఈ విజయభాస్కర్ రెడ్డి, మాజీ డీడీ రీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువలు దిగజార్చిన మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి విమర్శ

**హైదరాబాద్, డిసెంబరు 17,ప్రభాతవార్త:** అసెంబ్లీలో మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు ప్రజాస్వామ్య విలువలను దిగజార్చే విధంగా ప్రవర్తించారు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్షనేతలు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ సంపూర్ణంగా చర్చలో పాల్గొనాలని హితవు చెప్పారు. మొదటి రోజునే ప్రతిపక్ష నాయకులు ఎదురుదాడికి దిగడం ఏడాదిలో ప్రభుత్వం పడిపోతుందని బిఆర్‌ఎస్ నాయకులు పిల్లిశాపాలు పెట్టడం చూస్తే ప్రభుత్వం పోయి వారు ఎంత బాధపడుతున్నారో అద్దంపడుతోన్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పదిరోజుల్లోనే విప్లవాత్మక మార్పులు తేవడంతో బిఆర్‌ఎస్ నేతలు జీర్ణించుకోవడంలేదు. ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చినాం ఇనుపకంచెలు తొలగించాం తొలి రోజుననే వికలాంగురాలికి ఉద్యోగం ఇచ్చాం.ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు పరిచాం, ప్రభుత్వ పట్ల మంచి పేరు వస్తుండటంతో వారు ఓర్వలేకపోతున్నారని ఆవేదన చెందారు. బిఆర్‌ఎస్ ప్రజలు ఇంకా అధికారంలో వున్నామనే భ్రమల్లో వున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మిర్చికి వైరస్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మిర్చి పంట తెగుళ్ల బారిన పడింది. అకాల వర్షాలతో వైరస్ సోకింది. దీనికి తోడు ఆకుముడత తెగులు కూడా వ్యాపించడంతో ఈ ఏడాది పెట్టుబడి కూడా వచ్చేటట్లు కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కలు బాగా ఏపుగా పెరిగినా పూత, కాత బాగా వచ్చే సమయంలో వైరస్ సోకి ఆకులు ముడుచుకు పోయి, పసుపు రంగులోకి మారుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఆ తర్వాత కాపు ఆగిపోవడం, మొక్క ఎండిపోవడం జరుగుతోందని అంటున్నారు. వైరస్ సోకిన మొక్కల కాయలు పూర్తిగా ముదరక ముందే గిడస బారడం, పండుబారి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వివిధ రకాల పురుగు మందులు తెచ్చిచల్లినా ప్రభావం కనిపించడం లేదని అంటున్నారు. సాధారణంగా ఒక పంటలో 3, 4 దఫాలుగా మిర్చిని తెంపు తారు. మొదటి రెండు దఫాలు వచ్చిన పంట దిగుబడితో ఖర్చులు పోను మిగిలిన రెండు దఫాలు ఏరినపంట లాభంగా రైతులకు మిగులుతుంది.

## మద్రాస్ హైవేపై రోడ్డుప్రమాదం

### ముగ్గురు మంగపేట వాసులు మృతి

**మంగపేట, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన తలారి సుబ్బయ్య నాయుడు(47), నర్రా సాంబ శివరావు(49), నిమ్మ రాజు(59) ఆదివారం తమిళనాడులోని దిండిగల్ జిల్లా మద్రాస్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాధంలో కారు అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న కల్వర్టును వేగంగా ఢీ కొట్టడంతో కమలాపురం గ్రామానికి చెందిన ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానిక వైద్యశాలకు తరలించినట్లు సమాచారం.

అయ్యప్పమాల వేసుకుని శనివారంరాత్రి శబరిమలలో మొక్కులు చెల్లించుకుని, దైవ దర్శనం చేసుకుని అనంతరం తిరిగి తిరుమలకు వచ్చి మాల తీయడానికి వస్తున్న క్రమంలో తమిళనాడులోని దిండిగల్ జిల్లాకు వచ్చిన క్రమంలో ఆదివారం మధ్యాహ్నం 2గంటల సమయంలో భోజనం చేసిన వెళ్ళుతున్న క్రమంలో మాద్రాస్ హైవే ప్రక్కనే ఉన్న కల్వర్టును అయ్యప్ప స్వాములు ఉన్న కారు వేగంగా ఢీ కొట్టడంతో కారులో ఉన్న వారు చెల్లా చెదురుగా రోడ్డు మీద విగత జీవుల్లా పడ్డారు కమలాపురం గ్రామానికి చెందిన తలారి సుబ్బయ్య నాయుడు, నర్రా సాంబశివరావు, నిమ్మరాజు వీరు ముగ్గురూ సంఘటనా స్థలంలోనే అక్కడిక్కనే మృతి చెందారు.

దానిలో ఉన్న ఇదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు కూనూరు అజయ్‌కి చేయి విరగ్గా, జరుపుల రాముకి రెండు కాళ్ళు, చెయి విరిగింది వారి ఇద్దరినీ అక్కడే స్థానిక వైద్యశాలలో చేర్పించారు. మృతులకు నేడు పోస్టుమార్టం చేసిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించ నున్నారు. ఈవిషయం గ్రామంలో తెలియడంతో కమలాపురంలో విషాదచాయలు అలముకున్నాయి.

## ఫిబ్రవరిలోగా అదనపు వంతెన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

### తక్షణమే పనులను ప్రారంభించాలని ఆదేశం

### నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారాల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని, వేగవంతం చేయాలని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణమే పనులను ప్రారంభించాలని తెలిపారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదికారులను సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుండి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడు సార్లు తొలగించినప్పటికి మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు. 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని, అప్పటి నుండి అప్పటి వరకు పనులు జరుగుతూనే ఉ న్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఇంకా జాప్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు.

**సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి**

భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెంటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఐటీసీ విశ్రాంతి భవనంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు, భద్రాచలం అభివృద్ధికి బీపీఎల్ ద్వారా సీఎస్‌ఆర్ నిధులు కేటాయింపు, సీతమ్మసాగర్,, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు మంజూరు, భూ సేకరణ, పోడు సమస్య, జిల్లాలో శాంతి భద్రతలు పరిస్థితులు, ఆంధ్రలో కలిసిన 5 గ్రామపంచాయతీలు తిరిగి తెలంగాణ విలీన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఎస్పీ డా.వినీత్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. భద్రాద్రి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు వాటి పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదికలు రూపొందించాలని తెలిపారు. జిల్లాకు సంబంధించి శాంతి భద్రతలు, రెవెన్యూ, గోదావరి, ఇసుక రవాణా, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనలను ఈ సీజన్‌లో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు.



జింఖానా మైదనాంలో జరిగిన శ్రీవీరభద్ర వీధిపళ్లెం మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

## శరణు ఘోషతో మార్మోగిన జింఖానా మైదానం

### ముగిసిన భద్రకాళీసమేత వీరభద్రస్వామి వీధిపల్లెం కళ్యాణ మహోత్సవం

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 17, ప్రభాతవార్త :**సికింద్రాబాద్ జింఖానా మైదానంలో ఆదివారం చివరి రోజు వీరబద్ర గణుల అశ్శరభ శరభ నినాదాలతో మార్మోగిపోయింది. శ్రీబద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆరాధ్య జనసేనా వాహిని ట్రస్ట్ ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్‌లో జరుగుతున్న శ్రీ వీరభద్ర స్వామి వీధి పళ్లెం మహోత్సవం చివరి రోజుకు చేరుకున్న నేపధ్యంలో ఆదివారం ఉదయం మహాపూర్ణాహుతి, కలసోధ్వాసన ,వేదా శ్రీ 108బాలవేద కుమారులతో వేదవాక్కు వేద స్వస్తి సహస్ర లింగార్చన చేసారు.సాయంత్రం కురవి దేవస్థానం వారిచే శ్రీ బద్రకాళీ సమేత శ్రీవీరబద్ర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా శ్రీకాశీనాధుని మల్లిఖార్జున శర్మ పర్యవేక్షణలో అనంతలక్ష్మి,బంగారయ్యశర్మ,వ్యాఖ్యానంతో ముగిసింది.సత్తెనపల్లి కళాకారుల బృందం శివ పార్వతుల శ్రీబద్రకాళీ సమేత శ్రీవీరబద్ర స్వామి గణపతి వేషాల్లో అశ్శరభ శరభ,ఘోషణలు చేస్తూ తలపై కనురెప్పలు నోటికి జ్వాలా శూలాలు గుచ్చుకుని చేతిలో కత్తితో డప్పులు మంగళ వాయిద్యాలతో వీధిపళ్లెం ఊరేగింపు నిర్వహించారు.జంట నగరాల నుంచి వచ్చిన అనేక మంది భక్తులు జై వీరభద్ర జై జై వీరభద్ర అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తాడికొండ విజయ్ కుమార్,కార్యదరిశ ఇవటూరి కైలాష్ ,సుధాకర్ గుప్తా,దుర్గా ప్రసాద్,ఆకాశవాణీ విశ్రాంత వ్యాఖ్యాత మడిపల్లి దక్షిణా మూర్తి తదితరులు పాల్గొన్నారు.యజ్ఞ పర్యవేక్షకులు కాశీనాధుని మల్లిఖార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 'బిగ్‌బాస్' విజేత పల్లవి ప్రశాంత్




ఎంతో ఉత్కంఠ రేపిన తెలుగు బిగ్‌బాస్ సీజన్-7 విజేత ఆదివారం రాత్రి ముగింపు పలి కింది.. ఈ సీజన్ విజేతగా రైతుబిడ్డ, యూట్యూబర్ పల్లవి ప్రశాంత్ నిలిచారు.. ప్రేక్షకుల నుంచి అధికంగా ఓట్లు సంపాదించిన ఆయన బిగ్‌బాస్-7 టైటిల్‌ను సొంతం చేసుకున్నారని ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించిన అక్కినేని నాగార్జున ప్రకటించారు.. కాగా చివరిదాకా నటుడు అమర్ దీప్, పల్లవి ప్రశాంత్ మధ్య ఒకింత తీవ్ర పోటీనెలకొంది. ఇదిలా ఉండగా 'ఉల్టా-పుల్టా' అంటూ ఈఏడాది సెప్టెంబర్ 3న ప్రారంభమైన బిగ్‌బాస్ సీజన్-7 ఇప్పటిదాకా 105 రోజులపాటు సాగింది. తొలిరోజున 14మంది, 35వ రోజున మరో అయిదుగురు హౌస్‌లోకి వెళ్లారు. తుదిగా టాప్-6లో ఫైన లిస్టులుగా అమర్‌దీప్, అర్జున్, ప్రశాంత్, ప్రియాంకం, శివాజీ, యావర్ నిలిచిన సంగతి విదితమే. అయితే టైటిల్‌ను పశాంత్ దక్కించుకున్నారు.

# 'మిస్టర్ బచ్చన్.. నామ్‌తో సునా హోగా'...

మాస్ మహారాజా రవితేజ, బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని.. హిందీలో అనర్గళంగా మాట్లాడగలరు. తన కొన్ని సినిమాల్లో బిగ్‌బిని అనుకరిస్తూ అలరించారు.. అసలు విషయానికొస్తే.. బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్‌తో రవితేజ చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు మిస్టర్ బచ్చన్ అనేపవర్‌ఫుల్ టైటిల్ ఖరారుచేశారు.. టైటిల్‌పోస్టర్‌లో రవితేజ అమితాబ్ బచ్చన్ ఫోజునుఅనుకరిస్తున్నట్టు అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.. రవితేజ పాతస్కూటర్‌పై షేడ్స్‌తో స్టైల్‌గా కూర్చుని కన్పిస్తున్నారు.. అతని వెనుక నటరాజ్ థియేటర్, అమితాబ్ బచ్చన్ ఇమేజ్ కన్పించింది..



అతను సినిమా లవరా? సినిమాలో అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమానా? బిగ్‌బి-నామ్‌తో సునా హోగా.. అనే పాపుల్ డైలాగ్ ఈ సినిమా ట్యాగ్‌లైన్‌గా ఉంది.. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై



టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. పనోరమా స్టూడి యోస్, టి.సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని అందిసు న్నాయి... మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తు న్నారు. ఆదివారం యూనిట్ అతిథుల సమక్షంలో ఈచిత్రం గ్రాండ్ లాంచ్ అయ్యింది. హీరో రవితేజ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచి భట్ల, రఘురామకృష్ణరాజు స్క్రిప్టును దర్శకుడు హరీష్ శంకర్‌కు అందించారు. తొలి సన్నివేశానికి కుమార్ మంగత్ పాఠక్ క్లాప్ ఇచ్చారు. కె.రఘు రామ కృష్ణ, టివి భరత్ కలిసి కెమెరా స్విచ్ఛా న్ చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహిం చారు.. తొలిషాట్‌కు 'మిస్టర్ బచ్చన్.. నామ్‌తో సునా హోగా' డైలాగ్‌ను రవితేజ చెప్పారు.

# 'సర్కారు నౌకరి' లిరికల్ సాంగ్



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'సర్కారు నౌకరి'... ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. సర్కారు నౌక.. సినిమా న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్లలో ఘనంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. తాజాగా ఈసినిమా నుంచి ' నీ పసుపు పాదాలే..' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. 'నీ పసుపు పాదాలే' పాటకు శాండిల్య పీసపాటి బ్యూటిఫుల్ ట్యూన్ కంపోజ్ చేసి కీర్తనతో కలిసి పాడారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు.. 'నీ పసుపు పాదాలే తగిలి గడప పూసెనా.. నీ ఎరుపు సిగ్గులోన్ల ఎలిగి మెరిసినా.. కంచు మట్టె సప్పులోన్ల ఇళ్లే కళ్ల.. తెరిసి సూసినా..అంటూ నవ వధువు అత్తింట్లో అడుగుపెట్టిన సంతోషకరమైనప సందర్భంలో సాగుతుందీపాట.. కథలోభాగంగా ఈ పాటను పిక్చరైజ్ చేసినట్టు తెలుస్తోంది..

# భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'భగీర'

'ఉగ్రం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీతో సెన్సేషన్ క్రియేట్ చేసిన రోరింగ్ స్టార్ శ్రీమురళి తాజా యాక్షన్ థ్రిల్లర్ 'భగీర'.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలేఫిల్మ్స్ బ్యానర్‌పై డాక్టర్ సూరి దర్శకత్వంలో విజయ్ కిరగందూర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. కెజిఎఫ్ ఫ్రాంచైజీ కాంతార్, సలార్ వంటి భారీ ఫ్రాంచైజీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న హోంబలే ఫిలిమ్స్ సంస్థ భగీర చిత్రాన్ని



రూపొందిస్తోంది... భగీర టీజర్‌ను గమ నిస్తే లోకంలో అన్యాయం పెరిగినపుడు న్యాయం జరిగినపుడు ఓ హీరో వస్తాడని చెప్పేలా ఉంది.. శ్రీమురళి పవర్‌ఫుల్ పాత్రలో మెప్పించబోతున్నారు.. ఎస్ఎస్ఇ ఫేమ్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈమూవీలో వెర్సటైల్ ఆర్టిస్ట్ ప్రకాష్‌రాజ్ కీలకపాత్రలో కన్పించ నున్నా రు.. యంగ్ మ్యూజికల్ సెన్సేషనల్ అజనీష్ లోకనాధ్ ఈసినిమాకు సంగీత సారథ్యం వహిస్తున్నారు.. పాన్‌ఇండియా రేంజ్‌లో భగీర చిత్రాన్ని వచ్చే ఏడాదిలో విడుదల చేయటానికి హోంబలే ఫిల్మ్స్ సన్నాహాలు చేస్తోంది.. శ్రీమురళి సినిమాను సరికొత్తగా ఆవిష్కరిస్తున్న ఈసినిమాపై టీజర్ అంచనాలు నెక్స్ లెవల్‌కు తీసు కెళ్లింది.. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

vaartha.com



లేటెస్ట్ ఫొటో షూట్: రకుల్‌ప్రీత్ సింగ్

# 'సోదరా' నుంచి 'పిల్ల పిల్ల' సాంగ్

సంపూర్ణేష్‌బాబు, సంజోష్, ప్రాచీ బంపాల్, ఆరతి గుప్తా హీరోహీరోయిన్లుగా మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో వస్తున్న సినిమా సోదరా... క్యాన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, మాంక్ ఫిలిమ్స్‌పై చంద్ర చగంలా నిర్మాతగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ సాంగ్ అన్నంటే దోస్తీ సోదరా.. మంచి సక్సెస్ అందుకోగా, ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సింగిల్ 'పిల్లా.. పిల్లా' సాంగ్‌ను విడుదల చేశారు.. ఇంతకుముందు విడుదలైన 'అన్నంటే



దోస్తే సోదరా..' సాంగ్ అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని తెలిపితే,, ఇపుడు రిలీజ్ అయిన 'పిల్ల పిల్ల..' సాంగ్ ఒక ఫ్రెష్ ఫీల్‌తో మంచి లవ్ రొమాంటిక్ సాంగ్‌గా ఉంది... ఈ సాంగ్‌లో సంపూర్ణేష్‌బాబు లుక్స్ చాలా కొత్తగా ఉన్నాయి... నన్ను చూసి నావే పిల్ల నా కలలే నిజమయ్యేలా .అంటూ సాంగ్ సెకండ్ సింగిల్ చాలా బావుంది...

# 'హను-మాన్' ట్రైలర్ డేట్ ఫిక్స్

టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో , తేజ సజ్జ ప్రధానపాత్రలో నటించిన సూపర్ హీరో మూవీ 'హను-మాన్'.. ఈచిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చే ఏడాది జనవరి నెలలో విడుదల కానుంది.. ఈ చిత్రం నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు ఇప్పటికే ప్రేక్షకుల నుంచి సూపర్ స్పందన వచ్చింది. అయితే మేకర్స్ ఈసినిమా ట్రైలర్‌ను డిసెంబర్ 19న రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.. అయితే ఈ ట్రైలర్‌కు టైమ్ ఫిక్స్ చేశారు. డిసెంబర్ 19న ఉదయం 11.07 గంటలకు రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. అమృత అయ్యర్, వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలిమెంట్స్

కింగ్ నాగార్జున అక్కినేని మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రానున్న సంక్రాంతి పండక్కి తెలుగు ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఫస్ట్-టైమర్ విజయ్ బిన్నీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమాలో యాక్షన్, రొమాన్స్‌తోపాటు ఫ్రెండ్‌షిప్ కోర్ ఎలిమెంట్.. ఈచిత్రానికి సంబందించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. ప్రధాన నటీనటులను పరిచయంచేసి, మొదటి సింగిల్‌ను విడుదలచేసిన తర్వాత, ఇపుడు మేజర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. ఇటీవల విడుదలైన గ్లింప్స్ నాగార్జున, అల్లరి నరేష్‌ల స్నేహాన్ని ఎలివేట్ చేయగా, టీజర్ సినిమాలోని అన్ని ఇతర లేయర్స్‌ను పరిచయం చేసింది..నాగార్జున గురించి ఆషికా రంగనాద్, అల్లరి నరేష్ మధ్య జరిగిన ఆసక్తికరమైన సంభాషణతో టీజర్ స్టార్ అయ్యింది.. కింగ్ నాగార్జున మామిడి తోట ఫైట్ యాక్షన్ సీక్వెన్స్‌తో పవర్‌ఫుల్ ఎంట్రీ ఇచ్చారు... నాగ్, ఆషికా పదేళ్లుగా



మాట్లాడుకోరు.. కానీ కళ్లతో కమ్యూనికేట్ చేసుకుంటారు. యంగ్ ఏజ్‌లో వీరిద్దరి ప్రేమ, నాగ్ తన స్నేహితులైన అల్లరి నరేష్, రాజ్‌తరణ్‌తో స్నేహం చాలా అద్భుతంగా టీజర్‌లోచూపించారు.. ముఖ్యం గా టీజర్ చివరి సగం మాస్ స్టఫ్ , యాక్షన్ సీక్వెన్‌న గూస్‌బంప్స్ తెచ్చింది. అన్ని కోణాలను అద్భుతంగా ప్రజెంట్ చేసిన టీజర్.. ఇది పర్ఫెక్ట్ సంక్రాంతి ట్రీట్‌ను ప్రామిస్ చేస్తోంది. ప్రతి సీక్వెన్స్‌ను విజయ్ బిన్నీ ఎక్స్ట్రార్డనరీగా తీర్చిదిద్దారు.. రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలి మెం ట్స్‌ను పర్ఫెక్ట్‌గా ప్రజెంట్ చేశారు. నాగార్జున తన అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్‌తో అలరిం చారు. నాగార్జున గోదావరి యాస చాలా బాగుంది.. ఆషికతో అతని కెమిస్ట్రీ అలరించింది.. నాగ్, నరేష్, రాజ్‌తరుణ్ స్నేహ మరొక ప్రధాన ఆకర్షణ. శ్రీనివాసా సిల్వర్ స్రీనకన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# హృదయాన్ని ఆకట్టుకునే మూవీ కోసం రెడీ అవ్వండి

కింగ్‌ఖాన్ షారుక్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ 'డంకీ'. డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు పీక్స్‌చేరుకున్నాయి.. ఇప్పటికీ డంకీ సినిమా నుంచి విడుదలైన సాంగ్స్, ట్రైలర్‌తో డైరెక్టర్ ప్రేక్షకులకు హృదయాలను హత్తుకునే ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నారని స్పష్టమైంది. సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఫ్యాన్స్ , ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం డంకీ అడ్వాన్స్‌డ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి... దీంతో సినిమాపై తమకున్న అభిమానాన్ని ప్రేక్షకులు చూపిస్తున్నారు. మనదేశంలోనేకాదు, ఓవరసీస్‌లోనూ డంకీ అడ్వాన్స్డ బుకింగ్స్‌లో టికెట్స్ చకచకా బుక్ అవుతున్నాయి.. ఈ ఏడాది షారూక్ వర్సెస్ షారూక్ అనేలా తన రికార్డులను తనే తిరగరాసుకుంటున్నారు షారక్‌ఖాన్.. డంకీ చిత్రంలో టాలెంటెడ్



ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారని మేకర్స్ తెలిపారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరీఖాన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్‌కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈచిత్రానికి రచయితలు.. ఈచిత్రం క్రిస్మస్ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ కానుంది.

# బ్రేక్ ఈవెన్ సాధించిన 'హాయ్ నాన్న'

నాచులర్ స్టార్ నాని తన కెరీరలో మరో సాలిడ్ హిట్‌ను అందుకునానరు. శౌర్యున్ దర్శకత్వం లో తెరకెక్కిన ఫీల్‌గుడ్‌మూవీ హాయ్ నాన్న.. బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. ఈచిత్రం 10 రోజుల్లో బ్రేక్ ఈవెన్ సాధించినట్టు మేకర్స్ తెలిపారు. నాని




కెరీర్‌లో మరో హిట్ రావటం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో లేడీ లీడ్‌రోల్‌లో నటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో బేబీ కియారా కీలకపాత్రలో నటించింది... యుఎస్‌లో కూడ మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది.. హృదయం మూవీ ఫేమ్ హేషమ్ అబ్దుల వహాబ్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.. లాంగ్ రన్‌లో మరింత వసూళ్ల ను రాబట్టే అవకాశాలు ఉన్నాయని మేకర్స్ తెలిపారు.

## తిరుప్పావై 2 వ పాశురం



**వైయత్తు వాళ్వీర్ కాళ్! నాముమ్ నమ్‌పావైక్కు
శెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో, పాఱ్కడలుళ్
పైయత్తుయిన్ఱపరమనడిపాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి
మైయిట్టెళుతోమ్ మలరిట్టు నాముడియోమ్
శెయ్యాదన శయ్యోమ్ తీక్కుఱళై చ్చెన్నోదోమ్,
ఐయముమ్ పిచ్చైయు మాన్దనైయుమ్ కైకాట్టి,
ఉయ్యుమాఱెణ్ణి యుకన్దేలో రెమ్బావామ్.**

**భావం:** ఈ లోకములో ఆనందం అనుభవింపదలచిన గోపికలారా! ఈ వ్రతమునకు చేయవలసిన కార్యక్రమములను వివరంగా వినండి. పాలసముద్రంలో నిదురించు చున్న పరాత్పరుని పాదముల గురించి మెల్లగా పాడుదాం. తెల్ల వారుఝాముననే స్నానము చేసి, కన్నులను కాటుకతో అలంకరిం చక పూలను తలలో ముడవక, ఇతరులకు, బాధలు కలిగించు మాటలు అనక జ్ఞానులు తృప్తి పొందు వరకు భిక్షను ఇచ్చి, జీవించు విధానమును అలవాటు చేసుకొందము. ఇదంతా విని మీరు ఆనందిం చాలని నా కోరిక అని గోపిక ఇతర గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** మంచి చెడుల విషయం తెలుసుకొనే జ్ఞానం.

## పొడవాటి జుట్టుతో 'గిన్నిస్' రికార్డు..



'జుట్టుతోనే అమ్మాయిల అందం ఇనుమడిస్తుందం'టోంది ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్మితా శ్రీవాస్తవ. ఈ ఆలోచనతోనే టీనేజ్ దశ నుంచే తన జుట్టును పెంచుతూ పోయిన ఆమె.. తన పొడవాటి జుట్టుతో తాజాగాగిన్నస్‌బుక్‌లో చోటు సంపాదించింది. ప్రస్తుతం జీవించి ఉన్న వారిలోనే అత్యంత పొడవైన కురులు కలిగిన మహిళగా ప్రపంచ రికార్డు సృష్టించిన ఆమె జుట్టు పొడవెంతో తెలుసా? 7 అడుగుల 9 అంగుళాలు. మని. ఇంత పొడవైన జుట్టును స్మిత ఎలా సంరక్షించుకుంటున్నారు? సలు జుట్టు పెంచుకోవాలన్న ఆలోచన తనకెలా వచ్చింది? తెలుసుకుందాం...

స్మితది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్. ఆమెకు చిన్న వయసు నుంచే జుట్టు పొడవుగా, ఒత్తుగా, నల్లగా ఉండేది. తనకే కాదు.. తన తల్లి, అమ్మమ్మకు కూడా జుట్టు పొడవుగానే ఉండేదట! ఇలా జుట్టు విషయంలో వాళ్ల జీన్స్‌ని పుణికిపుచ్చుకున్న ఆమె.. 80ల నాటి బాలీవుడ్ అందాల తారల పొడవాటి హెయిర్‌స్టైల్స్‌ని బాగా ఇష్టపడేదట! ఇలా తన పొడవాటి జుట్టుతోనూ అప్పుడప్పుడూ తారల్ని అనుకరించేలా హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించేదాన్నని చెబుతోంది స్మిత.

**అప్పట్నుంచి పెంచుతున్నా....** 'నాకు చిన్న వయసు నుంచే జుట్టు పెంచుకోవడమంటే ఇష్టం. మా అమ్మ, అమ్మమ్మను చూశాక నాకు కేశ సంరక్షణపై మరింత అవగాహన పెరిగింది. అందుకే టీనేజ్ దశ నుంచే జుట్టు కత్తిరించుకోవడం ఆపేశా. అలా నా 14 ఏళ్ల వయసులో మొదలైన ఈ ప్రయాణం నేటికి కొనసాగుతోంది. నిజానికి పొడవాటి జుట్టు మహిళల అందాన్ని ఇనుమడిస్తుంది. ఇక నా జుట్టు సంరక్షణ విషయానికొస్తే.. వారానికి రెండుసార్లు తలస్నానం చేస్తాను. తలంటుకున్నాక జుట్టును టవల్‌తోనే బాగా తుడుచుకుంటా. అంతేకానీ హెయిర్ డ్రయర్స్ వాడను. తలస్నానం మొదలు ఆరబెట్టుకోవడం, చిక్కులు తీసుకోవడం, హెయిర్‌స్టైల్ వేసుకోవడం.. ఇలా ఈ పనులన్నింటికీ మూడు నుంచి నాలుగ్గంటల సమయం పడుతుంది. నేలపై షీట్ పరచుకొని.. మంచంపై నిల్చొని చిక్కులు తొలగించుకుంటా. ఆ తర్వాతే చిక్కుల్లేకుండా దువ్వుకొని హెయిర్‌స్టైల్ వేసుకుంటా.. లేదంటే సిగలా ముడేసుకుంటా.. అంటోంది స్మిత.

**సెల్ఫీ ప్లీజ్...** అంటున్నారు! జుట్టును పెంచుకోవడమే కాదు. తలస్నానం చేసినప్పుడు, దువ్వుకున్నప్పుడు, చిక్కులు తొలగించుకు న్నప్పుడు రాలిపోయిన జుట్టును కూడా సేకరిస్తోంది స్మిత. ఉన్నట్లుండి ఓసారి బాగా జుట్టు రాలిపోయింది. ఆ రాలిన వెంట్రుకల్ని బయటపడేయడానికి నాకు మనసొప్పలేదు. అందుకే అప్పట్నుంచి రాలిన జుట్టును కూడా సేకరించడం మొదలుపెట్టా. ఆ జుట్టును ఓ బ్యాగ్‌లో భద్రపరుస్తున్నా. అయితే గత 32 ఏళ్లలో నేను ఒకే ఒక్కసారి జుట్టు కత్తిరించుకున్నా. అది కూడా రెండోసారి గర్భం దాల్చినప్పుడు పలు ఆరోగ్య సమస్యల వల్ల ఒక అడుగు పొడవు మేర కత్తిరించాను. దీంతో జుట్టు పొడవు ఆరడుగులకు చేరుకుంది. ఇక బయటికి వెళ్లినప్పుడు నా పొడవాటి జుట్టును చూసి చాలామంది ఆశ్చర్యపోతుంటారు జుట్టు పొడవుగా ఉంటుందని తెలుసు. కానీ మరీ ఇంత పొడవుంటుందని ఊహించలేదు.. అంటూ నా



కేశాల్ని తాకడానికి ప్రయత్నిస్తుంటారు. నాతో సెల్ఫీలు, ఫొటోలు దిగడానికి ఆసక్తి చూపు తుంటారు. కేశ సంరక్షణ కోసం నేను వాడే హెయిర్‌కేర్ ఉత్పత్తుల గురించీ తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతారు. అంటోన్న స్మిత.. తన పొడ వాటి, ఒత్తైన జుట్టు సంరక్షణలో ఇంటి చిట్కాలదే కీలక పాత్ర అంటోంది.

**గిన్నిస్'లో చోటు ...** గత 32 ఏళ్లుగా జుట్టును పెంచుతూ, తన కేశ సంరక్షణ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటోన్న స్మిత. ప్రపంచంలోనే జీవించి ఉన్న వారిలో అత్యంత పొడవైన కురులు కలిగిన మహిళగా తాజాగా 'గిన్నిస్' బుక్‌లో చోటు సంపాదించింది. ప్రస్తుతం ఆమె కురుల పొడవు 7 అడుగుల 9 అంగుళాలు. పొడవాటి జుట్టుతో ప్రపంచ రికార్డు సృష్టించాలన్న కోరిక ఎప్పట్నుంచో నా మనసులో ఉంది. అంతేకాదు. కేశ సంరక్షణ విషయంలో మహిళలందరికీ ఆదర్శంగా నిలవాల నుకున్నా. తాజా 'గిన్నిస్' రికార్డుతో ఆ కోరిక నెరవేరింది. ఇకపైనా నా జుట్టును కత్తిరించను. ఎందుకంటే కేశాలే నా ఆరోప్రాణం. అంటోందీ రియల్‌లైఫ్ రాపంజెల్. ❑

## ఫిర్యాదులను మాన్పించాలి..

కొంత మంది పిల్లలు నోరు తెరిస్తే ఇరుగు పొరుగు వారి గురించి, బంధువుల గురించి ఉన్నవీ లేనివీ చెబుతూ ఉంటుంది. అమ్మను చూసి వెంటనే స్కూల్ నుంచి రాగానే తోబుట్టువులు, టీచర్, సహ విద్యార్థులపై చాడీలు మొదులుపెడతారు. ఈ అలవాటు కొనసాగిస్తారు. ఈ అలవాటు సానుకూల ఆలోచనాధోరణిని దూరం చేస్తుంది.దాంతో ఎదుటి వారిలో తప్పులెంచడమే పనిగా పెట్టుకుంటారు.

**బంధాలు..** లోపాలను మాత్రమే వెతికే అలవాటు, బంధాలను



బంధాలను దూరం చేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. పిల్లల ముందు ప్రతి మాటా జాగ్రత్తగా మాట్లాడాలి. ఎదుటి వారితో ముందు ప్రేమగా మాట్లాడుతూ.. వెనక ఎప్పుడు తప్పులు వెతుకుతూ, నిందలు మోపుతూ, చెడుగా మాట్లాడకూడదు. పెద్దవాళ్లు ఇలా ఆట్లాడుతుంటే పిల్లలు కూడా అదే నేర్చుకొని అనుసరిస్తారు. ప్రతి మాటకూ ఎంత విలువ ఉంటుందో చిన్నారులకు చెప్పాలి. ఎందుటివారిని బాధించేలా, వారి మనసు నొప్పించేలా కాకుండా ప్రేమగా మాట్లాడటం నేర్పాలి. అలాకాకుండా తల్లిదండ్రులు వారి ప్రవర్తనకు భిన్నమైన పద్ధతులు చెబుతూ ఉంటే పిల్లలు వాటిని వినరు. విన్నా ఆచరించరు.

**స్నేహితులు..** ఇంట్లో మనం బానే ఉన్నా, కొందరు పిల్లలు ఇతరుల గురించి లేనిపోనివి మాట్లాడటం, చాడీలు చెప్పడం బయట నేర్చుకొని వస్తారు. చిన్నారుల మాటల్లో, వారి ప్రవర్తనలో ఇలాంటి మార్పుకనిపించి నప్పుడు వెంటనే గుర్తించాలి. అలా ఫిర్యాదులు చేయడం చెడుగా మాట్లాడటం తప్పు అని స్పష్టంగా చెప్పాలి. అలాకాక వారు చెప్పినదానికి తలూపుతూ ఉంటే అదే దూరం చేస్తుందని పిల్లలకు చిన్నప్పటి నుంచి అవగాహన కలిగించాలి. అనుబంధాల్ని ఏర్పరుచుకోవడంలో మాట ఎలా వంతెనగా మారుతుందో చెప్పాలి. తోటివారితో మన ప్రవర్తన, మాట్లాడే విధానం వంటివన్నీ నియాల్లా నేర్పాలి. ఇవి వారిలో బృందంతో కలిసి పనిచేసే నైపుణ్యాలను అందిస్తాయి. అందరితో ప్రేమగా, ఆత్మీయంగా మెలిగే తత్వాన్ని నేర్పుతాయి. ❑

## అందమైన స్వెట్టర్లు









చలి రోజురోజుకు పెరుగుతున్నది. . మన జాగ్రత్తలు మనం పాటించాల్సిందే. ప్రత్యేకంగా ఈ సీజన్‌లో పిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి. స్వెటర్లు చలి నుంచి కాపాడతాయి. ఇవి ఏ వయసువారికైనా అవసరమే. లేటెస్ట్ ట్రెండ్‌కు తగిన స్వెట్టర్లు మార్కెట్లో ఇప్పుడు విడుదలవుతున్నాయి. మహిళలు ఆఫీసులకు వేసుకెళ్లందుకు తగినవిధంగా లైట్‌వెయిట్ స్వెట్టర్లు, ఆధునిక ఫ్యాషన్లకు ఏమాత్రం తగ్గని కొత్తకొత్త స్వెట్టర్లు అందుబాటులో ఉన్నాయి. అందులో కొన్ని మోడల్స్ మీ కోసం..











## చిన్న పిల్లలై పోదామా !

అందరం అలా కూర్చొని చిన్ననాటి కబుర్లు పంచుకుంటోంటే తెలియకుండానే ముఖంపై చిరునవ్వు వచ్చేస్తుంది కదూ! కొత్త దుస్తులు ప్రయత్నించాలన్నా, స్నేహితులకు సమయం కేటాయిద్దామన్నా మనకు గుర్తొచ్చేది పనే! ఏమంటే.. ఇంకా చిన్న పిల్లలమా అని మనకు మనమే సర్ది చెప్పేసుకుంటాం. కాస్త బాధ్యతల్ని పక్కన పెట్టి మనలోని పిల్లల్ని తట్టిలేపుదామా?

**కారణం లేకుండా ..** చివరిసారి బాగా ఆనందించిన సందర్భమేది? చాలాసేపు పట్టిందా? మనకు ఉత్సాహం, పట్టలేని సంతోషం కావాలంటే ఒక గట్టి కారణం కావాలనుకుంటున్నాం. మంచి ర్యాంకు, ఉద్యోగం, భర్త, పిల్లలు, వాళ్ల ర్యాంకులు ఇలా ఆనందం గా ఉండాలంటే ఏదో సాధించాలి అనుకోవడమూ సమస్యే. చిన్నారులను చూడండి. అవతలి వారి పలకరింపు కూడా వాళ్లలో నవ్వులు పూయించగలదు. కాబట్టి, వాళ్లని అనుసరించి ప్రతిదానిలో ఆనందాల్ని వెతుక్కోండి.



**చెప్పేయండి..** భయం తెలియనప్పుడు చుట్టూ ఆనందమే. పెరిగేకొద్దీ ఎవరేమనుకుంటారో అనే భయాన్ని పెంచేసుకుని ఆందోళన చెందుతుంటాం. ఇవన్నీ ఆలోచిస్తూ కూర్చొంటే మన ఆలోచనల్ని పంచుకునే తీరికెక్కడిది? చిన్నతనాన్ని గుర్తుచేసుకోండి. ఎప్పుడైనా ఇలా ఆలోచించామా? లేదు కదా! తిరిగి పాటించేయండి.

**మర్చిపోదాం ...** మనసుల మధ్య గోడలు పిల్లలకు తెలియదు. కోపం, గిల్లికజ్జాలు ఏవైనా కొద్దిసేపే! ఎందుకంటే సారీ చెప్పే యగానే మన ఫ్రెండేగా అనేసుకుంటాం, క్షమించేస్తాం. అక్కడ కోపాన్ని వాళ్లపై ప్రేమ జయిస్తోంది. ఇప్పుడేమో అహం అడ్డొస్తుంది. నేనే ఎందుకు తగ్గాలను కుంటాం. ఇంట్లో వాళ్ల విషయంలో అలా ఆలోచించం కదా! అందరి విషయంలోనూ అలాగే ఉంటే సరి. మనసుకెంత హాయో మీరే గమనిస్తారు.

**ఈ క్షణం ..** ఆకలేస్తే అమ్మ చుట్టూ తిరగడం, ఏదైనా కావాలనిపిస్తే నాన్నను కాకా పట్టడం, తోబుట్టువులతో ఆటలు. ఎంత సింపుల్ జీవితం పిల్లలది. రేపేమిటన్న బెంగే ఉండదు వాళ్లకి. మనమే.. రేపు గురించి ఆలోచిస్తూ ఈ రోజు మరచిపోతుంటాం. కడుపున పుట్టిన వాళ్లకోసం, ఇంటికోసం అంటూ కూడబెడుతూనే కూర్చోవద్దు. జాగ్రత్త మంచిదే. ఈ దగ్గరికొచ్చే సరికే అన్నీ అనవసరం అనుకోవద్దు. స్నేహితుల్ని కలవండి. టూర్ వేయాలనిపించిందా వెళ్లండి. నచ్చింది తినండి. అన్నిసార్లూ కుదరకపోయినా కొన్ని సార్లయినా ఆ సంకెళ్లను తొలగించుకుంటేనే జీవితాన్ని అనుభవించినట్లు, చేద్దామా మరి? ❑

## కడుపుబ్బరాన్ని తగ్గించేవి..

అదుపుతప్పిన ఆహారపుటలవాట్లు అనేక అనారోగ్యాలను తెచ్చిపెడుతున్నాయి. వాటిల్లో అజీర్తి, గ్యాస్ కూడా ఒకటి. వీటిని నుంచి తక్షణ ఉపశమనం అందిస్తాయీ ఆహారాలు.

**బొప్పాయి :** దీనిలోని పపైన్ అనే ఎంజైము జీర్ణవ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. బొప్పాయిలోని పీచూ, నీరు.. వ్యర్థాలను బయటకు పంపి, వికారాన్ని దూరం చేస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.

**అల్లం :** వికారం, అజీర్తి, గ్యాస్ వంటివాటితో ఇబ్బంది పడుతుంటే..కాస్త అల్లం టీ తాగి చూడండి లేదంటే ఎండబెట్టిన అ్లం చూర్ణానికి చిటికెడు పంచదార కలిపి నోట్లో వేసుకోండి. ఉపశమనం ఉంటుంది. అలాగే సన్నగా తరిగిన అల్లంలో కాస్త ఉప్పు చేర్చి అన్నంలో కలిపి తిన్నా మంచిదే. వాత, కఫదోషాలని తగ్గిస్తుంది.

**కొబ్బరి నీళ్లు :** సహజ చక్కెర్లు, విటమిన్ సి, ఎలక్ట్రోలైట్లు అందించే కొబ్బరినీళ్లు.. అజీర్తినీ, వికారాన్ని తగ్గిస్తాయి. తక్షణ శక్తిని అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

**అరటిపండు :** కడుపుబ్బరంగా అనిపించినప్పుడు పొటాషియం మోతాదు ఎక్కువ ఉండే అరటి పండ్లను తినండి. బరువైన ఆహార ం తీసుకున్న తర్వాత అసౌకర్యంగా ఉన్నా, శరీరంలో నీటిశాతం తగ్గినప్పుడూ, అతగా ఆందోళన పడినప్పుడూ ఈ పండుని తింటే మంచిది.

**హెర్బల్ టీ :** గ్రీన్ టీ, ఇతర హెరల్ టీలు ఏం తీసుకున్నా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. డుపులో ఉబ్బరం తగ్గుతుంద. వీటలోని యాంటీఆక్సిడెంట్లు వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లని దూరం చేస్తాయి. ❑



## ముగ్గులకు ఆహ్వానం




ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.**
**మెయిల్ : cheli@vaartha.com**

## అటుకుల ఇన్‌స్టెంట్ దోసె..



**కావాల్సినవి :** అటుకులు-కప్పు, బొంబాయి రవ్వ-అరకప్పు, పెరుగు-పావుకప్పు, వంటసోడా-చిటికెడు, ఉప్పు-తగినంత, నూనె-తగినంత.

**తయారీ :** ఒక పాత్రలో అటుకులు, బొంబాయి రవ్వ కలిపి నానబెట్టు కోవాలి. బొంబాయి రవ్వని వేయించుకోవాల్సిన అవసరంల లేదు. ఓ పావుగంటపాటు నానిన తర్వాత.. వాటిని చేత్తో మెదుపుకొని మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ మిశ్రమానికి పెరుగు కలుపుకోవాలి. దీనిలో వంటసోడా వేసి ఓ పదినిమిషాలు పాటు ఉంచితే దోసెలు వేసుకోవడానికి పిండి సిద్ధమైనట్టే, అయితే పెనంపై వేసిన తర్వాత దోసెల పిండిలా ఎక్కువ స్ప్రెడ్ చేయకుండా ఉంటే బాగా వస్తాయి. ❑




# తొలివన్డేలో చెలరేగిన టీమిండియా



## 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా బోణీ కొట్టింది. అసాధారణ బౌలింగ్‌కు మంచి బ్యాటింగ్ తోడుకావడంతో ఘనవిజయం సాధించింది. ఆదివారం జరిగిన తొలి వన్డేలో సమిష్టిగా రాణించిన భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 116 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ 37 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీస్తే ఆవేశ్‌ఖాన్ 27 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. సఫారీ బానయటర్లలో ఆండిలే పెహ్లుక్వాయో49 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 33, టోనీ డిజోర్జీ 22 బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో 28 పరుగులుచేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 16.4 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి 200 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది. రుతురాజ్‌గైక్వాడ్ ఐదు పరుగులతో విఫలంఅయినా అరంగేట్రప్లేయర్ సాయి సుదర్శన్ 43 బంతుల్లో 9 ఫోర్లతో 55 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ 45 బంతుల్లో ఆరుఫోర్లు, సిక్స్‌తో 52 పరుగులతో ఇద్దరూ అర్థసెంచరీలుచేసారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్, ఆండిలో పెహ్లుక్వాయో తలో వికెట్‌తీసారు. ఐదు వికెట్లతో విజయంలో కీలకంగా నిలిచిన అర్ష్‌దీప్ సింగ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలోనిలిచింది. ఇరుజట్లమధ్య రెండో వండే మంగళవారం జరుగుతుంది. స్వల్పలక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌ఐదు పరుగులతోముల్డర్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్,మ రో ఓపెనర్ సాయిసుదర్శన్‌తోకలిసి అప్రమత్తంగా ఆడాడు. భారత్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 61 పరుగులుచేసింది. ఇదేజోరును కొనసాగించిన ఈ ఇద్దరుజోడీ వేగంగాపరుగులు అందుకుంది. సాయిసుదర్శన్ 41 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేస్తే అయ్యర్ 44 బంతుల్లోఅర్థసెంచరీచేసాడు. విజయానికి ఆరుపరుగుల దూరంలో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్ క్యాచౌట్ కాగా తిలక్‌వర్మ ఒకే ఒక్క పరుగుచేసి సాయిసుదర్శన్ విజయలాంఛనం పూరినతచేసాడు.



# నిన్న షమీ, నేడు ఇషాన్ టెస్టుసిరీస్‌కు దూరం!

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ప్రారంభానికి ముందు భారత్ మరో కీలక ఆటగాడు దూరం అవుతున్నాడు. ఇషాన్‌కిషన్ కూడా రెండు టెస్టుల సిరీస్‌కు అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో ఆతడికివిశ్రాంతినిచ్చిన మేనేజ్‌మెంట్ తెలుగు కుర్రాడుకెఎస్‌భరత్‌కు ఛాన్స్ ఇచ్చింది. ఇషాన్‌స్థానంలో భరత్‌ను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ముందురోజే షమీ ఫిట్‌నెస్ నిరూపించుకోలేకపోవడంతో టెస్టు సిరీస్‌కు దూరం అయ్యాడు. ఇషాన్‌కిషన్ దూరం కావడానికి కారణాలను బిసిసిఐ వెల్లడించలేదు. వ్యక్తిగత కారణాలవల్ల దూరం అవుతున్నట్లుమాత్రమే వివరణ ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన టీమ్‌నుంచి విడుదలచేయాలని టీమిండియా యువ ఆటగాడు ఇషాన్‌కిషన్ బిసిసిఐకి రిక్వెస్టు పెట్టాడు. వ్యక్తిగత కారణాలతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. దీనితో ఇషాన్‌ను టెస్టు టీమ్‌నుంచి తప్పించింది. ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ఉ ఎంపికచేసాం. భరత్ త్వరలోనే జట్టుతో చేరతాడని బిసిసిఐ ప్రకటన జారీచేసింది. డిసెంబరు 26 నుంచి 30 వరకూ జనవరి మూడునుంచి ఏడో తేదీవరకూ టెస్టుమ్యాచ్‌లుంటాయి. ఇక టెస్టు సిరీస్‌కు రోహిత్‌శర్మ కెప్టెన్సీలో శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎ స్‌భరత్‌లు ఉంటారు.

# పెర్త్ తొలిటెస్టులో కుప్పకూలిన పాకిస్థాన్

## 360 పరుగుల తేడాతో ఆసీస్ విక్టరీ



**పెర్త్:** పాకిస్థాన్‌తోజరిగిన తొలిటెస్టులో ఆస్ట్రేలియా 360 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఆధిక్యంతో నిలిచింది. ఆసీస్ గడ్డమీద పాకిస్థాన్‌కు ఇది వరుసగా 15వ టెస్టు ఓటమి కావడం గమనార్హం. పాక్‌చివరిసారిగా 1995లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టులో ఆసీస్‌ను ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 487 పరుగులకు ఆలౌట్ అయింది. కెరీర్‌లో చివరి టెస్టు సిరీస్ ఆడుతున్న డేవిడ్ వార్నర్ 164 పరుగులు భారీ శతకంచేయగా మిచెల్‌మార్ష్ 107 బంతుల్లో 90 పరుగులు, ఖవాజా 41, హెడ్ 40 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. టాప్ బానయటర్లు షఫీక్ 42, ఇమామ్ ఉల్ హక్ 62, మసూద్ 30 పరుగులతోరాణించారు. ఒకదశలో 133/3తో పర్వాలేదనిపించేలా కనిపించిన పాకిస్థాన్‌జట్టు తర్వాత వరుసగా వికెట్లు నష్టపోయింది. మాజీ కెప్టెన్ బాబర్ 54 బంతుల్లో 21 పరుగులుమాత్రమే చేసాడు. ఆఘా సల్మాన్ 76 బంతుల్లో 28 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 216 పరుగులు ఆధిక్యం సంపాదించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 233/5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఖవాజా 90 పరుగులుచేయగా వార్నర్ డకౌట్ అయ్యాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కొద్దిలో సెంచరీ మిస్‌చేసిన మిచెల్‌మార్ష్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 68 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

450 పరుగులలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి వచ్చిన పాక్ 89 పరుగులకే కుప్పకూలింది. సాద్‌షకీల్ చేసిన 24 పరుగులే ఆజట్టుకు అత్యధిక స్కోరు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లు తలో మూడు వికెట్లు తీస్తే స్పిన్నర్ నాథన్‌లియాన్ రెండు వికెట్లు తీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు. మిచెల్‌మార్ష్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసారు. దీనితో నాలుగోరోజే మ్యాచ్‌ముగిసింది. ఈ టెస్టులో ఐదు వికెట్లు తీసిన నాథన్ లియాన్ టెస్టుల్లో 500 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన రెండో ఆఫ్‌స్పిన్నర్, ఓవరాల్‌గా ఎనిమిదవ బౌలర్ లియాన్‌కావడం విశేషం. మెల్‌బోర్న్ వేదికగా ఈనెల 26న పాక్ ఆసీస్ మధ్య బాక్సింగ్‌డే టెస్టు ప్రారంభం అవుతుంది.

# ఇ-చలాన్ పేరుతో సైబర్ దోపిడీ..

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** చాలా మంది వాహన దారులకు నిబంధనలు ఉల్లంఘించినందుకు చలాన్‌కు సంబంధించి మెసేజ్ వస్తుంటాయి. చలాన్ చెల్లించకపోతే, కోర్టు నుంచి నోటీసు అందుతుందని ఆ మెసేజ్‌లో ఉంది. మెసేజ్‌లో పేమెంట్ చేయడం కోసం ఒక లింక్‌కూడా ఉంది.



కానీ టెన్షన్‌తో వెంటనే లింక్‌పై క్లిక్ చేస్తే మాత్రం ప్రమాదంలో పడిపోయినట్లే. వెంటనే ఫోన్‌హ్యాక్ అయిపోతుంటుంది. హ్యాకర్లు అతని వ్యక్తిగత వివరాలను యాక్సెస్ చేసి దాదాపు వేలాది రూపాయలు కాజేస్తున్నట్లు ఇటీవల నివేదికల ద్వారా తెలిసింది. చాలా మందికి సైబర్ దొంగలు ఇ-చలాన్ల మెసేజ్‌లు పంపిస్తున్నారు. కోర్టు నుంచి నోటీసు అందుతుందనే భయంతో ఇటువంటి వారు కంగారు పడి వెంటనే లింక్‌పై క్లిక్ చేస్తారు. దీంతో మోసగాళ్ల వలలో చిక్కుకుపోతారు. ఇటీవలి కాలంలో ఇలాంటి మోసాల కేసులు గణనీయంగా పెరిగాయి. ఇలాంటి మోసాల కేసులు పెరుగుతున్న దృష్ట్యా పోలీసులు, ప్రభుత్వం ప్రజలకు హెచ్చరికలు జారీచేసింది. అయితే ఇలాంటి మోసాల బారినపడకుండా ఉండాలంటే కొన్ని విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇప్పుడు ఈ సైబర్ మోసగాళ్లు ఎలా మోసం చేస్తారు అనే విషయాన్ని పూర్తిగా తెలుసుకుందాం. సైబర్ స్కామర్లు ఇ-చలాన్ అలర్ట్స్‌లా కనిపించే టెక్స్ట్ మెసేజెస్ పంపుతారు. ఆ మెసేజ్‌లో ఏదో ఒక చలాన్ నంబర్ పేమెంట్ లింక్ ఉంటుంది. మీరు దానిపై క్లిక్ చేసిన వెంటనే, మీ ఫోన్ సేఫ్టీ చేజారిపోతుంది. హ్యాకర్లు మీ క్రెడిట్-డెబిట్ కార్డు వివరాలకు యాక్సెస్‌ను పొంది, ఆపై మీ అకౌంట్ నుంచి డబ్బును విత్‌డ్రా చేసేస్తారు. ఇదంతా చాలా స్పీడ్‌గా అయిపోతుంది. మీరు లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత నిమిషాల వ్యవధిలోనే మీ డబ్బు మాయం అయిపోతుంది. అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ నిపుణులు అంటున్నారు. ప్రజలు కొంచెం జాగ్రత్తగా ఉంటే వారు నిజమైన, నకిలీ మెసేజ్‌ల మధ్య తేడాను గుర్తించగలరు. నిజమైన చలాన్ మెసేజ్‌లో ఇంజిన్ నంబర్, ఛాసిస్ నంబర్, వాహన గుర్తింపు సంఖ్య, వెహికిల్‌కి సంబంధించిన ఇతర సమాచారం తప్పనిసరిగా ఉంటుంది. ఈ సమాచారంలో ఏ ఒక్కటైనా చలాన్ మెసేజ్‌లో కనిపించకపోతే అది కచ్చితంగా ఫేక్ అయి ఉంటుంది. అంతేకాకుండా మీరు చలాన్ మెసేజ్ అందుకున్నప్పుడు, వెంటనే ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లి చలాన్ వాస్తవంగా ఉన్నదీ, లేనిదీ చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పరివాహన్ వెబ్‌సైట్‌కి వెళ్లండి. అక్కడ నుంచి చలాన్‌ని డౌన్‌లోడ్ చేయండి. అన్ని చలాన్లు పరివాహన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి క్రాస్ చెక్ చేయండి. అలాగే ఇ-చలాన్ అలర్ట్‌లు ఎప్పుడూ వ్యక్తిగత మొబైల్ నంబర్‌ల నుంచి రావు. మీకు వ్యక్తిగత నంబర్ నుంచి మెసేజ్ వచ్చిందీ అంటే అది కచ్చితంగా నకిలీదిగా చెప్పవచ్చు. మీరు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుంటే, మీరు ఎలాంటి మోసాలకు పాల్పడరు.

# ఆజాద్ ఇంజినీరింగ్ ఐపిఒ!

**ముంబై, డిసెంబర్ 17:** డిసెంబర్ నెల ముగిసేందుకు ఇంకా కేవలం రెండు వారాలు మాత్రమే ఉంది. అయితే ప్రస్తుతం ఐపిఒలు వరుసగా మార్కెట్లోకి క్యూ కట్టాయి. దీంతో భారీ లాభాలను అందిపుచ్చుకుని యేడాదిని ముగించాలని చాలా మంది ఐపిఒలపై మక్కువ చూపుతున్నారు. ఈ క్రమంలోనే మార్కెట్లోకి అడుగు పెడుతోంది ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒ. ఐపిఒ డిసెంబర్ 20న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతుండగా, డిసెంబరు 22న ముగుస్తుంది. దీని కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.499 నుంచి రూ.524గా కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం గ్రే మార్కెట్లో ఆజాద్ ఇంజినీరింగ్ షేర్లు 76శాతం కంటే ఎక్కువ అంటే రూ.400 ప్రీమియంతో బలంగా ట్రేడవుతున్నాయి. ఐపిఒలో కంపెనీ షేర్లు రూ.524 గరిష్ఠ ధర వద్ద అలాట్ అయితే వాటి లిస్టింగ్ దాదాపు రూ.924 వద్ద ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే క్రికెట్ దిగ్గ.ం సచిన్ టెండూల్కర్ ఇటీవల హైదరాబాద్‌లోని ఆజాద్ ఇంజినీరింగ్‌లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టారు. టెండూల్కర్ కంపెనీలో ఎంత మొత్తం ఇన్వెస్ట్ చేశారనే విషయాలు మానరతం బయటకు రాలేదు. అయితే అందుబాటులో ఉన్న వర్గాల సమాచారం ప్రకారం కంపెనీలో చిన్న వాటాను మాత్రమే సచిన్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.740 కోట్లను సమీకరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆజాద్ ఇంజినీరింగ్ షేర్ల కేటాయింపు 26 డిసెంబరు 2023న ఖరారు కావచ్చు. అలాగే ఐపిఒ మార్కెట్ లిస్టింగ్ డిసెంబరు 28న ఉంటుందని తెలుస్తోంది. దీని కోసం కంపెనీ లాట్ పరిమాణాన్ని 28 షేర్లుగా నిర్ణయించగా, ఇందులో పాల్గొనేందుకు కనీసం రూ.14,672 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది.



# వాణిజ్యం

# పెన్నీ మల్టీబ్యాగర్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై, డిసెంబర్ 17:** డిసెంబర్ నెలలో స్టాక్ మార్కెట్లు గతంలో ఎన్నడూచూడని ర్యాలీని నమోదు చేస్తున్నాయి. దీంతో అన్ని రంగాల్లోని కంపెనీల షేర్లు మంచి పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. ఇది కొన్ని పెన్నీ మల్టీబ్యాగర్లలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతోంది. 'మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్' కంపెనీ గడచిన రెండేళ్ల కాలంలో స్టాక్ ఏకంగా 15వేల శాతానికి పైగా రాబడిని అందించింది. వాస్తవానికి రెండేళ్ల కిందట 2021 డిసెంబర్‌న కంపెనీ షేరు ధర కేవలం 80పైసలు మాత్రమే. కానీ ఇప్పుడు మార్కెట్లో కంపెనీ షేర్ విలువ బిఎస్‌ఇలో రూ.123.60గా కొనసాగుతోంది. ఈ క్రమంలో మార్కెట్ విలువ రూ.2,170 కోట్లుగా కొనసాగుతోంది. వాస్తవానికి ఈవీ కంపెనీలో రెండేళ్ల కిందట ఎవరైనా ఇన్వెస్టర్ రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉంటే దాని విలువ రూ.1.50కోట్లకు చేరుకుని ఉండేది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే, 2022-23లో నిర్వహణ ఆదాయం రూ.13.42 కోట్లకు చేరుకుంది. ఈ సమయంలో నికరలాభం రూ.88 లక్షలకు చేరుకుంది. పెరిగిన ఖర్చులతో కంపెనీ ఆదాయాలు కొంత తక్కువగా నమోదయ్యాయి. ఏప్రిల్‌లో మెర్క్యూరీ ఈవీ టెక్ లిమిటెడ్ అనుబంధ సంస్థ పవర్‌మెట్జ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.110 కోట్లు విలువైన ఆర్డర్ పొందడం విశేషం.

# మూడో విడత సావరిన్ గోల్డ్ బాండ్స్ షురూ


**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** సావరిన్ గోల్డ్ బాండ్ల పెట్టుబడిని సంబంధించి సబ్‌స్క్రిప్షన్ మూడో విడత డిసెంబరు 18వ తేదీ నుంచి మొదలవుతుంది. ఇది 22వ తేదీ వరకు ఉంటుంది. దీనిలో ఒక్కోగ్రాముకు రూ.6,199గా నిర్ణయించినట్లు తాజాగా ఆర్‌బిఐ ప్రకటించింది. ఆన్‌లైన్‌ద్వారా కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 రాయితీ ఉంటుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిప్రకారం, వారు రూ.6,149కే కొనుగోలు చేయవచ్చు. దీనిపై వడ్డీరేటు 2.0శాతంగా ఉంది. ఈ సావరిన్ పసిడి బాండ్లను షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, గ్రామీణబ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా కొనుగోలు చేయవచ్చు. బాండ్ల కలవ్యవధి 8యేళ్లు. ఈ సబ్‌స్క్రిప్షన్ పూర్తయిన తర్వాత నాలుగోవిడత 2014 ఫిబ్రవరి 12 నుంచి 16తేదీల్లో జారీ చేయనున్నారు. సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్‌ను నవంబరు 2015లో ప్రారంభించారు.

# కొత్త యేడాదిలో కార్ల ధరల పెంపు!

**ముంబై, డిసెంబరు 17:** కాల గమనంలో మరోయేడాది గడచిపోయింది. మరికొన్ని రోజుల్లో కొత్త సంవత్సరం రాబోతోంది. అయితే ఈకొత్త యేడాదిలో కార్ల ధరలు పెరుగుతాయని చెబుతున్నారు. ముఖ్యంగా మారుతి సుజుకి, హ్యుండాయ్, టాటా, మహీంద్రా, ఆడి వంటి బ్రాండ్లు 2024 జనవరి నుంచి ధరలు పెరుగుతాయని ప్రకటించాయి. మన దేశంలో అతిపెద్ద కార్ల విక్రయదారు మారుతి సుజుకి. ఈ బ్రాండ్ నుంచి అత్యధికంగా కార్ల విక్రయాలు జరుగుతుంటాయి. ఈ కంపెనీకి చెందిన అరెనా, నెక్సా కార్లధరలు 2023 చివరిలో పెంచు తున్నట్లు ఇప్పటికే మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో పాటు మోటార్ల తయారీలో ఉపయోగించే పదార్థాల ధరలు పెరగడం వల్ల ఇన్‌పుట్ ఖర్చు పెరిగిందని, అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. అయితే ఏ కారు ఎంత మేర ధర పెరిగిందనే విషయంలో క్లారిటీ లేదు. మారుతి కార్ల ధరలు 2024 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా హుండాయ్ కూడా కార్ల ధరలను పెంచేందుకు సిద్ధమైంది. ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం, రూపాయితో డాలర్ విలువ పెరగడం, కొన్ని వస్తువుల ధరలు పెరగడం వంటి కారణాల వల్ల కొన్ని ఉత్పత్తుల ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ పేర్కొంది. కొత్త ధరలు 2024 జనవరి నుంచి అమల్లోకి వస్తాయని కంపెనీ ప్రకటించింది. టాటా గ్రూప్‌కు చెందిన ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ టాటా మోటార్స్ కూడా జనవరి 2024 నుంచి కార్ల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. టాటా ఐసిఇ, ఎలక్ట్రిక్ వాహనాలు సహా అన్ని మోడళ్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే ఏయే మోడళ్ల ధరలు ఎంత మేరకు పెరుగుతాయో కంపెనీ ఇంకా వెల్లడించలేదు. టాటా కమర్షియల్ వెహికల్స్ ట్రక్కులు, బస్సులు వంటి వాణిజ్య వాహనాలను తయారు చేసే టాటా మోటార్స్ విభాగం కూడా కొత్త సంవత్సరంలో ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇన్‌పుట్ ఖర్చులు పెరగడంతో ధరలను పెంచబోతున్నట్లు కంపెనీ తెలిపింది. పెరిగిన ధరలు 2024 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. వాణిజ్య వాహనాల ధరలను మూడు శాతం వరకు పెంచు యోచనలో ఉన్నట్లు కంపెనీ తెలిపింది మహీంద్రా కార్స్ దేశీయ కార్ల తయారీ కంపెనీ మహీంద్రా కూడా తన వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. వీటిలో మహీంద్రా యొక్క ఆల్-ఎలక్ట్రిక్ ఎక్స్‌యువీ400 ఈవీ కూడా ఉంది. ప్రస్తుతం మహీంద్రా దేశంలో 8 ఎస్‌యువిలు, 1ఎంపివిని రిటైల్ చేస్తోంది. మహీంద్రా ఎక్స్‌యువి300 అత్యంత సరసమైన మహీంద్రా ఎస్‌యువిగా ఉంది. జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి కూడా 2024 జనవరి నుంచి తమ అన్ని కార్ల ధరలను పెంచేందుకు సిద్ధమైంది. దేశంలో ఆడి మొత్తం 15 మోడళ్లను విక్రయిస్తోంది. వాటిలో 4 ఈవీలు. ఆడి ఎ4 మార్కెట్లో అత్యంత సరసమైనవి.

# పెట్రోల్ బంకుల్లో ఛార్జింగ్ స్టేషన్లు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు పెద్దగా లేవు. ఎక్కడో ఒకదగ్గర మాత్రమే ఉంటున్నాయి. దీంతో అందరూ ఇంట్లోనే ఆ వాహనాలను ఛార్జింగ్ పెట్టుకోవాల్సిన పరిస్థితి. అయితే ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించే అవకాశం కనిపిస్తోంది. దీని పైనే ఫోకస్ పెట్టిన కంపెనీలు కొన్ని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా టాటా ప్యాసెంజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (టిపిఇఎం), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) కలిసి పని చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దేశవ్యాప్తంగా 7వేల పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని తీర్మానించాయి. దేశవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంకుల్లో వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. దేశవ్యాప్తంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌కు సంబంధించిన పెట్రోల్ బంకులు ఉన్నాయి. టిపిఇఎం ప్రకారం దేశంలో కేవలం టాటాఈవీలు 1.15 లక్షలున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగదారులు స్టేషన్లను ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు. ఈ క్రమంలో బిపిసిఎల్ కూడా ఈవీ స్టేషన్ల నిర్మాణానికి ఆసక్తి చూపించింది. ఈ క్రమంలో



దేశవ్యాప్తంగా టిపిఇఎం, బిపిసిఎల్ సంయుక్తంగా 7000 స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశాయి. అందుకోసం బిపిసిఎల్ 90 ఎలక్ట్రిక్ ఫాస్ట్ ఛార్జింగ్ హైవే కారిడార్లను గుర్తించింది. ప్రతి 100 కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండేట ట్లు ప్రధాన జాతీయ రహదారులకు ఇరువైపులా ఇవి ఉండే విధంగా మ్యాప్ సిద్ధం చేసింది. మొత్తంమీద దేశంలోని 30వేల కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేసేలా ఈ రూట్ ఉండనుంది. దీని ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగదారులకు ఛార్జింగ్ కష్టాలు తగ్గనున్నాయి. టిపిఇఎం, బిపిసిఎల్ ఒప్పందంద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగదారులకు ముఖ్యంగా టాటా ఎలక్ట్రిక్ వాహనదారులకు మరింతమెరుగైన రవాణాను అందించేందుకు దోహదపడుతోంది. కాగా ఈ స్టేషన్లలో పేమెంట్ వ్యవస్థ కూడా సులభతరం చేసేందుకు సరికొత్త సిస్టమ్‌ను తీసుకురానున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. టాటా, భారత్‌పెట్రోలియంకో బ్రాండెడ్ ఆర్‌ఎఫ్‌ఐడి కార్డును పరిచయం చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిని తీసుకోవడం ద్వారా సులభతరమైన పేమెంట్ విధానం వినియోగదారులకు అందుబాటులో ఉండనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.